


# పల్లె వెలుగు
తెలుగు జాతీయ దిన పత్రిక
అవినీతిపై నిఘా
RNI-APTEL/2012/46499
GST No.37ACDFM5465G1Z1


**ఆ రెండు క్యాచ్‌లతోనే గెలుపు**




సంపుటి : 14 సంచిక : 68 తెలంగాణ ఆంధ్రప్రదేశ్ ఎడిటర్ : మహేష్ యాదవ్ 08-03-2026 పేజీలు :12 వెల :03/-


# టెహ్రాన్ విమానాశ్రయంలో భారీ పేలుళ్లు

## ఇరాన్‌లో 1200 మంది మృతి



టెహ్రాన్‌లోని మెహ్రాబాద్ విమానాశ్రయంపై శనివారం రాత్రి ఇజ్రాయెల్ దాడి చేసింది. ఆ దాడిలో విమానాలు దగ్ధం అయ్యాయి. భారీ ఎత్తున ఆ విమానాశ్రయం నుంచి మంటలు వ్యాపించాయి. దట్టమైన నల్లటి పొగలు కమ్ముకున్నాయి. మరో వైపు ఇరాన్‌లో గత ఏడు రోజుల్లో దాడుల వల్ల మృతిచెందిన వారి సంఖ్య 1200 దాటింది.

జెరుసలాం : ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ నిర్వహిస్తున్న దాడులు ఏడో రోజుకు చేరుకున్నాయి. తాజాగా టెహ్రాన్‌లోని మెహ్రాబాద్ విమానాశ్రయంపై రాత్రి ఇజ్రాయెల్ దాడి చేసింది. ఆ దాడిలో విమానాలు దగ్ధం అయ్యాయి. భారీ ఎత్తున ఆ విమానాశ్రయం నుంచి నల్ల పొగలు కమ్ముకున్నాయి. ఇరాన్‌లో అత్యంత బిజీ ఎయిర్‌పోర్టు అది. వైమానిక బాంబు దాడులు జరిగిన సమయంలో ఆ విమానాశ్రయంలో చాలా వరకు విమానాలు పార్క్ చేసి ఉన్నట్లు శాటిలైట్ ఇమేజ్‌ల ద్వారా తెలిసింది. ఎయిర్‌పోర్టులోని కొన్ని భాగాలు ధ్వంసమైనట్లు ఇరాన్ మీడియా పేర్కొన్నది. చాలా విస్తృత స్థాయిలో దాడులు చేయనున్నట్లు ఇజ్రాయెల్ మిలిటరీ ప్రకటించింది. మార్చి 4వ తేదీన కూడా ఇదే విమానాశ్రయాన్ని టార్గెట్ చేశారు. ఆ దాడి వల్ల అక్కడ ఉన్న డిఫెన్స్, డిటెక్షన్ సిస్టమ్స్ ధ్వంసమైనట్లు ఇజ్రాయెల్ ఎయిర్ ఫోర్స్ పేర్కొన్నది. తాజా సమాచారం ప్రకారం అమెరికా-ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో ఇరాన్‌లో ఇప్పటి వరకు సుమారు 1332 మంది ప్రాణాలు కోల్పోయినట్లు తెలుస్తోంది.

# రైసినా డైలాగ్-2026 సదస్సు..

> భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ- అబ్జర్వర్ రీసెర్చ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రైసినా డైలాగ్ సదస్సు నిర్వహిస్తున్నారు. ఈ సదస్సుకు ఫిన్లాండ్ దేశాధ్యక్షుడు అలెగ్జాండర్ స్టబ్ సహా 110 దేశాలకు చెందిన 2,700 మంది ప్రతినిధులు హాజరవుతున్నారు.



అమరావతి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రేపు(శనివారం) ఢిల్లీకి వెళ్లనున్నారు. దేశ రాజధానిలో జరిగే ప్రతిష్ఠాత్మక 'రైసినా డైలాగ్-2026' సదస్సుకు హాజరుకానున్నారు. ఈ సదస్సులో సీఎం చంద్రబాబు ప్రసంగించనున్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి టూర్ షెడ్యూల్ ఖరారైంది. శనివారం ఉదయం 10:50 గంటలకు చంద్రబాబు నాయుడు ఢిల్లీ బయలుదేరుతారు. ఢిల్లీకి చేరుకున్న అనంతరం మధ్యాహ్నం 2గంటలకు ప్రగతి మైదాన్‌లోని భారత్ మండపంలో రైసినా డైలాగ్-2026 సదస్సులో పాల్గొంటారు. భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ- అబ్జర్వర్ రీసెర్చ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రైసినా డైలాగ్ సదస్సు నిర్వహిస్తున్నారు. ఈ సదస్సుకు ఫిన్లాండ్ దేశాధ్యక్షుడు అలెగ్జాండర్ స్టబ్ సహా 110 దేశాలకు చెందిన 2,700మంది ప్రతినిధులు హాజరవుతున్నారు. 'జియో పాలిటిక్స్-జియో ఎకనామిక్స్' అంశం ఆధారంగా చర్చలు సాగనున్నాయి. ఈ సదస్సులో 'సాంకేతికత-సుపరిపాలన- భవిష్యత్' అనే అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక ఉపన్యాసం చేయనున్నారు.

# రాష్ట్రపతికి అవమానం -మమతపై మోదీ ఆగ్రహం



న్యూఢిల్లీ: రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పశ్చిమబెంగాల్‌లో పాల్గొనాల్సిన అంతర్జాతీయ సంతాల్ కాన్ఫరెన్స్ వేదికను మార్చడం, ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఆ కార్యక్రమానికి గైర్హాజరు కావడంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర స్థాయిలో స్పందించారు. ఇది సిగ్గుచేటని, మునుపెన్నడూ జరగలేదని టీఎంసీ పైన, మమతా బెనర్జీ ప్రభుత్వంపైన మండిపడ్డారు.'ఇది సిగ్గుచేటు వ్యవహారం. గతంలో ఎన్నడూ ఇలా జరగలేదు. ప్రజాస్వామ్యం, గిరిజన వర్గాల సాధికారతకపై నమ్మకం ఉన్న ప్రతి ఒక్కరి నైతికస్థైర్యాన్ని దెబ్బతీసేలా ఈ చర్య ఉంది. గిరిజన కమ్యూనిటీకి చెందిన రాష్ట్రపతి వెలిబుచ్చిన ఆవేదన దేశ ప్రజల మనసుల్లో ఆపార దుఃఖాన్ని కలిగించింది' అని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో మోదీ ట్వీట్ చేశారు.పశ్చిమబెంగాల్‌లోని టీఎంసీ ప్రభుత్వం అన్ని హద్దులు అతిక్రమించిందనీ, రాష్ట్రపతికి జరిగిన అవమానానికి ప్రభుత్వ యంత్రాగానిదే బాధ్యత అని అన్నారు.

# మావోయిస్టులకు ఇందిరమ్మ ఇళ్లు



హైదరాబాద్: తెలంగాణలో మావోయిస్టుల లొంగుబాటు పరంపర కొనసాగుతోంది. 130మంది మావోయిస్టులు శనివారం నాడు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎదుట లొంగిపోయారు. దేవ్‌జీకి చెందిన పీఎల్‌జీఏ కమిటీ మొత్తం లొంగిపోయారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 'లొంగిపోయిన మావోయిస్టులకు అవసరమైన వసతులు కల్పిస్తాం. మావోయిస్టుల హోదాలను బట్టి ప్యాకేజీ ఇస్తాం. ఇంటి స్థలం, ఇందిరమ్మ ఇల్లు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది' అని అన్నారు. పూర్తి వివరాలు వీడియోలో చూడండి.

# ఇంధన భద్రతలో భారత్ బలోపేతం



ప్రపంచవ్యాప్తంగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో భారత్ తన ఇంధన భద్రతను మరింత బలోపేతం చేసుకుంది. దేశవ్యాప్తంగా ఉన్న వ్యూహాత్మక భూగర్భ నిల్వలు, పైప్‌లైన్లు, సముద్ర మార్గంలో ఉన్న నౌకల్లో కలిపి సుమారు 25 కోట్ల బ్యారెళ్ల ముడి చమురు నిల్వలను సిద్ధంగా ఉంచినట్లు కేంద్ర వర్గాలు వెల్లడించాయి. ఈ భారీ నిల్వలు అంతర్జాతీయంగా చమురు సరఫరా నిలిచిపోయినా దేశీయ అవసరాలను సుమారు ఏడు నుండి ఎనిమిది వారాల వరకు తీర్చగలవని అధికారులు తెలిపారు.

# డెలావర్ గవర్నర్‌తో ముఖ్యమంత్రి రేవంత్ భేటీ



తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డిని అమెరికా దేశానికి చెందిన డెలావర్ రాష్ట్ర గవర్నర్ మాట్ మేయర్ హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇరువురు నాయకులు విద్య, ఆరోగ్య రంగాల్లో సంస్కరణలు, డేటా భద్రత, యూనివర్సల్ హెల్త్ కేర్ వంటి కీలక అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. రాష్ట్రాల మధ్య సహకారం పెంపు, అభివృద్ధి కార్యక్రమాలపై కూడా అభిప్రాయాలు పంచుకున్నారు. సమావేశంలో డెలావర్ రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాల గురించి గవర్నర్ మాట్ మేయర్ ముఖ్యమంత్రికి వివరించారు. ముఖ్యంగా పేద మరియు మధ్యతరగతి ప్రజల కోసం అమలు చేస్తున్న గృహ నిర్మాణ పథకాలు, రుణమాఫీ కార్యక్రమాల గురించి వివరించారు. ఈ పథకాల అమలు విధానం గురించి కూడా ఆయన వివరించినట్లు సమాచారం.

# కల్తీపాల ఘటన మరొకరు మృతి

11కు మృతుల సంఖ్య తొమ్మిది మందికి వెంటిలేటర్లపై చికిత్స...

తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో సంచలనం సృష్టించిన కల్తీ పాల సంఘటనలో శనివారం మరొకరు మృతి చెందారు. దీంతో మృతుల సంఖ్య 11కు చేరింది. రాజమహేంద్రవరంలోని ఆర్‌టిఒ కార్యాలయం ఎదురుగా ఉన్న ఆనాల ఎన్‌క్లేవ్ అపార్ట్‌మెంట్‌లో నివాసం ఉంటున్న బళ్ల అనంతలక్ష్మి (72) కల్తీపాల ఘటనలో గత నెల 17వ తేదీ నుంచి చికిత్స పొందుతూ శనివారం ఉదయం మరణించారు. ఇదే అపార్ట్‌మెంట్‌లో ఉంటున్న ఇద్దరు కల్తీపాల సంఘటనలో పది రోజుల క్రితం మృతి చెందారు.

# మహిళలు అన్ని రంగాల్లోనూ ఎదగాలి

### వైసిపి అధ్యక్షులు జగన్



అమరావతి బ్యూరో : మహిళలు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఎదిగినప్పుడే వారు పురోగతి సాధించినట్లవుతుందని వైసిపి అధినేత జగన్ తెలిపారు. మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. మహిళలు సంతోషంగా ఉన్నప్పుడే కుటుంబం బావుంటుందని పేర్కొన్నారు. తమ ప్రభుత్వంలో మహిళా సాధికారత కోసం పనిచేశామని, వారిని ప్రోత్సహించామని, 32కుపైగా పథకాల ద్వారా మహిళలకు భరోసా కల్పించామని తెలిపారు.

# సెక్స్ రాకెట్ ముఠా లిస్టు ఇరాన్ దగ్గర ఉంది



నితీష్‌ను మింగినట్లే చంద్రబాబును బిజెపి మింగబోతుంది. కేంద్ర మాజీ మంత్రి చింతా మోహన్. కడప అర్బన్ సెక్స్ రాకెట్ ముఠా లిస్టు ఇరాన్ దగ్గర ఉందని, ఆ లిస్టు బయటపడుతుందని దేశాధినేతలు భయపడుతున్నారని కేంద్ర మాజీ మంత్రి చింతా మోహన్ విమర్శించారు. ఈ మధ్యకాలంలో ప్రపంచంలో ఉన్న దేశాధినేతలు పొరపాట్లు చేయడం ప్రారంభించారని, సెక్స్ రాకెట్‌లో ఇరుక్కుపోయారని, ఎప్‌స్టీన్ అనే వ్యక్తి ఒక సెక్స్ బ్రోకరని, దేశాధినేతలకు ఉన్న వ్యక్తిగత బలహీనతలను ఆసరాగా చేసుకుని వాడుకున్నాడని అన్నారు. శనివారం కడప ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అతికొద్ది రోజుల్లో ఆర్థిక మాంద్యం రాబోతోందని, రూపాయి విలువ పడిపోతుందని పేర్కొన్నారు. అన్ని రకాల వస్తువుల ధరలు విపరీతంగా పోతాయని, నెహ్రూ, ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ, మన్మోహన్ సింగ్ కాలం వరకూ భారతదేశం హుందాగా ఉందని అన్నారు. రష్యా నుంచి 30 రోజుల పాటు చమురు దిగుమతి చేసుకునేందుకు అమెరికా ప్రభుత్వం అనుమతి తీసుకోవాల్సి రావడాన్ని బట్టి ఎన్‌డిఏ ప్రభుత్వం ట్రంప్‌కి ఎంతలా సరెండర్ అయిందో తెలుస్తోందని ఎద్దేవా చేశారు.

## విద్యార్థులువ్యవసాయ యంత్రపరికరాల సందర్శన




**దొర్నిపాడు మార్చి 7 పల్లె వెలుగు న్యూస్**

దొర్నిపాడుజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు శనివారం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చెన్నకేశ్వరి ఆధ్వర్యంలో విద్యార్థులకుఫ్రీ ఒకేషనల్ ఎడ్యుకేషన్ లోభాగం6 టు శ్రేష్ఠ క్లాస్ స్టూడెంట్స్ ను అగ్రికల్చరల్ గురించి తెలియజేయడం కోసం చింతకుంట్ల గ్రామంఆళ్లగడ్డ మండలం దగ్గర ఉన్న ఫ్రీూ=ఫీూఖ కంపెనీ, వి ఆర్ అగ్రోటెక్ ఎక్విప్మెంట్ ను సందర్శించారు,అందులో వ్యవసాయానికిసంబంధించిన పరికరాలు ట్రాక్టర్లు, నాగలి, పవర్ వీడర్, సీడ్ డ్రిల్, బండ్ మేకర్, స్ప్రేయర్లు, మరియు కంబైన్డ్ హార్వెస్టర్ వంటి ఆధునిక యంత్రాలు పరిశీలించినట్లు ఆమె తెలిపారు, ప్రతి విద్యార్థి విద్య తో పాటు ప్రతి విషయాన్ని తెలుసుకోవాలన్నారు, ఈ కార్యక్రమంలో ఒకేషనల్ ఉపాధ్యాయులు ఎం కె రాముడు, అర్షియా, సాయి కృష్ణ, సి ఆర్ పి రవికుమార్ పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లు పంపిణీ

**దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మండలంలోనివందలాది మంది విద్యార్థులకు ప్యాడ్ల పంపిణీ.**



**శిరివెళ్ల(పల్లె వెలుగు) :**

సిరివెళ్ల మండల పరిధిలోని వీరారెడ్డి జడ్పీహెచ్ఎస్ స్కూల్లో సోషల్ వెల్ఫేర్ అసిస్టెంట్ హుస్సేన్ మరియు సచివాలయడిజిటల్ అసిస్టెంట్ సురేష్, హెచ్ఎం జానకి చేతుల మీదుగా 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష ప్యాడులను లను పంపిణీ చేశారు.దానాధర్మ చారిటబుల్ ట్రస్ట్ నంద్యాల జిల్లా అధ్యక్షుడు నాగమల్లేశ్వర్ రెడ్డి తరఫున వీరారెడ్డి పల్లె హై స్కూల్లో పాఠశాలలోని 20మంది విద్యార్థులతోపాటు ఆయా జిల్లా పరిషత్ హై స్కూల్లో చదువుతున్నటువంటి వందలాదిమంది పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లను దానధర్మా చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అందజేయడం జరిగిందని అన్నారు. పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను దృష్టిలో పెట్టుకొని ప్రశాంతమైన వాతావరణంలో కృషి పట్టుదలతో ఇష్టపడి చదువుతూ ఉత్తమ మార్కులు సాధించాలని సోషల్ వెల్ఫేర్ హుస్సేన్ మరియు డిజిటల్ అసిస్టెంట్ సురేష్ పిలుపునిచ్చారు. పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు ఇది ఒక ప్రోత్సాహకర బహుమతిగా భావించి పోటీపడి చదివి అధిక మార్కులు సాధించి తల్లిదండ్రులకు మరియు విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు మంచి పేరు తీసుకురావాలని హెచ్ఎం జానకి సూచించారు. ఈ సందర్భంగా నాగమల్లేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ పిల్లలందరూ మంచిగా చదివి పరీక్ష ప్యాడ్ల కొరకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఉండాలి అనే ఉద్దేశంతో ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు ఈటుకూరు వెంకట్ ఈ ప్యాడ్లు దాతల సహాయ సహకారాలతో అందజేయడం జరిగిందని తెలిపారు. ఈకార్యక్రమంలో నంద్యాల జిల్లా అధ్యక్షులు నాగమల్లే శ్వర రెడ్డి మరియు కమిటీ సభ్యులు మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు నాగ శేఖర్, ప్రభాకర్, యాగంటి సుడు, విజయలక్ష్మి, లింగమయ్య, రేణుకా దేవి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడికి గాయాలు



**మహానంది, పల్లె వెలుగు**

మహానంది మండలం గోపవరం సమీపంలోని మానసిక వికలాంగుల పాఠశాల వద్ద శనివారం బైక్, కారు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో గాజులపల్లె నుంచి నంద్యాలకు వెళు్తన్న నవీన్ అనే యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న మహానంది పోలీసులు బాధితుడిని చికిత్స కోసం నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కారు నంద్యాల నుంచి కంభం వెళ్తుండగా ఈ ఘటన చోటుచేసుకుందని ప్రయాణికులు తెలిపారు. ఈ ఘటనపై విచారణ చేపట్టామని మహానంది ఎస్ఐ ఎన్. రామ్మోహన్ రెడ్డి తెలిపారు. జీబ్రా క్రాసింగ్ లైన్స్ ఏర్పాటు చేయాలి..ఆదమరిస్తే.. స్పీడ్ బ్రేకర్లతో అంతే.మహానంది మండలం గోపవరం గ్రామ సమీపంలో నంద్యాల– గిద్దలూరు జాతీయ రహదారిపై రోడ్డుకు ఇరువైపుల ఏర్పాటు చేసిన స్పీడ్ బ్రేకర్లు ప్రమాదంగా మారాయి. వాహనదారులు ఆదమరిస్తే అంతే సంగతులని ప్రయాణికులు వాపోతున్నారు. దీంతో ప్రతినిత్యం రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. స్పీడ్ బ్రేకర్లు కనపడక ఎదురు ఎదురుగా వచ్చే వాహనాలను ఢీకొని ప్రాణాలు కోల్పోయే పరిస్థితులు నెలకొంటున్నాయి. ఇప్పటికైనా ఆర్ అండ్ బి శాఖ అధికారులు వెంటనే స్పందించి స్పీడ్ బ్రేకర్లను జీబ్రా క్రాసింగ్ లైన్స్ వేసి ప్రమాదాలను నియంత్రించాలని వాహనదారులు కోరుతున్నారు.

# కర్నూలులో ‘ఆపరేషన్ వజ్రప్రహార్‘: బంగారుపేటలో భారీ కార్డన్ సెర్చ్









**350 లీటర్ల బెల్లం ఊట, 50 లీటర్ల నాటుసారా ధ్వంసం**

**మాదకద్రవ్యాల రహిత సమాజమే లక్ష్యం: అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

మాదకద్రవ్యాల నియంత్రణే లక్ష్యంగా జిల్లా పోలీస్ యంత్రాంగం ఉక్కుపాదం మోపుతోంది. రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, ఈగల్ ఐజీ ఆకే రవికృష్ణ, మరియు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు శనివారం కర్నూలు నగరంలోని బంగారుపేటలో “ఆపరేషన్ వజ్రప్రహార్” పేరుతో భారీ కార్డన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా నేతృత్వంలో సివిల్ పోలీసులు, ఎక్సైజ్ శాఖ మరియు ఈగల్ టీం సభ్యులు ఉమ్మడిగా ఈ తనిఖీల్లో పాల్గొన్నారు. నిఘాను పటిష్టం చేసేందుకు డ్రోన్ కెమెరాలను సైతం వినియోగించారు. భారీగా పట్టుబడ్డ నాటుసారా: ఈ ఆపరేషన్‌లో భాగంగా అక్రమంగా నిల్వ ఉంచిన 350 లీటర్ల బెల్లం ఊటను, 50 లీటర్ల నాటుసారాను పోలీసులు గుర్తించి అక్కడికక్కడే ధ్వంసం చేశారు. అక్రమ మద్యం, నాటుసారా తయారీదారులపై కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు. యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి: ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా మాట్లాడుతూ.. రాష్ట్రాన్ని ‘డ్రగ్ ఫ్రీ స్టేట్‘గా మార్చడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. గంజాయి, డ్రగ్స్ మరియు నిషేధిత పొగాకు ఉత్పత్తుల విక్రయాల ద్వారా యువత భవిష్యత్తు నాశనం అవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం “నాశముక్త్ భారత్ అభియాన్” కార్యక్రమంలో భాగంగా అందరితో ప్రతిజ్ఞ చేయించారు. **ప్రభుత్వ హెచ్చరికలు:** జీవనోపాధి మార్చుకోవాలి: జిల్లా ఎక్సైజ్ అధికారి సుధీర్ బాబు మాట్లాడుతూ, నాటుసారా తయారీ మానుకొని ప్రభుత్వం కల్పిస్తున్న ఇతర ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. పిల్లల భవిష్యత్తు ముఖ్యం: కర్నూలు డీఎస్పీ బాబు ప్రసాద్ మాట్లాడుతూ, అక్రమ కార్యకలాపాలకు పాల్పడితే అరెస్టులు తప్పవని, పిల్లల చదువు, భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని మార్పు చెందాలని కోరారు. **సమాచారం అందించండి:** ప్రజలు తమ పరిసరాల్లో ఏదైనా అనుమానాస్పద కార్యకలాపాలు గమనిస్తే వెంటనే డయల్ 112, 100 లేదా ఈగల్ టోల్ ఫ్రీ నంబర్ 1972 కు సమాచారం అందించాలని అధికారులు కోరారు. శాంతిభద్రతల పరిరక్షణకు ఇటువంటి ఆపరేషన్లు నిరంతరం కొనసాగుతాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఎస్ రామకృష్ణా రెడ్డి, కర్నూలు పట్టణ సీఐలు నాగరాజారావు, శేషయ్య, చంద్రబాబు నాయుడు, తేజ మూర్తి, పార్థసారథి, మన్సురుద్దీన్, ఎక్సైజ్ సీఐలు చంద్రహాస్, రాజేంద్రప్రసాద్, జయరాం నాయుడు, ఈగల్ టీం ఎస్సై సుజన్ కుమార్ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# యోగసాధనతోనే మహిళా సాధికారత: శమంతకమణి







**ఘనంగా ఉమ్మడి కర్నూలు జిల్లాస్థాయి ‘ఉమెన్స్ యోగాప్రీమియర్ లీగ్‘**

**170 మంది క్రీడాకారిణుల భాగస్వామ్యం.. యోగా శిక్షకులకు సన్మానం**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

మహిళా సాధికారతకు ప్రతి ఒక్కరూ పెద్దపీట వేయాలని, బాలికలను చిన్నతనం నుంచే యోగా వైపు ప్రోత్సహించాలని కర్నూలు మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ శమంతకమణి పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం కర్నూలు అవుట్‌డోర్ స్టేడియంలో జిల్లా యోగా సంఘం ఆధ్వర్యంలో ‘ఉమ్మడి కర్నూలు జిల్లా స్థాయి ఉమెన్స్ యోగా ప్రీమియర్ లీగ్‘ పోటీలను ఆమె ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి జిల్లా యోగా సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎస్. ముంతాజ్ బేగం, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి భూపతిరావు, జిల్లా సంఘం ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, న్యూట్రిషనిస్ట్ సునీతలతో కలిసి ఆమె జ్యోతి ప్రజ్వలన చేశారు. ఒత్తిడిని జయించే శక్తి యోగాకు ఉంది: ఈ సందర్భంగా శమంతకమణి మాట్లాడుతూ.. ప్రస్తుత కాలంలో బాలికలు, మహిళలు ఎదుర్కొంటున్న మానసిక ఒత్తిడిని అధిగమించడానికి యోగా ఒక అద్భుతమైన మార్గమని కొనియాడారు. చిన్నప్పటి నుంచే యోగాను అలవాటు చేస్తే, వారు తాము అనుకున్న రంగాల్లో రాణించి దేశాభివృద్ధిలో భాగస్వాములు అవుతారని పేర్కొన్నారు. అంతర్జాతీయ స్థాయిలో జిల్లా పేరు: జిల్లా యోగా సంఘం ప్రతినిధులు ముంతాజ్ బేగం, భూపతిరావు మాట్లాడుతూ.. కర్నూలు జిల్లా నుంచి అనేకమంది బాలికలు యోగాలో శిక్షణ పొంది రాష్ట్ర, జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పతకాలు సాధించి జిల్లాకు గర్వకారణంగా నిలిచారని హర్షం వ్యక్తం చేశారు. క్రీడాకారులు క్రమశిక్షణతో సాధన చేస్తే ఏదైనా సాధించవచ్చని, మహిళలను ప్రోత్సహించేందుకు తమ సంఘం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని తెలిపారు. యోగా శిక్షకులకు సత్కారం: ఈ క్రీడా ప్రాంగణంలో యోగా రంగంలో విశిష్ట సేవలు అందిస్తున్న మహిళా శిక్షకులను అతిథులు ఘనంగా సత్కరించారు. ఉమ్మడి కర్నూలు జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి సుమారు 170 మంది క్రీడాకారిణులు ఈ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంఘం అధ్యక్ష కార్యదర్శులు అవినాష్ శెట్టి, ముని స్వామి, ఉమ్మడి జిల్లాల యోగా సంఘం సభ్యులు గంగాధర్, లాలన ప్రియ, నివేదిత, అక్బర్, శిక్షావలి, విజేతతో పాటు వివిధ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# శక్తి యాప్ పై విద్యార్థినిలకు అవగాహన





**బండి ఆత్మకూరు నంది పత్రిక మార్చి 7 :**

శక్తి యాప్ పై విద్యార్థినిలకు అవగాహన కల్పించేందుకు పోలీస్ యంత్రాంగం చర్యలు తీసుకుంటూ ఉంది. నంద్యాల జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఏఎస్పీ మంద జావలి ఉత్తర్వుల మేరకు బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న ఎర్రగుంట్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థినిలకు శక్తి యాప్ పై అవగాహన కల్పించారు. బాల్య వివాహాలు చిన్న పిల్లలపై నేరాలు జరిగినచో టోల్ ఫ్రీ నెంబర్ 10 98 కి ఫోన్ చేయాలని సూచించారు. సైబర్ నేరగాళ్ల చేతులలో ఎవరైనా మోసపోతే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి తెలపాలని సూచించారు. నంద్యాలలోని వన్ స్టాప్ సెంటర్ యొక్క ప్రాముఖ్యతను గురించి వివరించి ఏదైనా ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ లాంటి సంఘటనలు జరిగితే ఎమర్జెన్సీ నెంబర్లు 100,112 నాకు ఫోన్ చేయాలని తెలిపారు. ప్రతి అమ్మాయి మహిళలు మొబైల్ శక్తి నందు యాప్ ఉండాలని యాప్ డౌన్లోడ్ చేసుకోనే విధానాన్ని తెలిపి ఇంటికి వెళ్లిన తర్వాత అమ్మాయిలు తమ తల్లిదండ్రుల మొబైల్ నందు కూడా శక్తి యాప్ డౌన్లోడ్ చేయించాలని విజ్ఞప్తి చేశారు. శక్తి టీముల పనితీరు గురించి వివరించి టీచర్లకు శక్తి యాప్ డౌన్లోడ్ చేయించి విద్యార్థులు చెడు అలవాట్లకు లోను కాకూడదని, మద్యం కు అలవాటు పడకూడదని, బాగా చదివి మంచి భాష భవిష్యత్తును ఏర్పాటు చేసుకోవాలని విద్యార్థినులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల సబ్ డివిజన్ శక్తి టీమ్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ డి ఎన్ ప్రసాద్, వెంకటేశ్వర్లు, రఫీ తదితరులు పాల్గొని శక్తి యాప్ను గురించి వివరించారు.

# ఆపరేషన్ "వజ్రప్రహార్" లో భాగంగా నంద్యాల పట్టణ కేంద్రంలో కార్డన్ అండ్ సర్చ్ నిర్వహణ






**నేర నియంత్రణకు ఈ కార్డన్ &సెర్చ్ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెల్పిన ఏ ఎస్ పి ఎం.జావళి ఐపీఎస్. డ్రోన్ కెమెరాలతో మారుమూల ప్రాంతాలను తనిఖీ చేసినట్లు వెల్లడి.**

**పల్లె వెలుగు నంద్యాల క్రైమ్.**

డి జి పి హరీష్ కుమార్ గుప్తా, ఐపీఎస్ ఆదేశముల మేరకు ఈగల్ చీఫ్ ఆకే రవి కృష్ణ ఐపీఎస్, ఐ జి పి పర్యవేక్షణలో, నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ ఉత్తర్వుల మేరకు నంద్యాల సబ్ డివిజన్ అసిస్టెంట్ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ ఎం,జావళి ఐపీఎస్ ఆద్వర్యంలో నంద్యాల జిల్లాలో మాదకద్రవ్యాల నియంత్రణకు చేపట్టిన ప్రత్యేక కార్యక్రమం "ఆపరేషన్ వజ్రప్రహార్" లో భాగంగా, నంద్యాల సబ్ డివిజన్ లో రైల్వే స్టేషన్,గూడ్స్ షెడ్,బొగ్గులైన్ మొదలగు ప్రాంతాలలో సుమారు 40 మంది పోలీసు సిబ్బందితో నేడు కార్డన్ &సెర్చ్ ఆపరేషన్ విస్తృతంగా నిర్వహించబడింది. ఈ సంధర్భంగా అసిస్టెంట్ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ ఎం,జావళి ఐపీఎస్ మాట్లాడుతూ నేరగాళ్ల కదలికలను కనిపెట్టేందుకు మరియు మారుమూల ప్రాంతాలను తనిఖీ చేసేందుకు ఈ ఆపరేషన్‌లో అధునాతన డ్రోన్ కెమెరాలను ఉపయోగించారు. ఖాళీ భవనాలు, నిర్మానుష్య ప్రదేశాలను డ్రోన్ల ద్వారా క్షుణ్ణంగా వీడియో రికార్డింగ్ చేస్తూ తనిఖీలు చేపట్టారు.ముఖ్యంగా మాదకద్రవ్యాల వినియోగం జరుగుతున్నట్లు అనుమానం ఉన్న ప్రాంతాలు, అద్దె ఇళ్లు,ఖాళీ భవనాలు,రైల్వే స్టేషన్ లో వాహనాలను మరియు అనుమానం ఉన్న ప్రయాణికులను మరియు ఇతర అనుమానాస్పద ప్రదేశాలలో పోలీసులు సోదాలు నిర్వహించారు. రౌడీ షీటర్లు మరియు సస్పెక్ట్ షీట్లు ఉన్న వ్యక్తులను స్పాట్ లో పిలిపించి వారికి కౌన్సెలింగ్ నిర్వహించి వారికీ సత్ప్రవర్తనతో మెలగాలని సూచించారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు ప్రజలకు మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే ఆరోగ్య, సామాజిక మరియు చట్టపరమైన దుష్పరిణామాల గురించి అవగాహన కల్పించారు. గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేస్తుందని, కుటుంబ వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతుందని వివరించారు. ప్రజలు తమ పరిసర ప్రాంతాల్లో గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే ఏపీ ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు సమాచారం అందించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. సమాచారం ఇచ్చే వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని హామీ ఇచ్చారు.

అదేవిధంగా ఈ కార్యక్రమంలో భాగంగా పోలీసు అధికారులు, సిబ్బంది మరియు ప్రజలతో కలిసి "ఆపరేషన్ వజ్రప్రహార్ ప్రతిజ్ఞ" నిర్వహించి మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడాలని ప్రతిజ్ఞ చేశారు. సమాజాన్ని డ్రగ్స్ రహితంగా మార్చడంలో ప్రజల సహకారం ఎంతో ముఖ్యమని ఈ సందర్భంగా అధికారులు పేర్కొన్నారు. మాదకద్రవ్యాల వ్యాప్తిని పూర్తిగా అరికట్టే దిశగా "ఆపరేషన్ వజ్రప్రహార్" కింద ఇలాంటి ప్రత్యేక చర్యలు నిరంతరం కొనసాగుతాయని ప్రజల సహకారంతో డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ పి మేడం తో పాటు ఇన్స్పెక్టర్లు వేణుగోపాల్, అస్రార్ భాష, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పల్లె వెలుగు వార్తకు కు స్పందన -ఈర్నపాడు లో పారిశుద్ధ్య పనులు

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు మార్చి 7 :**




బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న ఈర్న పాడు గ్రామంలో శనివారం పారిశుధ్య పనులను చేపట్టారు. అధికారులకు పారిశుద్ధ్యపు సెగలు అన్న శీర్షికన పల్లె వెలుగులో ప్రచురితమైన వార్తకు అధికారులు స్పందించారు. డిప్యూటీ ఎంపీడీవో అన్నం పురుషోత్తం ఉదయమే ఈర్నపాడు గ్రామానికి చేరుకున్నారు. గ్రామంలో నాలుగు నెలల కాలం నుండి పారిశుధ్య పనులను చేపట్టడం లేదని, ఈ కారణంగా ఇంటి పన్నువసుళ్ల కై శుక్రవారం గ్రామాన్ని సందర్శించిన ఎంపీడీవో గాయత్రిని పలువురు మహిళలు నిలదీశారు. ఈ మేరకు డిప్యూటీ ఎంపీడీవో పురుషోత్తం గ్రామాన్ని చేరుకొని గ్రామ సర్పంచి తో మాట్లాడి హరిత రాయబారులను రప్పించారు. గ్రామంలో మెయిన్ కాలువ నుండి పూడికతీత పనులను చేపట్టారు. హరిత రాయ బారుల వద్ద డిప్యూటీ ఎంపీడీవో దగ్గరుండి మరీ పనులను చేపట్టారు. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు కాలువలలో పూడికతీత పనులను చేపట్టారు. గ్రామంలో ఎన్నడూ లేని విధంగా ఒక మండల స్థాయి అధికారి ఈ విధంగా పూడికతీత పనులను చేయించడం పట్ల ప్రజల నుండి ప్రశంసలు వ్యక్తం అయ్యాయి. పత్తాలేని పంచాయతీ కార్యదర్శి.. గ్రామాలకు ఎవరైనా ఉన్నతాధికారులు వస్తున్నారని తెలిస్తే క్రింది స్థాయి అధికారులు సిబ్బంది ముందుగానే గ్రామాలకు చేరుకొని టంచనుగా హాజరవుతూ ఉంటారు. అయితే ఇక్కడ సీన్ రివర్స్ అయ్యింది. ఈర్నపాడు గ్రామంలో డిప్యూటీ ఎంపీడీవో పురుషోత్తం పారిశుధ్య పనులు చేపడుతున్నప్పటికీ చాలా సేపటి వరకు అక్కడికి కార్యదర్శి శ్రీకాంత్ రాలేదు. గంటసేపటి తర్వాత తాపీగా వచ్చిన కార్యదర్శి శ్రీకాంత్ తర్వాత కొద్ది సేపటికి తాపీగానే అక్కడి నుంచి జారుకున్నారు. చెప్పా పెట్టకుండా సెక్రెటరీ అక్కడ్నుంచి వెళ్లిపోవడంతో డిప్యూటీ ఎంపీడీవో ఆందోళనలో పడ్డారు. కార్యదర్శి పనితీరును చూసి అలసత్వం అనుకోవాలో, లేక నిర్లక్ష్యం అనుకోవాలో అంతు పట్టనిదిగా మారింది. గ్రామానికి కి ఇన్చార్జిగా వ్యవహరిస్తున్న కార్యదర్శి శ్రీకాంత్ పనితీరు పట్ల గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# విద్యార్థులకు వ్యవసాయ పరిశోధనలు విత్తన ఉత్పత్తి వాటి ప్రాముఖ్యత గురించి అవగాహన కార్యక్రమం

**ఏపీ మోడల్ స్కూల్ గడివేముల..**

**గడివేముల పల్లె వెలుగు దినపత్రిక**




గడివేముల: గడివేములలోని ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రీ-వొకేషనల్ విద్యలో భాగంగా నంద్యాలలోని అగ్రికల్చరల్ రీసెర్చ్ సెంటర్ మరియు నేషనల్ సీడ్ కార్పొరేషన్‌ను సందర్శించారు. ఈ ఎక్స్‌పోజర్ విజిట్ ద్వారా విద్యార్థులకు వ్యవసాయ పరిశోధనలు, విత్తనాల ఉత్పత్తి మరియు వాటి ప్రాముఖ్యత గురించి ప్రత్యక్ష అవగాహన కల్పించారు. అగ్రికల్చరల్ రీసెర్చ్ సెంటర్‌లో డాక్టర్. ఏ . మల్లేశ్వర రెడ్డి సీనియర్ శాస్త్రవేత్త విద్యార్థులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులు, కొత్త పంట రకాలు, పరిశోధనల ద్వారా రైతులకు కలిగే ప్రయోజనాల గురించి వివరించారు. అలాగే నేషనల్ సీడ్ కార్పొరేషన్ ఏరియా మేనేజర్ మోహన్ రాజ్ మంచి నాణ్యత గల విత్తనాల ఎంపిక, ఉత్పత్తి మరియు రైతులకు వాటి పంపిణీ విధానం గురించి విద్యార్థులకు వివరించి మార్గదర్శనం చేశారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు వ్యవసాయ రంగంలో ఉన్న అవకాశాలు మరియు పరిశోధనలపై విలువైన సమాచారం పొందారు. విద్యార్థులు ఆసక్తిగా పాల్గొని అనేక ప్రశ్నలు అడిగి తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి జెడ్ . శైలజ మాట్లాడుతూ విద్యార్థులు పాఠ్యపుస్తకాలతో పాటు ప్రాక్టికల్ పరిజ్ఞానం కూడా పొందడం చాలా అవసరమని తెలిపారు. ఇలాంటి ఎక్స్‌పోజర్ విజిట్లు విద్యార్థులలో కొత్త ఆలోచనలు మరియు అవగాహన పెంపొందించడానికి ఉపయోగపడతాయని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది కూడా పాల్గొన్నారు.

## డప్పు, చేతి వృత్తుల పెన్షన్ల తొలగింపుపై నిరసన

**మహానంది, పల్లె వెలుగు**



మహానంది మండలం గాజులపల్లె గ్రామంలో 83 మంది డప్పు, చేతి వృత్తి కళాకారుల పెన్షన్ దారులకు అధికారులు నోటీసులు ఇవ్వడాన్ని రాష్ట్ర ఎమ్మార్పీఎస్ నాయకులు కోల కళ్యాణ్ తప్పుబట్టారు. శనివారం సచివాలయం-1లో అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ.. ఎవరో పిటిషన్లు పెడితే అధికారులు నోటీసులు పంపడం ఎంతవరకు సమంజసం అన్నారు.తప్పుడు పెన్షనైతే మంజూరు చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దళితులకే నిబంధనలు వర్తింపజేయడం దారుణమన్నారు. నోటీసులు పంపిన 83 పెన్షన్లను వెంటనే పునరుద్ధరించి, ఏప్రిల్ నెలలో పెన్షన్లు పంపిణీ చేయాలని తెలిపారు. దీనిపై స్థానిక ఎమ్మెల్యే తక్షణమే స్పందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గోష్పాత్తుల నరసింహులు, మండల అధ్యక్షుడు రవి కృష్ణ, గ్రామ అధ్యక్షుడు ఈశ్వరయ్య,బల్ల చిట్టి నరసింహుడు, పుల్లయ్య, సర్వ పుల్లయ్య, పెద్ద ఉసేని ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు, పెన్షన్ దారులు పాల్గొన్నారు.

## మహిళలు లేనిదే సృష్టి లేదు:కరస్పాండెంట్

**ముందస్తుగా మహిళా దినోత్సవ వేడుకలు**



**మహానంది, పల్లె వెలుగు**

మహిళలు లేనిదే సృష్టి లేదని,తల్లిగా, చెల్లిగా, భార్యగా అనేక పాత్రలు సమరత్థివంతంగా పోషిస్తోందని కరస్పాండెంట్ మల్లెల శీను పేర్కొన్నారు.శనివారం మహానంది మండలం గాజులపల్లెలోని శివరామకృష్ణ విద్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్బంగా, ఉపాధ్యాయురాలకు చీరే, సారెలు, అలాగే ఉగాది సందర్భంగా ఉపాధ్యాయులకు వస్త్రాలు అందజేశారు.ముందుగా పాఠశాల ఆవరణలో కరస్పాండెడ్ మల్లెల శీను ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, మహిళా దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు.మహిళలే ఈ సృష్టికి మూల కారణమని, వారి ఓర్పు సహనం కుటుంబ ఎదుగుదలతో వారి పాత్ర మహా గొప్పదని పేర్కొన్నారు.మహిళలను గౌరవించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. ఎంతోకాలంగా, అక్క చెల్లెలు లాగా, తన వెంట ఉండి, పాఠశాల అభివృద్ధికి, తోడ్పడుతున్న, మహిళా ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళల హక్కులు కోసం ఉద్యమించాలి- ఐద్వా




**ఆదోని రూరల్ పల్లె వెలుగు**

మహిళల హక్కులు, మరియు సమస్యలు పరిష్కరశీ కావాలంటే చైతన్య వంతులై ఐక్యంగా ఉద్యమించాలని అఖిలభారత ప్రజాతంత్ర మహిళ సంఘం జిల్లా అధ్యక్షురాలు శ్యామల పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అదొనిలో జరిగిన మహిళ చైతన్య సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలో మహిళల పై దాడులు,దౌర్జన్యాలు పెరిగి పోతున్నాయని,దాడులు అరికట్టాలని,అలాగే రిజ్వేషన్ల అమలు చేయాలని, డిమాండ్ చేశారు.మహిళలకు అనేక రకాల సమస్యలు ఉన్నాయని,వీటి పరిష్కారానికి మహిళలు చైతన్య వంతమై ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.ఈ సదస్సును ఉద్దేశించి మహిళా సంఘం జిల్లా కోశాధికారి జూం సుజాత, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి వెంకటమ్మ, మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం సీనియర్ నాయకురాలు మునెమ్మ, మహిళా సంఘం పట్టణ కార్యదర్శి మక్బూల్ బాను, మహిళా సంఘం మండల కార్యదర్శి పాండవగల్ గ్రామ సర్పంచ్ కె ఉమాదేవి, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ సరోజ, పద్మ ,కరుణ పంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకురాలు నాగవేణి, మహిళలు పాల్గొన్నారు.

## కడితోట బస్టాండ్ వద్ద.. వాహనలు తనిఖీలు

.నిబంధనలు పాటించని వారికి హెచ్చరిక

హెల్మెట్, లైసెన్స్ తప్పనిసరి రూరల్ సీఐ నల్లప్ప

ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిపై చట్టపరమైన చర్యలు



ఆదోని రూరల్ పల్లె వెలుగు

రోడ్డు ప్రమాదాలను నివారించడంతో పాటు వాహనదారుల్లో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించేందుకు ఆదోని మండల పరిధిలో పోలీసులు ప్రత్యేక వాహన తనిఖీలు నిర్వహించారు. శనివారం కడితోట గ్రామ బస్టాండ్ సమీపంలో రూరల్ సీఐ నల్లప్ప, పెద్దతుంబలం ఎస్ఐ విద్యాశ్రీ ఆధ్వర్యంలో ఈ ప్రత్యేక డ్రైవ్ చేపట్టారు. ఈ సందర్భంగా ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించి ప్రయాణిస్తున్నారా లేదా, డ్రైవింగ్ లైసెన్స్, వాహన రిజిస్ట్రేషన్ పత్రాలు, ఇన్సూరెన్స్ తదితర డాక్యుమెంట్లు కలిగి ఉన్నారా అనే విషయాలను పోలీసులు పరిశీలించారు. నిబంధనలు పాటించని వాహనదారులను ఆపి వారికి ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యతను వివరించారు. హెల్మెట్ లేకుండా ప్రయాణించడం వల్ల ప్రమాదాల సమయంలో ప్రాణ నష్టం ఎక్కువగా జరుగుతుందని, అందువల్ల ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. అలాగే డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడపడం చట్ట విరుద్ధమని, వాహనానికి సంబంధించిన అన్ని వ్యాలిడ్ డాక్యుమెంట్లు వెంట ఉంచుకోవాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని రూరల్ సీఐ నల్లప్ప హెచ్చరించారు. ప్రజల భద్రత కోసమే ఈ తరహా తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, వాహనదారులు పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్దతుంబలం ఎస్ఐ విద్యాశ్రీతో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొని వాహనాలను తనిఖీ చేసి అవగాహన కల్పించారు.

## రోడ్డు వేశారు -మట్టి వేయడం మరిచారు



బండి ఆత్మకూరు పల్లె వెలుగు మార్చి 7 :

లక్షలు ఖర్చుచేసి సిమెంటు రోడ్డు అయితే వేశారు కానీ రోడ్డు కిరుపక్కల మట్టి వేయడం మాత్రం మరిచారు. దీనివల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఈ ప్రాంత ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బండి ఆత్మకూరు తాసిల్దార్ కార్యాలయం నుండి 450 మీటర్ల దూరం వరకు సిమెంట్ రోడ్డు వేసేందుకుగాను జాతీయ గ్రామీణాభివృద్ధి పథకం కింద 30 లక్షల రూపాయలను శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి మంజూరు చేశారు. రోడ్డు పనులు అయితే చక చక నెల రోజుల్లో పై పూర్తి చేశారు. అయితే సిమెంట్ రోడ్డుకు ఇరుపక్కల మట్టి వేసే పనులను మాత్రం సరిగా పట్టించుకోలేదు. దీనివల్ల సిమెంటు రోడ్డు మోట్లు తగిలి వాహనదారులు ప్రమాదాలకు గురి అయ్యే అవకాశం ఉంటుందని భావిస్తున్నారు. ఈ విషయాన్ని పంచాయతీరాజ్ శాఖ అధికారులు వెంటనే గుర్తించి రోడ్డుకు ఇరుకు ప్రక్కల మట్టి వేసి రోడ్డు బాగా కనపడేలా చర్యలు చేపట్టాలని ఈ ప్రాంత ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## బాల్య వివాహాలపై విద్యార్థినులకు అవగాహన ర్యాలీ





హోళగుంద పల్లె వెలుగు మార్చి 07

బాల్య వివాహాలను అరికట్టడంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని ఎం.వి. ఫౌండేషన్ కోఆర్డినేటర్ సేవ్యా నాయక్ పిలుపునిచ్చారు. శనివారం మండల పరిధిలోని గజ్జహల్లి గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు బాల్య వివాహాలపై అవగాహన కల్పించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాల్య వివాహాలకు అడ్డుకట్ట వేసేందుకు అనేక కార్యక్రమాలను చేపడుతున్నాయన్నారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే సమాచారాన్ని అందించాలన్నారు. అనంతరం బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు, వ్యక్తిగత శుభ్రత, పోక్సో చట్టం తదితర అంశాలను విద్యార్థినులకు వివరించి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహారెడ్డి, సావిత్రి, వైద్య సిబ్బంది, ఏఎన్ఎం మీనాక్షి, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, సత్యనారాయణ సిబ్బంది ప్రసన్న, కవిత ఆశ వర్కర్లు సునీత, గంగమ్మ, అంగన్వాడీ కార్యకర్తలు, పాఠశాల చైర్మన్లు శేషప్ప, అనిల్ స్వామి, ఐసీడీఎస్ సిబ్బంది సావిత్రి, జ్యోతి, విమల, ఆలూరు మార్కెట్ యార్డు డైరెక్టర్ నబీరాసుల్, గ్రామ ఉప సర్పంచ్ అశోక్, ఎం.వి. ఫౌండేషన్ గ్రామ ఆర్గనైజర్లు విజయ్, శేకన్న, ముల్లాసాబ్, భారతి, మల్లేశ్వరి గ్రామస్తులు అశోక్, శేఖర్, శరణ్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళల్లో వ్యక్తిత్వాన్ని బలోపేతం చేయడానికి విద్య నైపుణ్య నిర్మాణం అవసరం-రవాణా అధికారి రజియా సుల్తానా







నంద్యాల ప్రతినిధి. మార్చి 07 (పల్లె వెలుగు ):

శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాలలో మహిళా సాధికారత సెల్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఎంతో ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమం మహిళా సాధికారత, ఆవిష్కరణ మరియు సామూహిక పురోగతి స్ఫూర్తిని హైలైట్ చేసింది.జిల్లా ప్రజా రవాణా అధికారి రజియా సుల్తానా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.సమాజంలో లింగ వివక్షను తొలగించడం యొక్క ప్రాముఖ్యతను ఆమె నొక్కిచెప్పారు మరియు మహిళలు నైపుణ్య అభివృద్ధి మరియు జ్ఞానాన్ని నిరంతరం పెంపొందించుకోవడంపై దృష్టి పెట్టాలని ప్రోత్సహించారు. ఉపాధిని పొందడం, స్వాతంత్ర్యం సాధించడం మరియు మహిళల్లో వ్యక్తిత్వాన్ని బలోపేతం చేయడానికి విద్య మరియు నైపుణ్య నిర్మాణం అవసరమని ఆమె పేర్కొన్నారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. వి. సుబ్రహ్మణ్యం ఈ సంవత్సరం "ఇవ్వండి మరియు సంపాదించండి – ఇవ్వడం ద్వారా సాధికారత మరియు ఆవిష్కరణ ద్వారా సంపాదించడం" అనే ఇతివృత్తంపై మాట్లాడారు. వ్యక్తులు జ్ఞానాన్ని పంచుకున్నప్పుడు, ఒకరినొకరు ఆదరించినప్పుడు మరియు వినూత్న ఆలోచన ద్వారా అవకాశాలను సృష్టించినప్పుడు సాధికారత పెరుగుతుందని ఆయన హైలైట్ చేశారు.కళాశాలలో చదువుతున్న విద్యార్థినుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని, కళాశాల ప్రిన్సిపాల్ కళాశాల సమయాలకు అనుగుణంగా (ఉదయం మరియు సాయంత్రం) ప్రత్యేకంగా ఒక కళాశాల బస్సును ఏర్పాటు చేయాలని జిల్లా ప్రజా రవాణా అధికారి రజియా సుల్తానా వినతిపూర్వకంగా అభ్యర్థించారు. ముఖ్యంగా విద్యార్థినుల భద్రత మరియు సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని, ఈ బస్సును సాధ్యమైనంత వరకు విద్యార్థినుల కోసం ప్రత్యేకంగా నడపాలని సూచించారు.ఈ విషయాన్ని గౌరవంగా పరిగణించిన జిల్లా ప్రజా రవాణా అధికారి రజియా సుల్తానా , ఈ ప్రతిపాదనపై సానుకూలంగా స్పందిస్తూ అవసరమైన చర్యలు తీసుకునేందుకు అంగీకరించారు.ఈ సందర్భంగా, మహిళా సాధికారత సెల్ కోఆర్డినేటర్ వి. నాగమణి వేడుకను నిర్వహించడంలో మరియు సంస్థలో మహిళా కేంద్రీకృత కార్యక్రమాలను ప్రోత్సహించడంలో ఆమె అంకితభావంతో చేసిన కృషిని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో మహిళా అధ్యాపక సభ్యుల విజయాలను కూడా గుర్తించారు. డాక్టరేట్ డిగ్రీని విజయవంతంగా పొందినందుకు డాక్టర్ ఎన్. రమాదేవిని సత్కరించగా, కళాశాలలో పదేళ్ల నిరంతర సేవను పూర్తి చేసినందుకు శ్రీమతి అలేఖ్య హిమ బిందును సత్కరించారు.ఈ కార్యక్రమంలో అన్ని విభాగాధిపతులు, వివిధ సౌకర్యాల డీన్‌లు, మహిళా అధ్యాపక సభ్యులు మరియు విద్యార్థినులు చురుకుగా పాల్గొన్నారు. వేడుకల్లో భాగంగా, విద్యార్థులు మరియు అధ్యాపక సభ్యుల కోసం అనేక సరదా ఆటలు మరియు కార్యకలాపాలు నిర్వహించబడ్డాయి, ఈ సందర్భంగా ఆనందం మరియు ఉత్సాహాన్ని జోడించాయి. ఆటల విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.విద్య మరియు సమాజంలో మహిళలకు అవకాశాలను సృష్టించడంలో ఐక్యత, సాధికారత మరియు నిరంతర నిబద్ధత అనే సందేశంతో వేడుక ముగిసింది.

## ప్రాణాంతక వ్యాధిగ్రస్తురాలికి ఎనిమిది లక్షలు మంజూరు చేయించిన ఎమ్మెల్యే బుడ్డా

బండి ఆత్మకూరు పల్లె వెలుగు మార్చి 7 :





ప్రాణాంతక వ్యాధితో తల్లడిల్లి పోతున్న ఓ మహిళకు ఎనిమిది లక్షల రూపాయలను శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి మంజూరు చేయించి మానవత్వాన్ని చాటుకున్నారు. బండి ఆత్మకూర్ మండల పరిధిలో ఉన్న సోమయాజుల పల్లె గ్రామానికి చెందిన మునిగే సుకన్య (20) అనే మహిళ సివియర్ ఏ ప్లాస్టిక్ అనీమియా అనే ప్రాణాంక వ్యాధికి గురి అయ్యింది. ఈ వ్యాధి వల్ల వెన్నెముకలో నుండి సగంలో వృద్ధి చెందిన రక్షకణాలు రక్తంలో కలిసిపోతూ ఉండటం వల్ల రోగనిరోధక శక్తికి సంబంధించి ఇబ్బందులు ఏర్పడతాయి. కండరాల వ్యవస్థ నరాల వ్యవస్థ కూడా దెబ్బతినే పరిస్థితి ఏర్పడుతుంది. వెన్నెముకలో రక్త కణాల తయారీ నిలిచిపోవడం వల్ల ఇలాంటి పరిస్థితులు ఏర్పడతాయి. ఈ కారణంగా రోగి పరిస్థితి ప్రాణాంతకంగా మారుతూ ఉంటుంది. సోమయాజుల పల్లె గ్రామానికి చెందిన సుకన్యకు ఇలాంటి పరిస్థితి ఎదురయింది. ఆర్థిక స్తోమత అంతంతమాత్రంగా ఉన్న సుకన్య తల్లిదండ్రులకు తమ బిడ్డను ఎలా కాపాడుకోవాలో తెలియక ఆ కుటుంబం తల్లడిల్లి పోయింది. దిక్కుతోచని పరిస్థితులలో ఉన్న ఆ కుటుంబ పరిస్థితి గురించి స్థానికులైన అల్లె చెన్నారెడ్డి సోదరులు ఈ విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొని వెళ్లారు. ఈ విషయంపై స్పందించిన ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి సుకన్యకు మెరుగైన చికిత్స చేయించాలని నిర్ణయించుకున్నారు. వెంటనే ఈ విషయాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి సుకన్య స్థితిని తీసుకెళ్లిన సందర్భంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా హైదరాబాదులోని అమెరికన్ అంకాలజీ ఇన్స్టిట్యూట్లో చికిత్స కోసం 8 లక్షల రూపాయల ఎల్ ఓ సి మంజూరు చేసి అండగా నిలిచారు. ఈ మేరకు మంజూరు పత్రాన్ని గ్రామ నాయకుల ద్వారా వారి కుటుంబ సభ్యులకు శనివారం అందజేశారు. తమ బిడ్డ ప్రాణాలు కాపాడేందుకు అండగా నిలిచిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి గారికి సుకన్య కుటుంబ సభ్యులు భావోద్వేగంతో కృతజ్ఞతలు తెలుపుకున్నారు. సీఎంఆర్ఎఫ్ ద్వారా నిధులు మంజూరు చేయించడంలో చొరవ చూపిన ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి కి గ్రామస్తులు సైతం కృతజ్ఞతలను తెలుపుకుంటున్నారు.

## మహిళ లేని సమాజాన్ని ఊహించలేం: ఏపీ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్‌పర్సన్ కమ్మరి పార్వతమ్మ

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో





అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని కల్లూరు మండలంలోని వీకర్ సెక్షన్ కాలనీలో గల సెయింట్ అన్నాస్ స్కూల్‌లో శనివారం మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్‌పర్సన్ శ్రీమతి కమ్మరి పార్వతమ్మ హాజరయ్యారు. కుటుంబానికే కాదు.. సమాజానికే మహిళ వెన్నుముక ఈ సందర్భంగా చైర్‌పర్సన్ పార్వతమ్మ గారు విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు మహిళలను ఉద్దేశించి ప్రసంగిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. "సృష్టిలో స్త్రీ ప్రాధాన్యత అద్భుతమైనదని, మహిళ లేని సమాజాన్ని మనం ఊహించలేమని" ఆమె అన్నారు. తల్లిగా, సోదరిగా, భార్యగా, కుమార్తెగా కుటుంబానికి వెన్నుముకగా నిలవడమే కాకుండా.. నేడు విద్య, వైద్యం, వ్యాపారం, రాజకీయం, అంతరిక్ష పరిశోధనల వంటి అన్ని రంగాల్లో మహిళలు తమ అసాధారణ ప్రతిభను నిరూపించుకుంటున్నారని కొనియాడారు. లింగ సమానత్వం దిశగా అడుగులు పడాలి. స్వామి వివేకానంద చెప్పిన "ఏ పక్షి అయినా ఒక రెక్కతో ఎగరలేదు" అనే మాటను గుర్తు చేస్తూ.. పురుషులతో సమానంగా మహిళలకు కూడా అవకాశాలు, హక్కులు మరియు గౌరవం దక్కాలని ఆమె పిలుపునిచ్చారు. "మహిళా సాధికారత అంటే కేవలం మాటలు కాదు.. మహిళలకు స్వేచ్ఛను, సమానత్వాన్ని మరియు వారి నిర్ణయాలను వారే తీసుకునే శక్తిని కల్పించడం. సమాజంలో ప్రతి ఒక్కరూ మహిళలను తమ ఇంట్లో ఆడబిడ్డలా చూడాలి." కమ్మరి పార్వతమ్మ, చైర్‌పర్సన్.కార్యక్రమ విశేషాలు: మహిళల భద్రత మరియు అభివృద్ధికి ప్రతి ఒక్కరూ మద్దతుగా నిలవాలని కోరారు. ప్రతి మహిళ తనలో ఉన్న అంతర్లీన శక్తిని గుర్తించి ధైర్యంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు మరియు స్థానిక నేతలు పాల్గొన్నారు. ముగింపులో అందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

# రైతాంగ వ్యతిరేక విద్యుత్ బిల్లు విత్తన బిల్లు వి.బి.జి రాంజీ. ఉపాధి చట్టం రద్దు చేయాలి

-రుణ విమోచన చట్టం తీసుకువచ్చి రైతులకు రుణమాఫీ చేయాలి.

-ఏఐకేఎస్ - ఎస్ కే యం పిలుపు

బేతంచెర్ల పల్లె వెలుగు (మార్చి 7)





బేతంచెర్ల పట్టణంలోని పోస్ట్ ఆఫీస్ దగ్గర రైతు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు సిహెచ్ మద్దిలేటి స్వామి, పుల్లెం రామమోహన్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వి సుబ్బారాయుడు. రైతులతో సంతకాలు సేకరించి రిజిస్టర్ పోస్టు ద్వారా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గారికి పంపడం జరిగింది.వీరు మాట్లాడుతూ అమెరికా భారత్ ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం ప్రకారం అమెరికా నుండి మన దేశానికి దిగుమతి అయ్యే పారిశ్రామిక వ్యవసాయ వస్తువులపై సుంకాలు పూర్తిగా రద్దు చేసి, ఏట తొమ్మిది లక్షల కోట్లు విలువైన వస్తువులు, ఆహార పదార్థాలు దిగుమతి అవుతాయని, గోధుమలు,మొక్కజొన్నలు, పత్తి,సోయాబీన్, పండ్లు,కూరగాయలు, ప్రాసెస్ అయిన ఆహార పదార్థాలు, పాల ఉత్పత్తులు ఎటువంటి సుంకాలు లేకుండా దిగుమతి అవుతాయని, మన రైతాంగం పండించిన పంటల ధరలు పడిపోతాయని, గడిచిన ఏడాది పత్తిపై పన్నువేసిన ఫలితంగా మనదేశంలోని టెక్స్ టైల్స్ కంపెనీలు అన్ని విదేశాల నుండి పత్తి దిగుమతి చేసుకొని మన రైతుల పండించిన పత్తిని కనీస మద్దతు ధర కన్నా రెండు వేల రూపాయలు తగ్గించి కొన్నారని, పత్తి రైతులు తీవ్రంగా నష్టపోయారని, ఈ ఒప్పందం అమలులోకి వస్తే మన దేశంలో 11 కోట్ల రైతు కుటుంబాలు, 9కోట్ల పాడి రైతుల కుటుంబాలు, దివాలా తీస్తాయని, ఈ ఒప్పందం ప్రకారం మన దేశం నుండి ఎగుమతి అయ్యే వస్తువులపై 2.5%ఉన్న పన్నును 18%కి పెంచుతారని అక్కడ పన్నులు పెరగటం వల్ల ఇక్కడ వ్యాపారుల ధరలు తగ్గించి వేస్తారని, గత ఏడాది అమెరికా విధించిన పన్నుల వల్ల మన రైతాంగం పండించిన మిర్చి,పొగాకు, రొయ్యలు, సెనగలు, మామిడి గుజ్జు ధరలు పడిపోయాయని, రైతాంగం విలవిలలాడిపోయిందని, ఈ అగ్రిమెంటు పూర్తిగా అమలులోకి వస్తే మన రైతాంగం పరిస్థితి దివాలా తీస్తుందని ఒప్పందం ప్రకారం మన దేశం రష్యా నుండి చౌకగా వచ్చే చౌకగా వచ్చే ముడి చమురు దిగుమతి చేసుకోవటం మానేయాలని,అధిక ధరలకు అమెరికా నుండి ముడి చమురు కోనుగోలు చేయాలని వారన్నారు. రష్యా ఆయిల్ కన్నా అమెరికా ఆయిల్ 20% ధర ఎక్కువ అవుతుందని, దీనివల్ల పెట్రోలు డీజిలు ధరలు పెరుగుతాయని,ట్రాక్టర్లు, హార్వెస్టర్లు, పవర్ స్ప్రేయర్లు పెట్టుబడులు అద్దెలు పెరుగుతాయని, రవాణా చార్జీలు పెరుగుతాయని, మన రైతాంగానికి ఖర్చులు పెరిగి వ్యవసాయం మరింత భారం అవుతుందని, అమెరికాతో ఒప్పందం వల్ల ప్రతి అంశంలోనూ మన రైతాంగానికి నష్టమే జరుగుతుందని అమెరికాకు లాభం జరుగుతుందన్నరు. మన దేశానికి రైతాంగానికి నష్టకరమైన భారత్ అమెరికా ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందాలపై ప్రధానమంత్రి సంతకం పెట్టవద్దని ఆదేశించాలని కోరుతూ (ఎస్కేయం- ఏఐకేఎస్ ) పిలుపులో భాగంగా గ్రామ గ్రామాన వినతి పత్రంపై సంతకాలు సేకరించి పోస్ట్ ఆఫీస్ ద్వారా రిజిస్టర్ పోస్ట్ చేసి రాష్ట్రపతికి పంపడం జరిగింది . ఈ కార్యక్రమంలో రైతు సంఘం గౌరవ అధ్యక్షులు నీలికిష్టన్న రైతు సంఘం నాయకులు కొమ్మూరు కొట్టాల శేషరెడ్డి, ఎల్లా కృష్ణ,అనీలు, రైతులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ లోనే బెస్ట్ లైన్మెన్ నాగరాజు శేఖర్

బేతంచెర్ల పల్లె వెలుగు ప్రతినిధి (మార్చి 7):



నంద్యాల జిల్లా బేతంచెర్ల నగర పంచాయితి పరిధిలో విధ్యుత్ డిపార్ట్మెంట్ లో పనిచేస్తున్న విధ్యుత్ లైన్ మ్యాన్ నాగరాజుశేఖర్ ఆంధ్ర ప్రదేశ్ బెస్ట్ లైన్ మ్యాన్ అవార్డుకు ఎన్నిక అయ్యాడు. శనివారం ఢిల్లీలోని సెంట్రల్ విధ్యుత్ బోర్డ్ చైర్మన్ ఘన శ్యామ్ ప్రసాద్ చేతుల మీదుగా నాగరాజుశేఖర్ అవార్డును అందుకున్నాడు. ఈ సందర్భంగా అవార్డు గ్రహిత నాగరాజుప్రసాద్ కువిధ్యుత్ ఉన్నత స్థాయి అధికారులు, సహచర విధ్యుత్ ఉద్యోగులు, స్నేహితులు పలువురు అభినందనలు తెలియ జేశారు.

# రైతుల పట్ల కపట ప్రేమను మానుకోండి - అధికార పార్టీ నేతలపై సిపిఐ ధ్వజం




పల్లె వెలుగు నంద్యాల రూరల్.

నంద్యాల జిల్లా కొలిమిగుండ్ల మండలంలోని రాంకో సిమెంట్ ఫ్యాక్టరీ వల్ల నష్టపోయిన రైతుల పట్ల అధికార పార్టీ నాయకులు కపట ప్రేమను మానుకోవాలని, వారికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే తక్షణమే రైతులకు నష్టపరిహారం ఇప్పించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు డిమాండ్ చేశారు. శనివారం జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. బాబా ఫక్రుద్దీన్, జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎస్. సుంకయ్యలతో కలిసి ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ, రాంకో సిమెంట్ ఫ్యాక్టరీ బాధితులకు ఎర్రజెండా అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ఫ్యాక్టరీ యాజమాన్యం వల్ల నష్టపోయిన రైతులకు న్యాయం చేయాలని గత కొన్ని నెలలుగా అనేక రూపాల్లో ఆందోళనలు చేస్తున్నా ఫలితం లేకపోవడంతో, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య నాయకత్వంలో మార్చి 23వ తేదీన ఫ్యాక్టరీ ముట్టడికి పిలుపునిచ్చామన్నారు. ఈ ప్రకటనతో ఉలిక్కిపడ్డ అధికార పార్టీ నాయకులు ముట్టడిని అడ్డుకుంటామని స్టేట్మెంట్లు ఇవ్వడం దుర్మార్గమని, చేతనైతే యాజమాన్యంతో మాట్లాడి రైతులకు రావాల్సిన నష్టపరిహారాన్ని ఇప్పించే చొరవ చూపాలని హితవు పలికారు. కొలిమిగుండ్ల మండలంలో రాంకో సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటు కోసం రైతుల నుండి వేలాది ఎకరాలను అతి తక్కువ ధరకు సేకరించారని, ఫ్యాక్టరీ కార్యకలాపాలు ప్రారంభమయ్యాక వెలువడుతున్న కాలుష్యం కారణంగా చుట్టుపక్కల పొలాల్లో పంటలు పండక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని రంగనాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. కాలుష్య ప్రభావిత పొలాలను కూడా ఫ్యాక్టరీ యాజమాన్యమే కొనుగోలు చేయాలని రైతులు కోరితే, వాటిని కూడా కారుచౌకగా అమ్మాలని ఒత్తిడి చేయడం అన్యాయమన్నారు. గత ఆరు నెలల క్రితం సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆందోళనకు తలొగ్గిన యాజమాన్యం, రైతులకు నష్టపరిహారం ఇస్తామని హామీ ఇచ్చి నెలలు గడుస్తున్నా నేటికీ పట్టించుకోకపోవడం వారి మొండివైఖరికి నిదర్శనమని విమర్శించారు. సిపిఐ జాతీయ, రాష్ట్ర నాయకత్వం ఆదేశాల మేరకు మార్చి 23న ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో రాంకో సిమెంట్ ఫ్యాక్టరీ ముట్టడిని ఖచ్చితంగా నిర్వహిస్తామని, ఈలోపు తెలుగుదేశం పార్టీ నాయకత్వం స్పందించి రైతులకు న్యాయం జరిగేలా చూడాలని డిమాండ్ చేశారు.

# పురాతన బావిలో పూడికతీత -బావిలో నుండి బయటపడ్డ విగ్రహమూర్తులు







బావి గడ్డపై వెలసిన శ్రీ బావి ఈరన్న స్వామి

బావికి ప్రత్యేక దారి ఏర్పాటు చేయండి

హోళగుంద పల్లె వెలుగు మార్చి 07

ఒకప్పుడు ఊరందురూ ఆధారపడిన ఈ పురాతన బావి కాలక్రమేణ శిథిలావస్థకు చేరుకొని పూడిపోయింది. శ్రావణమాసంలో ఈ బావి గడ్డపై శ్రీ బావి ఈరన్న స్వామివారికి ఆంధ్ర ,కర్ణాటక నుంచి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని నెల రోజులు పాటు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. శ్రీ బావి ఈరన్న స్వామి భక్తులు పూడికతీత పనులు మొదలుపెట్టారు. హోళగుంద మండలంలోని గజ్జహల్లి గ్రామంలోని పురాతన బావిలో గత వారం రోజులుగా భక్తులు పూడికతీత పనులు చేపడుతున్నారు. బావి బయట ప్రత్యేక యంత్రాన్ని ఏర్పాటు చేసి పూడికను తోడుతున్నారు. దీంతో మట్టిలో కూరుకపోయిన అద్భుతమైన పురాతన బావి కట్టడం బయటపడింది. బయటపడ్డ విగ్రహమూర్తులు : బావి పూడికతీత పనుల్లో సర్పాలకు సంబంధించిన విగ్రహం మూర్తులు బయటపడ్డాయి. ఇక్కడే శ్రీ బావి ఈరన్న గా స్వామివారి వెలిశారని భక్తులు తెలిపారు. మొహరం పండగలోని పీర్లు నిమజ్జనానికి సైతం అదే బావి దగ్గరికి వెళ్లి ప్రత్యేక పూజలు చేస్తారు. శ్రీ బావి ఈరన్న స్వామి దర్శనానికి వెళ్లేందుకు సరైన దారి లేక భక్తులు ఇబ్బంది పడుతున్నారు. స్వామివారి దర్శనానికి ప్రత్యేక దారి ఏర్పాటు చేయాలని అధికారులను శ్రీ బావి ఈరన్న స్వామి భక్తులు కోరుతున్నారు.

# అమరావతి నగర్ కు మోక్షం చూపిన విద్యుత్ అధికారులు

విద్యుత్ అధికారులకు, మీడియా మిత్రులు కృతజ్ఞతలు వెల్లాల లలితమ్మ.





ఆదోని (పల్లె వెలుగు):

ఆదోని మున్సిపాలిటీ పరిధిలోని 35వ వార్డు అమరావతి నగర్ కాలనీలో నూతనంగా నిర్మాణం చేపట్టిన డ్రైనేజీ మధ్యలో కరెంట్ పోల్ అడ్డుగా ఉన్న కారణంగా నెలరోజుల నుండి డ్రైనేజీ పనులు నిలబడి పోయిన విషయాన్ని కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ విద్యుత్ అధికారులు దృష్టికి తీసుకువెళ్ళిన ప్రింట్ మీడియా ద్వారా బహిరంగ పరచటం వలన వెంటనే స్పందించి విద్యుత్ స్థంభాన్ని మార్పు చేయడం జరిగింది.ఈ విషయం ఇంత తొందరగా పరిష్కారం కావడానికి సంహరించిన విద్యుత్ అధికారులకు మరియు మీడియా మిత్రులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నట్లు లలితమ్మ తెలిపారు.

# ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్ఛ రథం కార్యక్రమం

తిరుపాడు గ్రామంలో స్వచ్ఛ రథంలో సరుకులు పంపిణీ.

గడివేముల పల్లె వెలుగు దినపత్రిక పాణ్యం






నియోజకవర్గం గడివేముల మండలం తిరుపాడు గ్రామంలో కూటమి ఎంతో ప్రతిష్టత్మాకంగా చేపట్టిన స్వచ్ఛ రథం కార్యక్రమం ద్వారా గ్రామాల్లోని పొడి చెత్తను (ప్లాస్టిక్, ఇనుము, కాగితం) సేకరించి, దానికి బదులుగా నిత్యావసర వస్తువులను అందించే ఒక వినూత్న "వ్యర్థాల నుంచి సంపద"విధానం. ఈ కార్యక్రమం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు గ్రామాల్లో పరిశుభ్రతను పెంపొందించడం, ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా మార్చడం ప్రధాన లక్ష్యాలు. స్వచ్ఛ రథం యొక్క ముఖ్య అంశాలు: ప్రజలు తమ ఇంటి వద్ద ఉన్న పొడి చెత్తను ఇచ్చి, నిత్యావసరాలు (వస్తువులు) పొందుతారు. ప్రతి మండలానికి ఒక రథం: ప్రతి మండలానికి ఒక ప్రత్యేక వాహనాన్ని (రథం) ఏర్పాటు చేసి, వారానికి ఒకసారి గ్రామాలను సందర్శిస్తారు. వ్యర్థాల నిర్వహణ: సేకరించిన ప్లాస్టిక్, ఇనుము, కాగితం వంటి వ్యర్థాలను రీసైక్లింగ్ చేసి సంపదగా మారుస్తారు. ఈ కార్యక్రమాన్ని గత కొన్ని నెలల క్రితం గుంటూరు జిల్లా వెంగళాయపాలెం నుండి పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభించారు,మరియు శీరాష్ట్రవ్యాప్తంగా అమలు చేయడం ద్వారా ప్లాస్టిక్ రహిత గ్రామాలు, రోడ్లపై చెత్త లేని ఆంధ్రప్రదేశ్ను నిర్మించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు ఉపముఖ్యమంత్రి, పంచాయతీ రాజ్ శాఖ మాత్యులు శ్రీ పవన్ కళ్యాణ్ లక్ష్యంగా పెట్టుకున్నారు అని ప్రజలలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బివిఎన్ రాజు, (ఐటీడీపి గడివేముల మండలం అధ్యక్షులు) పాల్గొని గ్రామ ప్రజలందరు పంచాయతీ రాజ్ శాఖ వారు అమలు చేస్తున్న ఈ వినూత్న కార్యక్రమాన్ని వినియోగించుకొని ప్లాస్టిక్, ఇనుము, కాగితం, అట్టలు వంటి పాత వస్తువులను మార్చుకుని ప్రయోజనం పొంది అలాగే గ్రామాన్ని స్వచ్ఛ గ్రామంగా మార్చుకోవాలని అన్నారు.

## టౌన్ హాల్లో మహిళా దినోత్సవ వేడుకలు



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మార్చి 8వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు నంద్యాల పట్టణంలోని మునిసిపల్ టౌన్ హాల్లో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ వెంకటదాస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మహిళల హక్కులు, సమానత్వం, సాధికారతకు ప్రాధాన్యత కల్పించే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సంవత్సరం మహిళా దినోత్సవానికి “మహిళల హక్కులు న్యాయం కార్యాచరణ” అనే అంశాన్ని ప్రధానంగా తీసుకుని కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ వేడుకలకు జిల్లా యంత్రాంగం, మహిళా సంఘాల ప్రతినిధులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, వివిధ రంగాలకు చెందిన మహిళలు హాజరుకానున్నారని తెలిపారు. మహిళల అభివృద్ధి, సాధికారత, సమాజంలో వారి పాత్రపై అవగాహన కల్పించే కార్యక్రమాలు కూడా నిర్వహించనున్నట్లు వివరించారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మెప్మా పీడీ వెంకటదాస్, డీఆర్డీఏ శ్రీధర్ రెడ్డి, ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ లీలావతి కోరారు.

## కేసముద్రం ప్రాథమిక పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



కేసముద్రం, మార్చి 07

కేసముద్రం విలేజ్ ప్రాథమిక పాఠశాలలో శనివారం స్వయం పరిపాలన దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు పాఠశాల నిర్వహణ బాధ్యతలు స్వీకరించి మండల విద్యాధికారిగా, ప్రధానోపాధ్యాయులుగా, ఉపాధ్యాయులుగా, ఇతర బాధ్యతలను చేపట్టి ఒకరోజు పాఠశాల కార్యకలాపాలను నిర్వహించారు. డిఈఓగా బానోతు సూర్య తేజ, ఎంఈఓగా గట్ల మనీషా, ప్రధానోపాధ్యాయులుగా గుండెబోయిన సుస్మిత, ఉపాధ్యాయులుగా లకావత్ ఇందు, గుండెల బిందు, బట్టి దివ్య, భూక్య ధీరజ్, నిమ్మల శ్రీవేణి, మహమ్మద్ రెహనా, మహమ్మద్ రియాజ్, లకావత్ చరణ్, అటెండర్ గా కోడి రాకేష్ విధులు నిర్వర్తించారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని తరగతులు బోధించడం, అసెంబ్లీ నిర్వహించడం పాఠశాల వ్యవహారాలను సమర్థవంతంగా నిర్వహించడం ద్వారా తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కుర్నా హరినాథ్ మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో మంచి నాయకులుగా ఎదగడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గుండు సురేందర్, వీసం నర్సయ్య, వెలమాల భాస్కర్, అప్పాల నాగరాజు విద్యార్థులను ప్రోత్సహిస్తూ వారికి మార్గదర్శనం చేశారు.

## శ్రద్ధ కాలేజీలో ఘనంగా మహిళా దినోత్సవం వేడుకలు



కీసర :(పల్లె వెలుగు దినపత్రిక).



మార్చి 7. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కీసరలో ఉన్న శ్రద్ధ కళాశాలలో శనివారం ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు. ఈ వేడుకలకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆర్యవైశ్య మహాసభ, కీసర మాజీ ఉపసర్పంచ్, మాజీ ఎంపీటీసీ వేదితే రమేష్ గుప్తా దంపతులు, మాజీ సర్పంచ్ మాధురి వెంకటేష్ ముదిరాజ్ లో పాల్గొని కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి మహిళలకు, లెక్చరర్లకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ముందుండాలని దీంతో సమాజం అభివృద్ధి చెందుతుందని వారు కొనియాడారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెంది సమాజంలో ఒక ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరారు.

## బ్రహ్మోత్సవాలలో మూడవ శనివారం పూజలు





కేసముద్రం, మార్చి 07

కేసముద్రం మండలం లోని తాళ్లపూసపల్లి గ్రామం లోని స్వయంభూ శ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయంలో కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా మూడవ శనివారం లక్ష పుష్పాలతో సహస్ర నమార్చన పూజలు నిర్వహించారు. ఆలయ పూజారులు గంప లక్ష్మణాచార్యులు, గంప శ్రావణ్ కుమారాచార్యులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం స్వామీ వారికి తెలుగు నామ సంవత్సరం ఉగాదికి ముందు నాలుగు శనివారాలు బ్రహ్మోత్సవాలలో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని తెలిపారు. గ్రామం నుండే కాకుండా మండలం చుట్టూ ప్రక్కల గ్రామాల నుంచి ప్రజలు తండోపతండాలుగా తరలి వచ్చి పూజలు నిర్వహిస్తారాన్నారు. గతంలో ఇక్కడ స్వామి వారి దేవాలయం చుట్టూ ఎడ్ల బండ్లు కూడ తిరిగేవని, నాలుగు వారాలు పండుగ వాతావరణం ఉండేదని, కోరిన కోర్కెలు తీర్చే దేవుడిగా ప్రజలు కొలుస్తారన్నారు. ప్రస్తుతం అలాంటి పరిస్థితులు లేవని, పాలకులు దేవాలయానికి పూర్వ వైభవం తీసుకురావడానికి కృషి చేయాలని కోరారు.

## కేసముద్రంలో ఎరువుల దుకాణాలు, పంటలను సందర్శించిన వ్యవసాయాధికారులు





కేసముద్రం, మార్చి 07

:కేసముద్రం మండలం లోని పలు ఎరువుల దుకాణాలను మహబూబాబాద్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు అజ్మీర శ్రీనివాసరావు, కేసముద్రం మండల వ్యవసాయ అధికారి బి.వెంకన్న తో కలిసి శనివారం తనిఖీ చేసి ప్రతి డీలరు రైతులకు యూరియాను విధిగా బుకింగ్ యాప్ ద్వారా మాత్రమే సరఫరా చేయాలని తెలిపారు. ప్రతిరోజు స్టాక్ రిజిస్టర్ బ్యాలెన్స్, పిఓఎస్ బ్యాలెన్స్, గోదాం బాలన్స్ సమానంగా ఉండేటట్లు చూసుకోవాలని ఆదేశించారు. అనంతరం కేసముద్రం మండలం లోని తౌర్యతండ గ్రామ శివారులో వరి పంట క్షేత్రాలను గ్రామ రైతులతో కలిసి సందర్శించారు. ప్రస్తుతం వరిలో అగ్గి తెగులు, పాము పొడ తెగులు, మోగి పురుగు, జింక్ లోపాలను గమనించి, అగ్గి తెగులు నివారణకు ట్రైసైక్లోజోల్ అనే మందు ఒక లీటర్ నీటికి 0.6 గ్రాములు కలిపి పిచికారి చేయాలని, పొడ తెగులు నివారణకు ప్రొపికొనోజోల్ అనే మందు ఒక లీటర్ నీటికి 1 మిల్లీమీటర్, మొగి పురుగు నివారణకు కాట్రాఫ్ హైడ్రోక్లోరైడ్ అనే పురుగు మందు లీటర్ నీటికి రెండు గ్రాములు కలిపి పిచికారి చేయాలని, సూక్ష్మధాతు జింకు లోపాన్ని నివారించడానికి చీలేటెడ్ జింకు ఒక గ్రాము లేదా రెండు గ్రాములు



ముడి జింకు కలిపి పిచికారి చేసి పైన తెలిపిన తెగుళ్లు, పురుగులను నివారించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి బి.వెంకన్న, రైతులు ముడావత్ బుజ్జి శంకర్, రాజ్ కుమార్, రవీందర్ పాల్గొన్నారు.

## చొప్పరి వెంకటయ్య మరణం పార్టీకి తీరని లోటు




సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి

కేసముద్రం, మార్చి 07

భారత కమ్యూనిస్టు పార్టీ కేసముద్రం మండలం కోరుకొండపల్లి గ్రామ సిపిఐ సీనియర్ నాయకుడు చొప్పరి వెంకటయ్య ఇటీవల హఠాన్మరణం చెందగా శనివారం సంస్మరణ సభ పూజారి రవి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి మాట్లాడుతూ వెంకటయ్య మరణం పార్టీకి తీరని లోటన్నారు. గత 50 ఏళ్లుగా కేసముద్రం మండలంలో పార్టీకి వెన్నుదన్నుగా ఉంటూ భూస్వామ్య వ్యతిరేక విధానాలపై పోరాడిన గొప్ప వ్యక్తి వెంకటయ్య అన్నారు. ఈ ప్రాంతంలో భూ పోరాటాలు, తెలంగాణ ఉద్యమంతో పాటు అనేక ఉద్యమాలలో చెరగని ముద్ర వెంకటయ్య వేశారన్నారు. ఆయన మరణం పార్టీకి తీరనిలోటని, ఆయన ఆశయ సాధనకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి



మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి.అజయ్ సారధి రెడ్డి, పంజాల రమేష్, వెంకటయ్య కుమారుడు సిపిఐ మండల కార్యదర్శి చొప్పరి శేఖర్, పూజారి రవి, భూలోక రెడ్డి, కముటం ఉపేందర్, మంద భాస్కర్, వీరస్వామి, చొప్పరి మల్లయ్య, మడత నారాయణ, భూక్య శ్రీను, సాయి, బండి వాసు, పెరుగు కుమార్, పాండురంగాచారి, వరిపల్లి వెంకన్న, చింతకుంట్ల వెంకన్న, తండ సందీప్, కేదాసు రమేష్, వీరవెల్లి రవి, వెలుగు శ్రావణ్, అశోక్, లింగ్యానాయక్, తండ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# నేడే ప్రపంచ వ్యాప్తంగా అంతర్జాతీయ మహిళ దినోత్సవం





వి యం పి ఫౌండేషన్ చైర్మన్ డా. భాస్కర్ పవార్

అంతర్జాతీయ మహిళా దినోత్సవం ప్రతి సంవత్సరం మార్చి 8న ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటున్నారు. ఈరోజు మహిళల హక్కులు సాధించుకున్న విజయాలు, సమాజ అభివృద్ధిలో వారి పాత్రను గుర్తుచేసే రోజు. అంతర్జాతీయ మహిళ దినోత్సవం కార్మిక ఉద్యమం నుంచి పుట్టుకొచ్చింది. తక్కువ పని గంటలు, మెరుగైన జీతము, ఓటు వేసే హక్కు కోసం న్యూయార్క్ సిటీలో 1500 మంది మహిళలు ప్రదర్శన చేశారు. మహిళల డిమాండ్‌లను దృష్టిలో పెట్టుకొని అమెరికాలో సోషలిస్టు పార్టీ 1909వ సంవత్సరంలో జాతీయ మహిళా దినోత్సవంగా ప్రకటించింది. దీంతో తొలిసారిగా 1911 లో ఆస్ట్రియా, డెన్మార్క్, జర్మనీ, స్విజర్లాండ్ లాంటి దేశాలలో నిర్వహించారు. ఐక్యరాజ్యసమితి 1975లో దీనిని అధికారికంగా గుర్తించింది.1917 యుద్ధ సమయంలో రష్యా మహిళలు ఆహారం, శాంతి డిమాండ్ చేస్తూ సమ్మెకు దిగారు, పరిస్థితి చేయి దాటిపోవడంతో మరియు అటు ప్రజలు, ఇటు సైన్యం నుండి మద్దతు కోల్పోవడంతో మార్చి 15, 1917న జార్ చక్రవర్తి నికోలస్ ×× తన సింహాసనాన్ని వదులుకోవాల్సి వచ్చింది (అబ్దికేషన్). దీనితో రష్యాలో శతాబ్దాల కాలంగా కొనసాగుతున్న రోమనోవ్ వంశ పాలన అంతరమైపోయింది. అప్పుడు తాత్కాలికంగా ఏర్పాటైన ప్రభుత్వం మహిళలకు ఓటు వేసే హక్కును మంజూరు చేసింది. మహిళలు సమ్మెకు దిగిన రోజు జూలీయాన్ క్యాలండర్(అప్పట్లో రష్యా జూలీయాన్ క్యాలండర్ ను అనుసరించేవారు) ఫిబ్రవరి 23. కానీ గ్రేగొరియన్ క్యాలండర్ ప్రకారం మార్చి 8వ తేదీ. అందుకే ప్రపంచవ్యాప్తంగా అంతర్జాతీయ మహిళ దినోత్సవం ను జరుపుకుంటున్నారు. నేడు అంతర్జాతీయంగా వ్యాపారం, విమానయానం, రాజకీయాలు మరియు సమాచార మార్పిడి అంతా ఈ క్యాలండర్ ఆధారంగానే జరుగుతుంది. భారతదేశంలో అధికారికంగా 'శక క్యాలండర్' ఉన్నప్పటికీ, దైనందిన జీవితంలో మనం గ్రేగొరియన్ క్యాలండర్‌నే ఉపయోగిస్తున్నాము. (జూలియన్ క్యాలండర్ నుండి గ్రేగొరియన్ క్యాలెండర్‌కు మారే క్రమంలో 1582 అక్టోబర్ నెలలో 10 రోజులను తొలగించారు. అంటే ఆ ఏడాది అక్టోబర్ 4 తర్వాత నేరుగా అక్టోబర్ 15 వచ్చింది). ఈ రోజు మహిళలు అన్ని రంగాలలో తమ ప్రతిభను నిరూపించుకున్నారు కుటుంబాన్ని నిర్వహణ నుండి అంతరిక్ష పరిశోధన వరకు వారు తమ దౌత్యాన్ని ప్రదర్శించారు. కళా సాహిత్యం రాజకీయాలు వైద్యం వృత్తి వ్యాపారం అంటే అన్ని రంగాలలో మహిళల సమర్పణ గొప్పది. ప్రపంచవ్యాప్తంగా మొదలైన మహిళా దినోత్సవ సంబరాలు వెనుక ఒక మహిళా పట్టుదల కృషి ఉంది.ఆమె "కార్ల జెట్కిన్" మహిళల హక్కుల కోసం పోరాడిన కార్ల ఆలోచనకు ప్రతిఫలం నేడు జరుపుకుంటున్న మహిళా దినోత్సవం. కార్ల జెట్కిన్ "కోపెన్ హెగెన్" సిటీలో 1910లో జరిగిన "ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆఫ్ వర్కింగ్ ఉమెన్స్" లో ఇంటర్నేషనల్ ఉమెన్స్ డే కోసం ప్రతిపాదన పెట్టారు. స్త్రీ లేకపోతే జననం లేదు. స్త్రీ లేక పోతే గమనం లేదు. స్త్రీ లేకపోతే సృష్టిలో జీవం లేదు. స్త్రీ లేకపోతే సృష్టే లేదు. స్త్రీ కేవలం ఒక వ్యక్తి కాదు, ఆమె ఒక వ్యవస్థ. సృష్టికి ఆది, అంతం మరియు ఆధారం కూడా ఆమె. అందుకే "యత్ర నార్యస్తు పూజ్యంతే రమంతే తత్ర దేవతాః" (ఎక్కడైతే స్త్రీలు పూజింపబడతారో, అక్కడ దేవతలు కొలువై ఉంటారు) అని పెద్దలు చెబుతుంటారు. భారతదేశంలో పురాతన కాలం నుండి ఇప్పటివరకు మహిళల స్థానం ఎన్నో మార్పులను ఎదుర్కొంది. "ఒక పురుషుడికి విద్య నేర్పిస్తే అది ఆ వ్యక్తికి మాత్రమే పరిమితం, కానీ ఒక స్త్రీకి విద్య నేర్పిస్తే ఆ కుటుంబం మొత్తానికి వెలుగు" ఇస్తుంది ఇది స్త్రీ యొక్క శక్తి. ఇప్పటికీ లింగ వివక్ష , అసమాన వేతనాలు, హింస, విద్యా లోపం,భద్రత మరియు హింస,మూఢనమ్మకాలు మరియు సామాజిక కట్టుబాట్లు వంటి సమస్యలు మహిళలను ఎదుర్కొంటున్నాయి.మహిళల అభివృద్ధికి అతిపెద్ద అడ్డంకి భద్రత లేకపోవడం.పని ప్రదేశాల్లో వేధింపులు,గృహ హింస బయటకు వెళ్లినప్పుడు రక్షణ లేదనే భయం వారి కలలకు ఆటంకంగా మారుతోంది.వీటిని అధిగమించడానికి సరైన విద్యా, చట్టాల అమలు సామాజిక అవగాహన పెంపుదల ఆర్థిక స్వతంత్రాన్ని కల్పించడం అవసరం. మహిళలకు గౌరవం స్వేచ్ఛ స్వయం నిర్ణయాధికారం. కొన్ని సమాజాల్లో "మహిళలు ఇంటికే పరిమితం కావాలి" లేదా "నిర్ణయాలు తీసుకునే అధికారం పురుషులకే ఉండాలి" అనే పాతకాలపు ఆలోచనలు ఇంకా ఉన్నాయి. ఇవి మహిళల ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీస్తాయి. "దేశమంటే మట్టికాదోయ్ దేశమంటే మనుషులోయ్" అని గురజాడ అప్పారావు చెప్పారు మనుషులంటే పురుషులు మాత్రమే కాదు మహిళలు కూడా. ప్రతి మహిళకి కల ఉంటుంది. భారతదేశం గర్వించ దగ్గ గొప్ప వ్యోమగామి కల్పన చావ్లా.అంతరిక్షంలోకి వెళ్లిన మొదటి భారతీయ సంతతి మహిళగా ఆమె చరిత్ర సృష్టించారు. కల్పన చావ్లా ఎప్పుడూ ఒక మాట అనేవారు. "కలల నుండి విజయానికి దారితీసే మార్గం ఒకటి ఉంది. దాన్ని కనుగొనే ధైర్యం, ఆ మార్గంలో నడిచే పట్టుదల మీకు ఉండాలి." సావిత్రిబాయి పూలే (18311897) భారతదేశపు మొదటి మహిళా ఉపాధ్యాయురాలు మరియు ఆధునిక విద్యావేత్త, గొప్ప సమాజ సంస్కర్త. ఆమె చేసిన పోరాటం నేటికీ ఎంతోమందికి స్ఫూర్తిదాయకం.ఆమె మాటల్లో "చదువుకోకపోవడం వల్ల తెలివి పోతుంది, తెలివి లేకపోతే నీతి తప్పుతుంది, నీతి లేకపోతే అభివృద్ధి ఆగిపోతుంది..." అని ఆమె బలంగా నమ్మారు. పూణేలోని 'భిడే వాడా'లో 1848వ సంవత్సరంలో బాలికల కోసం భారతదేశపు మొదటి పాఠశాలను తన భర్తతో కలిసి ప్రారంభించారు. తెలంగాణ గర్వించదగ్గ బిడ్డ, ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన పర్వతారోహకురాలు "మాలవత్ పూర్ణ" అతి పిన్న వయసులో మే 25, 2014న కేవలం 13 ఏళ్ల 11 నెలల వయసులోనే ప్రపంచంలోనే అతి ఎత్తైన శిఖరమైన మౌంట్ ఎవరెస్ట్ను అధిరోహించింది. ఈ ఘనత సాధించిన ప్రపంచంలోనే అత్యంత పిన్న వయస్కురాలిగా రికార్డు సృష్టించింది. ఇలా ఎందరో ఉన్నారు.సమానత్వం, స్వాతంత్ర్యం, అవకాశాల్లో సమానత్వం అనే అంశాలపై చర్చ జరుగుతుంది. సాధారణ నుండి మహిళల ఆర్థిక రాజకీయ సామాజిక సాధనల ఉత్సాహంగా ఉంటుంది. రాజరాణులు, వీర మహిళలు, స్వాతంత్ర సమరయోధులు వంటి అనేక మంది గొప్ప వ్యక్తులు భారతదేశ అభివృద్ధికి ఎంతో సహకారం అందించారు. **స్త్రీల హక్కుల చట్టాలు :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ మహిళల హక్కుల కోసం పార్లమెంటులో 1951 సెప్టెంబర్ 27వ తేదీన హిందూ కోడ్ బిల్లును ప్రవేశపెట్టడం జరిగింది. తర్వాతి కాలంలో ఈ బిల్లులోని అంశాలను వేర్వేరు చట్టాలుగా విడదీసి ఆమోదించారు.1961లో భారత ప్రభుత్వం ప్రవేశపెట్టిన "వరకట్న నిషేధ చట్టం" (1961) సమాజంలో వేళ్లూనుకున్న వరకట్న దురాచారాన్ని అరికట్టడానికి రూపొందించబడింది. ఈ చట్టం ప్రకారం వరకట్నం తీసుకోవడం, ఇవ్వడం లేదా అడగడం తీవ్రమైన నేరం.మహిళలకు తమ సొంత ఇంట్లో లేదా అత్తవారింట్లో ఎదురయ్యే వేధింపుల నుండి రక్షణ కల్పించే అత్యంత శక్తివంతమైన చట్టం "గృహ హింస నుండి మహిళల రక్షణ చట్టం 2005" 2005). 2012లో ఢిల్లీలో జరిగిన సామూహిక అత్యాచార ఘటన తర్వాత, మహిళలపై జరిగే క్రూరమైన నేరాలను అరికట్టడానికి భారత ప్రభుత్వం నిర్భయ చట్టం 2013) తీసుకువచ్చింది. 2018 వ సంవత్సరములో తెలంగాణ రాష్ట్రంలో నూతన పంచాయతీరాజ్ చట్టం ప్రకారం 50% సీట్లు స్థానిక సంస్థలలో మహిళలకు కేటాయించారు. దిశ చట్టం 2019) మహిళలు మరియు పిల్లలపై జరిగే క్రూరమైన లైంగిక నేరాలకు సంబంధించి అత్యంత వేగవంతమైన న్యాయం అందించడమే లక్ష్యంగా రూపొందించబడింది. 2019లో హైదరాబాద్‌లో జరిగిన 'దిశ' ఘటన తర్వాత, నేరస్తుల్లో వణుకు పుట్టించేలా కఠినమైన శిక్షలు ఉండాలని ఈ బిల్లును రూపొందించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాలు 2022 మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళా ఉద్యోగులకు ప్రత్యేక సెలవు ప్రకటించింది. కేంద్ర సాంస్కృతిక శాఖ మహిళలకు భారత పురావస్తు విభాగం పరిధిలో ఉండే అన్ని ప్రాచీన కట్టడాలు ఈ రోజున ఉచితంగా సందర్శించే అవకాశాన్ని కల్పిస్తోంది. అమెరికాలో అప్పటి అధ్యక్షుడు బరాక్ ఒబామా 2011 మార్చిని "మహిళల చారిత్రక మాసం"గా ప్రకటించారు. భారత రాజ్యాంగం మహిళలకు సమానత్వ హక్కును ఇచ్చినప్పటికీను ఇంకా చాలా ప్రాంతాలలో వివక్ష కొనసాగుతుంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు సంక్షేమం కోసం చాలా సంక్షేమ పథకాలు ప్రారంభించడం జరిగింది.ప్రజాస్వామ్య వ్యవస్థలో మహిళా సాధికారతకు ఆటంకం కలిగిస్తున్న ఈ "నకిలీ ప్రజాప్రతినిధుల" సంస్కృతి తీవ్రమైన చర్చనీయాంశం. రాజ్యాంగం మహిళలకు కల్పించిన రిజర్వేషన్ల ఫలాలను వారు స్వయంగా అనుభవించకుండా, వారి తరపున పురుషులు (భర్త, కొడుకు లేదా బంధువులు) పాలన సాగించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికే విరుద్ధం. కఠినమైన ప్రభుత్వ ఉత్తర్వులు. ప్రభుత్వ కార్యాలయాల్లో లేదా అధికారిక సమావేశాల్లో ఎన్నికైన మహిళా ప్రతినిధి కాకుండా ఇతరులు హాజరుకావడం చట్టరీత్యా నేరం. అధికారిక నిషేధం: రాష్ట్ర ప్రభుత్వాలు జీవోలు జారీ చేసి, మహిళా ప్రతినిధుల స్థానంలో వారి కుటుంబ సభ్యులు కార్యాలయాలకు రాకుండా కఠిన నిబంధనలు అమలు చేయాలి. అధికారుల బాధ్యత: కలెక్టర్లు, ఆర్డీవోలు, ఎంపీడీవోలు తమ పరిధిలోని సమావేశాలకు కేవలం ఎన్నికైన ప్రతినిధులను మాత్రమే అనుమతించాలి. ప్రోటోకాల్ ఉల్లంఘించే వారిని సమావేశం నుండి బయటకు పంపే అధికారం అధికారులకు ఉండాలి. **శిక్షార్హమైన చర్యలు:** సస్పెన్షన్: ఒక ప్రతినిధి వరుసగా తన బాధ్యతలను ఇతరులకు అప్పగిస్తున్నట్లు రుజువైతే, వారిని ఆ పదవి నుండి డిస్క్వాలిఫై (అనర్హత) చేసేలా చట్ట సవరణలు రావాలి. ఫోర్జరీ అకృత్యాలు: మహిళా ప్రతినిధి సంతకాన్ని భర్త లేదా ఇతరులు ఫోర్జరీ చేస్తే, అది క్రిమినల్ నేరంగా పరిగణించి కేసులు నమోదు చేయాలి. అవగాహన మరియు శిక్షణ చాలా సందర్భాల్లో మహిళా ప్రతినిధులకు పరిపాలనా నియమాలు తెలియకపోవడం వల్ల వారు పురుషులపై ఆధారపడుతున్నారు. నైపుణ్య అభివృద్ధి: ఎన్నికైన వెంటనే మహిళా ప్రజాప్రతినిధులకు బడ్జెట్, నిధుల వినియోగం, చట్టాలపై ప్రత్యేక శిక్షణ ఇవ్వాలి. ఆత్మవిశ్వాసం పెంపొందించడం: వారు సొంతంగా నిర్ణయాలు తీసుకునేలా ప్రోత్సహించే వేదికలను ఏర్పాటు చేయాలి. ప్రజలు కూడా "చూసి చూడనట్లు" వెళ్లడం వల్ల ఈ వ్యవస్థ మరింత బలపడుతోంది. మహిళా రిజర్వేషన్ల ఉద్దేశ్యం కేవలం చట్టసభల్లో సీట్లు నింపడం కాదు, నిర్ణయాధికారంలో మహిళల భాగస్వామ్యం ఉండటం. ఈ "ప్రోక్సీ" సంస్కృతిని అరికట్టకపోతే మహిళా సాధికారత అనేది కేవలం కాగితాలకే పరిమితమవుతుంది.

# కొత్త కాలనీలో ఆపరేషన్ వజ్రప్రహార్ నిర్వహిస్తున్న డిఎస్పి

**డ్రగ్స్ నిర్మూలనకు ఆపరేషన్ వజ్రప్రహార్**

**రావులపాలెం**

మండల కేంద్రం కొత్త కాలనీలో శనివారం వేకువ జామున టౌన్ సిఐ ఎం.శేఖర్‌బాబు ఆధ్వర్యంలో ఆపరేషన్ వజ్రప్రహార్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో డిఎస్పి మురళీమోహన్ పాల్గొన్నారు. మాదకద్రవ్యాలు వినియోగం జరుగుతున్న అనుమాన ప్రాంతాలు, అద్దె ఇళ్లు చిన్న లాడ్జీలు, ఖాళీ భవనాలు, బస్టాం డ్‌లు, అనుమానిత ప్రాంతాలు తనిఖీలు నిర్వహించారు. ఈసందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ రాష్ట్రంలో మాదక ద్రవ్యాలు నియంత్రణకు ఉన్నతాధికారులు ఆదేశాలు తో చేపట్టిన ఆపరేషన్ వజ్రప్రహార్ వలన అసాంఘిక కార్యక లాపాలు, మాదకద్రవ్యాలు వంటి కార్యాలు నియంత్రణకు దోహదపడతాయన్నారు. తమ పరిసర ప్రాంతాల్లో గంజాయి, ఇతర మాదకద్రవ్యాలు సంబంధించిన సమా చారం ఉన్నట్లయితే వెంటనే ఎపి ఈగల్ టోల్ ఫ్రీ నెంబరు 1972 సమాచారం అందించాలన్నారు. ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా



ఉంచుతామని అన్నారు.

# సౌభాగ్య పౌడర్ తాగి వ్యక్తి మృతి

**మహానంది, పల్లె వెలుగు**



మహానంది మండలం గాజులపల్లె గ్రామ సమీపంలోని బుచ్చమ్మ తోపు వద్ద సౌభాగ్య పౌడర్ తాగి వ్యక్తి మృతి చెందినట్లు మహానంది ఎస్ఐఎన్ రామ్మోహన్ రెడ్డి తెలిపారు. శనివారం ఆయన వివరాల మేరకు.. రుద్రవరం మండలం ఎల్లావత్తులకి చెందిన చాకలి నాగరాజు (25)మతిస్థిమితం సరిగ్గా లేక సౌభాగ్య పౌడర్ తాగినట్లు తెలిపారు. చికిత్స నిమిత్తం నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, పరిస్థితి విషమించడంతో కర్నూలు ఆసుపత్రికి తరలించారన్నారు. అక్కడ చికిత్స పొందుతూ కోలుకోలేక మృతి చెందారని తెలిపారు. తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టామన్నారు.

# గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో మచ్చల జింక మృతి



ఆహారం కోసం జనావాసాల వైపు వస్తూ గుర్తు తెలియని వాహనం రూపంలో వచ్చిన మృత్యువుకు అడవి జంతువు బలైంది. ఈ విషాదకర ఘటన శనివారం నెల్లూరు జిల్లా కోవూరు మండలంలోని పోతిరెడ్డిపాలెం సమీపంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన కథనం ప్రకారం.. గంగవరం కాలువ బాంబే హైవే సమీపంలో మచ్చల జింక రోడ్డు దాటుతుండగా గుర్తుతెలియని కారు బలంగా ఢకొఏట్టింది. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలైన జింక అక్కడికక్కడే ప్రాణాలు విడిచింది. రక్తపు మడుగులో పడి ఉన్న జింకను గమనించిన స్థానికులు వెంటనే అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. వారు ఘటనాస్థలానికి చేరుకుని మూగజీవి మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు.

# నూతన గృహప్రవేశం కార్యక్రమానికి టీటీడీ పాలక మండలి మాజీ సభ్యులు వై, సీతారామిరెడ్డి



**మంత్రాలయం పల్లె వెలుగు మార్చి 7**



కర్నూలు జిల్లా మంత్రాలయంలోని జగనన్న కాలనీల్లో ఈరయ్య శెట్టి నూతనంగా నిర్మించిన గృహ ప్రవేశం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు /వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కమిటీ సభ్యులు /పత్తికొండ అసెంబ్లీ పరిశీలకులు వై. సీతారామిరెడ్డి ,వైఎస్సార్సీపీ మండల ఇన్ చార్జ్ సి. వి. విశ్వనాథ్ రెడ్డి సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య , ఉప సర్పంచ్ హోటల్ పరమేష్ స్వామి నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# కర్నూలు నగరపాలక సంస్థ మేనేజర్‌కు అభినందనలు

**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**



కర్నూలు నగరపాలక సంస్థ మేనేజర్‌గా బాధ్యతలు స్వీకరించి పదేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా మేనేజర్ యన్.చిన్నరాముడుకు శనివారం సిబ్బంది అభినందనలు తెలిపారు.కర్నూలు నగరపాలక సంస్థ చరిత్రలో మేనేజర్‌గా పదేళ్లపాటు నిరంతరంగా విధులు నిర్వహించిన వ్యక్తిగా చిన్నరాముడు ప్రత్యేక గుర్తింపు పొందారని పేర్కొన్నారు. అంకితభావం, నిజాయతీ, చిత్తశుద్ధితో తన బాధ్యతలను నిర్వర్తిస్తూ కార్యాలయ నిర్వహణలో సమర్థతను చాటుకుంటున్నారని సిబ్బంది కొనియాడారు.

## క్షేత్రస్థాయి పర్యటనల్లో నిర్లక్ష్యం గుర్తిస్తే చర్యలు

**డ్రైనేజీ కాలువల్లో తాగునీటి పైపులైన్ల మార్పు చేయాలి**

**వీలైనంత త్వరగా సర్వే చేసి ప్రతిపాదనలు రూపొందించాలి**

**కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్**

**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**



క్షేత్రస్థాయి పర్యటనల్లో ఎక్కడైనా నిర్లక్ష్యం గుర్తిస్తే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ హెచ్చరించారు. శనివారం టెలికాన్ఫరెన్స్ ద్వారా ఇంజినీరింగ్ అధికారులు, అమినిటీస్ కార్యదర్శులతో సమావేశం నిర్వహించి, డ్రైనేజీ కాలువల్లో తాగునీటి పైప్‌లైన్ల మార్పు ప్రక్రియపై సమీక్షించారు. తాగునీటి సరఫరాకు సంబంధించిన డీఈలు, ఏఈలు పూర్తి బాధ్యతతో పర్యవేక్షణ తీసుకోవాలని, మరింత జాప్యం జరిగితే చర్యలు తప్పవని స్పష్టం చేశారు. వీలైనంత త్వరగా సర్వే నిర్వహించి అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. నగరంలో అతిసారం వంటి వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని సూచించారు.తాగునీటి పైప్‌లైన్లు డ్రైనేజీ కాలువల్లో ఉండటం వల్ల ప్రజారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని, వాటి మార్పు ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. సమస్యలు ఉన్న ప్రాంతాలను గుర్తించి తక్షణ చర్యలు తీసుకోవాలని తెలిపారు.అలాగే, ప్రజలు సైతం డ్రైనేజీ కాలువల్లో కనెక్షన్ పైప్‌లైన్లు ఉంటే, అవసరమైన సామాగ్రి అందిస్తే మున్సిపల్ సిబ్బంది ఉచితంగా పైపులను మారుస్తారన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఈ రమణమూర్తి, ఎంఈలు మనోహర్ రెడ్డి, గిరిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ధర్మాన్ని ఆచరించడమంటే దైవాన్ని ఆశ్రయించినట్లే

**డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తితిదే**





**పగిడ్యాల. మార్చి 07 (పల్లె వెలుగు):**

ధర్మాన్ని ఆచరించడమంటే దైవాన్ని ఆశ్రయించినట్లేనని, ధర్మము దైవము వేరుకాదని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లాశాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుపతి తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో పగిడ్యాల మండలం, పాతముచ్చుమర్రిలోని శ్రీ శాంభవీ సహిత సంగమేశ్వరస్వామి దేవస్థానం నందు గత నాలుగు రోజులుగా జరుగుతున్న ధార్మిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాల ముగింపు సందర్భంగా గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు భక్తుల నుద్దేశించి ప్రవచించారు. భగవద్గీత ప్రచారకులు వి. నాగేశ్వర రెడ్డి చేసిన ధార్మిక ప్రవచనాలు, స్థానిక భజన మండలిచే భజన కార్యక్రమాలు భక్తులను అలరించాయి. ఈ కార్యక్రమాంలో గ్రామపెద్దలు కాటం వెంకటరామి రెడ్డి, కాటం సుదర్శనమ్మ, అశోక్ బాబు, తలారి నాగన్న, భార్గవ్, గొల్ల నాగభూషణం, కె. బాలనారాయణ,కె. సుబ్బారావు, పి. పరమేశ్వర రెడ్డి,బి. నరేంద్రారెడ్డి, సంగెం శ్రీరాములు, హుసేనమ్మ, బి. సత్యమ్మ, కమ్మరి ప్రమీలమ్మ, పూజారి లక్ష్మయ్యాచారి, అచ్చన్న, అంబటి శివ శంకరరెడ్డితో భజన మండలి సభ్యులతోపాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## నాగమళ్లకుంట గ్రామంలో నూతన పైప్ లైన్ ఏర్పాటును పరిశీలించిన ఎంపీపీ బుగ్గన నాగభూషణంరెడ్డి

**బేతంచెర్ల పల్లె వెలుగు ప్రతినిధి (మార్చి 7 ):-**





బేతంచెర్ల మండలంలోని నాగమల్లకుంట గ్రామంలో సుమారు 25 సంవత్సరాల క్రితం వేసిన పైప్ లైన్ దెబ్బతిని తరచూ మరమ్మత్తులకు గురవుతూ తాగునీటి సమస్య వస్తుండడంతో రెండు లక్షల రూపాయల మండల నిధులతో నూతనంగా పైప్ లైన్ ఏర్పాటు చేసారు తద్వారా రానున్న రోజుల్లో నీటిసమస్య రాకుండా పరిష్కారం జరిగిందని ఎంపీపీ బుగ్గన నాగభూషణంరెడ్డి తెలిపారు. అలాగే గత గురువారం గ్రామానికి చేరిన గోరుకల్లు నీటిని నూతన ఓవర్ హెడ్ ట్యాంక్ ద్వారా సరఫరా చేయటం ద్వారా తాగునీటి సమస్య మరింత పరిష్కారం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రమీలమ్మ బొల్లవరం శ్రీనాథ్ రెడ్డి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అగ్రగామిగా ఇరాన్- ఇజ్రాయిల్‌లో మోడీ

**పల్లె వెలుగు**




అసందర్భ సందర్శన, అమానుష దురాక్రమణ..ప్రధానమంత్రి మోడీ ఇజ్రాయిల్ సందర్శన చాలా పొరబాటు ఆలోచన అనీ, ఎంచుకున్న సమయం కూడా ఏ మాత్రం సరైంది కాదనీ ఇప్పుడు సుస్పష్టమైపోయింది. కేవలం నైతిక సమస్య పరిధిని మించి భౌగోళిక రాజకీయాలు, జాతీయ వ్యూహంపై ప్రభావం చూపించింది. గాజాలో జాతి హత్యాకాండ రాక్షసత్వం కొనసాగుతూనే వుంది. తుడిచిపెట్టేందుకు ప్రారంభించిన పాలస్తీనా ప్రజానీకాన్ని, భూఖండాన్ని చుట్టుముట్టిన విధ్వంసం అవశేషాలు ఇంకా పూర్తిగా తొలగించబడనే లేదు. దానికి తోడు పశ్చిమ తీరంలో ఇజ్రాయిల్ నిర్మాణ సముదాయాల విస్తరణ వేగంగా సాగిపోతున్నది. ఇదంతా పాలస్తీనా సమస్యకు ఇరుదేశాల స్థాపనతో కూడిన పరిష్కారం జరగకుండా దెబ్బతీస్తున్నది. కాల్పుల విరమణ ఒప్పందంపై సంతకాలు జరిగినా హత్యాకాండ ఆందోళనకరమైన స్థాయిలో జరిగిపోతున్నదని ప్రపంచం గుర్తిస్తున్నది. ట్రంప్ ఏర్పాటు చేసిన శాంతి బోర్డుకు సాధారణ పరిస్థితి నెలకొల్పాలనే ఉద్దేశంగానీ ఆ శక్తిగానీ లేవు. అసలు దాని ఏర్పాటే ఐక్యరాజ్యసమితి వ్యవస్థ మూలాలను దెబ్బ తీసేందుకు ఉద్దేశించింది. డోనాల్డ్ ట్రంప్ చైర్మన్‌గా వుండటం ఒకటైతే–ఈ మొత్తం ప్రక్రియను ముందుకు తీసుకుపోవడానికి సారథ్యం ఇరాక్ దురాక్రమణ సమయంలో అత్యంత అసహ్యకర పాత్ర పోషించిన టోనీ బ్లెయిర్‌కు అప్పగించడం నైతికతనే సవాలు చేసింది. పశ్చిమాసియాలో భారత దేశ వ్యూహాత్మక ప్రయోజనాలకు కావలసినంత రక్షణ వుంది. గల్ఫ్‌లోని అనేక దేశాలతో, ఇరాన్‌తో భారతీయ నాగరిక పౌర సంబంధాలు చరిత్ర క్రమంలో నిక్షిప్తమై వున్నాయి. ఆధునిక కాలంలోనైతే ఈ ప్రాంతంలోని అనేక దేశాలలో భారతీయ వలస కార్మికులు భారీ సంఖ్యలో వుండటం ఇప్పటి విషయం. పశ్చిమాసియాలోని వారి నుంచి వచ్చే చెల్లింపులు అనేక రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థలలో ఎంతగానో కీలక పాత్ర వహిస్తున్నాయి. అంతేగాక మన చమురు సరఫరాలలో అధిక భాగం హార్మోజ్ జలసంధి ద్వారానే రవాణా అవుతాయి. గాజా జాతి హత్యాకాండ సమయం నుంచి యూదు జాత్యహంకార ఇజ్రాయిల్ నిర్వాకాలు అరబ్ దేశాల వీధులలో ఆవేశం కుమ్మరిస్తూ వచ్చాయి. ఇజ్రాయిల్ పట్ల పెరిగిన వ్యతిరేకత గల్ఫ్ దేశాలలో, పశ్చిమాసియా ప్రభుత్వాలలో ఎంత ప్రభావం చూపిందంటే అబ్రహం ఒప్పందాలన్నీ నిలిపివేయబడ్డాయి. ఈ ప్రతిఘటనలకు నాయకత్వం వహిస్తున్నది ఇరాన్ ఇస్లామిక్ రిపబ్లిక్ అన్నది నిస్సందేహం. ఈ నేపథ్యంలో ఇజ్రాయిల్‌తో మోడీ చెట్టపట్టాల్ కట్టడం కన్నా దారుణమైన దృశ్యం మరొకటి వుండదు. గాజాలో మారణకాండ మృతుల గురించి నోరెత్తకుండా మారణహోమం మృతులకు సంస్మరణ కార్యక్రమంలో మోడీ పాల్గొనడం కొట్టొచ్చినట్టు కనిపించింది. ఆ జాతి హత్యాకాండతో విభేదించే భారతదేశ విధానాన్ని ప్రధానమంత్రి మోడీ తలకిందులుగా మార్చేశారని చెప్పాలి. ప్రపంచంలోనేగాక ఇజ్రాయిల్‌లో కూడా విశ్వాసం నిలబెట్టుకోవడానికి విన్యాసాలు చేస్తున్న నెతన్యాహుకు ఆమోద ముద్ర వేయడంలో దౌత్యపరమైన ప్రాథమిక సూత్రాలు కూడా కనిపించవు. ఇది భారతదేశం అనుసరిస్తూ వస్తున్న సూత్రబద్ధమైన సామ్రాజ్యవాద వ్యతిరేక అలీన విధానాలను కూడా కుప్పకూల్చింది. ఇజ్రాయిల్ పార్లమెంటు నెస్సెట్‌లో మోడీ ప్రసంగాన్ని మొత్తం ప్రతిపక్షం బహిష్కరించడం దీనికే నిదర్శనం. అంతేగాక ఇండియా, అమెరికా, ఇజ్రాయిల్‌తో కూడిన షణ్ముఖ కూటమిని నెతన్యాహు ముందుకు తేవడం కూడా మరో తీవ్ర ఆందోళనకు కారణమవుతున్నది. భారతదేశ భద్రతా సైనిక కొనుగోళ్లలో పెద్ద భాగం ఇజ్రాయిల్ నుంచే జరుగుతుందని చెప్పే సంకేతమది. దీనికీ భారతదేశ వ్యూహాత్మక స్వతంత్రంతోగానీ, జాతీయ ప్రయోజనాలతో గానీ ఏమాత్రం సంబంధం లేదు. కేవలం అమెరికా ప్రపంచాధిపత్య వ్యూహంలో భాగంగా జరిగిందేడన్న వాస్తవాన్ని పథకం ప్రకారం సాగిన ఈ చెట్టపట్టాల తతంగం ఏ మాత్రం దాచిపెట్టలేకపోయింది. ఇరాన్‌పైన దాడి చేయడానికి అమెరికా, ఇజ్రాయిల్ సంసిద్ధంగా వున్న విషయం తెలియదని చెప్పడం భారతదేశ రాజకీయ నిఘా యంత్రాంగం అమాయకత్వమే. ఇరాన్ వరకూ చూస్తే గాజా జాతి హత్యాకాండకు పాల్పడిన ఇజ్రాయిల్ దుండగీడుతనాన్ని ప్రతిఘటించడంలో ఆ ప్రాంతానికి అగ్రభాగాన నిలబడింది. చైనాకు, రష్యాకు ఇరాన్ మరింత సన్నిహితం కావడం కూడా ఇజ్రాయిల్ అమెరికాల రాజకీయ, భౌగోళిక వ్యూహాలకు ప్రధాన ప్రతిబంధకమైంది. ఆ కారణంగానే ఇరాన్ వారి దాడికి లక్ష్యంగా మారుతున్నట్టు స్పష్టమైపోయింది. అమెరికా బూటకత్వం.. అమెరికా విదేశాంగ విధాన బూటకత్వాన్ని ప్రపంచం ప్రత్యక్షంగా చూసింది. ఎప్పటికంటే ఇప్పుడది మరింత ఎక్కువగా బయటపడిపోయింది. పెట్టుబడిదారీ విధానానికి వంత పాడే అనేక మంది సమకాలీన వ్యాఖ్యాతలు లెనిన్ సిద్ధాంతాలకు కాలం చెల్లిందని ప్రకటించడానికి ఆదుర్దాపడి పోతుంటారు. కానీ యుద్ధం, పెట్టుబడిదారీ విధానం అనేవి అవిభాజ్య కవలల వంటివని ఆయన నొక్కి చెప్పిన సిద్ధాంతం ఎంతగానో సజీవంగా శక్తివంతంగా వినిపిస్తుంది. యూదు జాత్యంహంకారంతో కూడిన అఖండ మహా ఇజ్రాయిల్ పథకానికి ఇరాన్ నుంచి వస్తున్న ప్రతిఘటనను నిర్వీర్యం చేయాలంటూ అధ్యక్షుడు ట్రంప్‌ను ఇజ్రాయిల్ పురికొల్పింది. అదే సమయంలో ఈ ప్రాంతంలో తమ తిరుగులేని ఆధిపత్యాన్ని నెలకొల్పుకోడానికి, రష్యా చైనా ప్రభావం పెరక్కుండా అడ్డుకోవడానికిగాను ఇరాన్ పాలక వ్యవస్థను మార్చాలని ట్రంప్ పాలన వ్యవస్థ కూడా తలపోసింది. ట్రంప్ ఏదో శాంతికాముక అధ్యక్షుడనేది ఒక బూటకం మాత్రమే. ఇరాన్ అణు కార్యక్రమం గురించి పదేపదే మాట్లాడటం మొదటి నుంచీ మోసపూరితమే. ఇజ్రాయిల్‌కు రహస్య అణ్వస్త్ర సామర్థ్యం వుందనేది బహిరంగ రహస్యం అయినా ఎవరూ దాని గురించి పెదవి మెదపరు. మరోవైపున ఇరాన్ తాము అణ్వాయుధం చేయడం లేదని తేటతెల్లంగా ప్రకటించింది. పర్యవేక్షకులకు ఆ ప్రదేశాల సందర్శనను అనుమతించింది. అయితే అక్కడ పారదర్శకత ప్రమాణాలపై అంతర్జాతీయ అణు సంస్థ (ఐ.ఎ.ఇ.ఎ) చొరబాటుదారీ రాజకీయ దురుద్దేశాలతో ప్రకటన చేసిన తర్వాతనే ప్రతిష్టంభన ఉత్పన్నమైంది. దుష్ట పథకం అదే..అంతేగాక 2025లో ఇరాన్ అణు ప్రదేశాలపై భారీ ఎత్తున బాంబు దాడులు జరిగాయి. వాటిని ధ్వంసం చేశామనీ ఇక సమీప భవిష్యత్తులో ఉత్పత్తి చేయగల స్థితిలో లేవని ట్రంప్ ప్రకటించారు. ఇరాన్ కూడా ఓమన్ మధ్యవర్తిత్వంలో దౌత్యపరమైన సంప్రదింపులు మొదలుపెట్టింది. అయితే అది వారు గల్ఫ్‌లో సైనిక బలం పోగేసుకోవడానికీ, అమెరికా వైమానిక బాంబు దాడి సంపత్తిని ఇరాన్ పైకి మోహరించడానికి ఒక వంచనాత్మక ఎత్తుగడ మాత్రమే. ఇప్పుడు అమెరికా, ఇజ్రాయిల్ రెండూ కలసికట్టుగా దాడి చేయడాన్ని బట్టి చూస్తే ఇది ఖచ్చితంగా పథకం ప్రకారమే జరిగిందని తెలిసిపోతుంది. ఇరాన్ తన ఆయుధ నిల్వలను గణనీయంగా తగ్గించుకుని దౌత్య పరమైన పరిష్కారం కోసం చేసిన ప్రయత్నాలను అందుకే తిరస్కరించారు. ఇప్పుడు ఎప్పుడూ కూడా అణుబాంబు చేయబోమని చెప్పినట్టు ఒమన్ విదేశాంగ మంత్రి ద్వారా బహిరంగంగానే ప్రకటించారు కూడా. అయినా వారు తిరస్కరించారు. ఈ మొత్తం పరిణామ క్రమం మోడీ ఇండియాకు తిరిగివచ్చిన 48 గంటలలోనే జరిగింది. మొత్తం ఘటనల క్రమం బట్టి చూస్తే ఈ సైనిక దుస్సాహసంలో ఇండియా దాదాపు భాగంగా కనిపిస్తుంది. అమెరికా ఏ విధమైన లెక్కలు వేసుకున్నా అవన్నీ తప్పిపోయాయి. పశ్చిమాసియాలోని అమెరికా స్థావరాలన్నిటిపై ఇరాన్ ప్రతీకార దాడులు ప్రారంభించింది. టెల్ అవీవ్‌తో సహా ఇజ్రాయిల్ నగరాలనేక వాటిపై ఇరాన్ మిసైల్ దాడులు మరింత తీవ్రంగా సాగుతున్నాయి. అనివార్య ప్రతిఘటన.. ఇరాన్ ప్రతీకార చర్యలను పిరికితనంగా అమెరికా, దాని మిత్రులు అభివర్ణించడం విడ్డూరంగా కనిపిస్తుంది. అమెరికా ఇజ్రాయిల్ ఉమ్మడిగా జరిపిన దురాక్రమణ కావాలని చేసింది. వేరువేరుగా కనిపిస్తూ కలిసి చేసిన దురాక్రమణలో అలీ ఖమేనీతో సహా తమ నాయకత్వంలో ప్రముఖమైన వారిని హత్యగావించిన తర్వాత కేవలం తన మనుగడ కోసం అనివార్యంగా చేస్తున్నది ఇరాన్ ప్రతిఘటన. ఇరాన్‌కు గల వికేంద్రీకృతమైన, బహుళ దొంతరలతో కూడిన ప్రత్యామ్నాయ నాయకత్వ వ్యవస్థలను, సైనిక సంఘర్షణ ఏర్పాట్లు బాగా తెలిసినవే. అది వాటిని స్పష్టంగా ప్రదర్శించడమేగాక ఇప్పుడు క్రియాశీలం చేసింది. ఇరాన్ హార్మోజ్ జలసంధిని మూసివేయడంతో భారత దేశ విదేశాంగ విధానం మాత్రం స్వీయ పరాజయ కారకంగా మారింది. భారతీయ ఇంధన సరఫరాలలో అత్యధిక భాగం దాని ద్వారానే చేరాల్సి వుండగా ఈ నిర్ణయం చమురు ధరలు ఉన్నఫళాన పెరిగిపోవడానికి కారణమైంది. తాను కూర్చున్న కొమ్మను తానే నరుక్కున్న అవివేకి గురించి కాళిదాసు జానపద కథలో చూస్తాం. ఇజ్రాయిల్‌తో చెట్టపట్టాల తతంగం భారత విదేశాంగ విధానాన్ని అమెరికా వ్యూహాత్మక పథకాలకు ఉపాంగంగా మార్చివేసింది. దక్షిణాది దేశాలకు నాయకత్వం వహిస్తున్నట్టు భారత దేశం పదేపదే చెప్పుకున్న గొప్పలను పటాపంచలు చేసింది. ఈ సైనిక ఘర్షణలు అంతం కావాలనీ, శాంతి పునరుద్ధరణ కావాలని మనం సమిష్టి స్వరం వినిపించాల్సి వుంది.

# రహదారి ప్రమాదాల నియంత్రణే లక్ష్యం







**కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపియస్**

**కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్**

**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**

ప్రతి శనివారం రోడ్డు భద్రత పై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పోలీసు అధికారులకు కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపియస్ , కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ లు ఆదేశాలు జారీ చేశారు. వాహనదారులు రహదారి భద్రత నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని తెలిపారు. ఈ సంధర్భంగా కర్నూలు జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆయా పోలీసుస్టేషన్ పరిధులలో జిల్లా పోలీసు అధికారులు ప్రజలకు రోడ్డు భద్రత , ట్రాఫిక్ నిబంధనల పై సమావేశాలు నిర్వహించి, అవగాహన కల్పించారు. మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. బైక్ లు నడిపే వారు ఖచ్చితంగా హెల్మెట్లు ధరించే విధంగా , ఓవర్ స్పీడ్ , ఓవర్ లోడ్ తో వాహనాలు వెళ్ళకుండా, డ్రంకెన్ డ్రైవ్ చేయరాదని తదితర రోడ్డు భద్రత ప్రాముఖ్యతల పై ప్రజలకు అవగాహన కల్పించారు. జనవరి 1 నుండి మార్చి 6 వరకు ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘనలకు పాల్పడిన వారిపై ఈ - చలనాలు నమోదు చేశారని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ తెలిపారు. ఈ క్రింది విధంగా ఓవర్ స్పీడ్ చేసిన 1,763 మంది పై ,హెల్మెట్ లేకుండా వాహనం నడిపిన 1,590 మంది పై , సెల్ ఫోన్ డ్రైవింగ్ చేసిన 421 మంది పై ఈ - చలాన్ జరిమానాలు నమోదు చేశారు. 1,538 డ్రంకెన్ డ్రైవింగ్ కేసులు, 2,928 ఓపెన్ డ్రింకింగ్ కేసులు నమోదు చేశారని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ తెలిపారు.

# అర్బన్ ఛాలెంజ్ ఫండ్ పట్టణాలకు ముప్పు

పల్లె వెలుగు

కేంద్ర బిజెపి ప్రభుత్వం పట్టణాల్లో మంచినీరు, మురుగు నీరు, పారిశుధ్యం, ఘన వ్యర్థాల నిర్వహణ, ఇతర మౌలిక సదుపాయాలు పెంపొందించేందుకు, పట్టణాలను ఆర్థిక వృద్ధికి చోదక శక్తులుగా, సృజనాత్మక పునరాభివృద్ధి కేంద్రాలుగా నిర్మించడం పేర అర్బన్ ఛాలెంజ్ ఫండ్ (యు.సి.ఎఫ్) పథకాన్ని ప్రకటించింది. 2026 నుండి 2031 వరకు ఐదేళ్ల పాటు ఈ పథకం అమలులో ఉంటుంది. ఈ పథకాన్ని ప్రపంచ బ్యాంకు అనుబంధ సంస్థ అయిన ఆసియా అభివృద్ధి బ్యాంకు (ఎ.డి.బి) రూపొందించింది. వాస్తవంగా దీనిని 2025-26 బడ్జెట్‌లోనే ప్రవేశ పెట్టారు. ఎ.డి.బి రుణాన్ని మంజూరు చేయకపోవడంతో అమల్లోకి రాలేదు. 2026-27 బడ్జెట్‌లో తిరిగి ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. ఈ పథకానికి దశల వారీగా రాబోయే ఐదేళ్లలో రూ.లక్ష కోట్లు కేంద్ర ప్రభుత్వానికి ఎ.డి.బి రుణం రూపంలో ఇస్తుంది. దీని అమలును కూడా ఎ.డి.బి ప్రత్యక్షంగా పర్యవేక్షణ చేస్తుంది. దేశ పట్టణ జనాభా 2036 నాటికి 40 శాతానికి చేరుతుందని, స్థూల జాతీయోత్పత్తిలో 70 శాతానికి పట్టణాలు, నగరాలు ప్రాతినిధ్యం వహిస్తాయని, రాబోయే 15 ఏళ్లలో దేశంలో పట్టణాలు, నగరాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కనీసం రూ.75 లక్షల కోట్లు (840 బిలియన్ డాలర్లు) పెట్టుబడులు అవసరమని ప్రపంచబ్యాంకు భారతదేశ పట్టణ మౌలిక సదుపాయాలపై 2022లో విడుదల చేసిన నివేదిక తెలిపిందని తాజాగా విడుదల చేసిన 2025-26 ఆర్థిక సర్వే పేర్కొన్నది. అంటే ఏడాదికి సుమారు రూ.4.5 లక్షల కోట్లు పెట్టుబడులు పెట్టాలని, ఇది స్థూల జాతీయ ఉత్పత్తి (జి.డి.పి)లో 1.2 శాతంగా ఉంటుందని, ఇంత పెట్టుబడి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెట్టలేవని, ప్రైవేట్ మార్కెట్ ఫైనాన్స్ నుండి సమీకరించుకోవాలని మోడీ ప్రభుత్వం చెబుతున్నది. ఇప్పుడు యు.సి.ఎఫ్ పథకం ద్వారా కేంద్ర ప్రభుత్వం పట్టణ స్థానిక సంస్థలకు మౌలిక సదుపాయాల కల్పనకు ఇచ్చే గ్రాంట్ల నుండి వైదొలగి బహిరంగ మార్కెట్ నుండి రుణాల ద్వారా నిధులు సేకరించుకొని మౌలిక సదుపాయాలు చేపట్టాలని ఆదేశిస్తున్నది. ఈ పథకం పెద్ద పెద్ద నగరాలకే పరిమితం కాదు. దేశంలో ఉన్న అన్ని నగరాలతో పాటు మొత్తం 4,223 టైర్ 1, టైర్ 2 పట్టణాలకు కూడా ఈ పథకాన్ని వర్తింపజేశారు. చిన్న చిన్న పట్టణాలకు ప్రత్యేకంగా ప్రైవేట్ మార్కెట్ నుండి రుణాలు సేకరించుకోవటానికి కేంద్ర ప్రభుత్వం ఈ పథకంలో ప్రత్యేకంగా మార్కెట్ సంస్థలకు రిస్క్ హామీగా రూ.5 వేల కోట్ల రుణ హామీ నిధిని కూడా ఏర్పాటు చేస్తున్నది. పట్టణ ఛాలెంజ్ నిధి మొత్తం రూ.4 లక్షల కోట్లుగా నిర్ణయించారు. రాబోయే ఐదేళ్లలో పట్టణాల్లో ఖర్చు పెట్టాలి. ఈ మొత్తం నిధిని కేంద్ర ప్రభుత్వం ఇవ్వదు. ఇందులో కేవలం 25 శాతం (రూ.లక్ష కోట్లు) మాత్రమే ఇస్తుంది. మిగిలిన రూ.మూడు లక్షల కోట్ల నిధులు సమకూర్చుకోవటానికి కొన్ని షరతులు విధించింది. రూ.4 లక్షల కోట్లలో కనీసం 50 శాతం నిధులను ప్రైవేట్ రుణాల ద్వారా, మున్సిపల్ బాండ్లు, ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యం (పిపిపి) రూపంలో సమకూర్చుకోవాలి. మిగిలిన 25 శాతం అనగా రూ.లక్ష కోట్లు రాష్ట్ర ప్రభుత్వం, పట్టణ స్థానిక సంస్థలు భరించాలి లేదా వీటిని కూడా రుణాలు, బాండ్ల రూపంలో సమకూర్చుకోవాలి. ఈ పథకంలో మౌలిక సదుపాయాలను తప్పనిసరిగా ప్రభుత్వ, ప్రైవేట్, భాగస్వామ్యంలో చేపట్టాలి. గత రెండున్నర దశాబ్దాల నుండి ప్రపంచబ్యాంక్ ఆదేశిత సంస్కరణలు పట్టణ రంగంలో తీసుకురావటానికి ప్రయత్నం చేస్తున్నప్పటికీ, ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వం పట్టణ రంగంలో అమలు చేసిన వివిధ పథకాలకు తప్పనిసరిగా ప్రైవేటు రుణం తీసుకోవాలని, కార్పొరేట్ బాండ్లు సేకరించాలని, పిపిపి కింద ప్రాజెక్టులు చేపట్టాలని షరతులు లేవు. 2005-12 మధ్య అమలు చేసిన జవహర్‌లాల్ నెహ్రూ పట్టణ ఆధునీకరణ మిషన్ (జె.ఎన్.ఎన్.యు.ఆర్.ఎం) గాని, 2015-25 మధ్య అమలు చేసిన స్మార్ట్ సిటీ పథకంలో గానీ ఈ నిబంధనలు తప్పనిసరి చేయలేదు. జె.ఎన్.ఎన్.యు.ఆర్.ఎంలో కేంద్రం 70 శాతం, రాష్ట్రాలు, పట్టణ స్థానిక సంస్థలు 30 శాతంగాను, స్మార్ట్ సిటీ పథకంలో కేంద్రం 50 శాతం, రాష్ట్రాలు 50 శాతం నిధులు భరించేలా రూపొందించి అమలు చేశాయి. అయితే ఇవి కూడా సంస్కరణతో ముడిపెట్టి అమలు చేసినవే. దేశంలో నేటికి పెద్దపెద్ద మెట్రోపాలిటిన్ నగరాలు మాత్రమే ప్రభుత్వ బ్యాంకుల నుండి పరిమిత స్థాయిలోనే రుణాలు, మున్సిపల్ బాండ్ల రూపంలో నిధులు సేకరిస్తున్నాయి. ఇప్పటివరకు మున్సిపల్ బాండ్ల రూపంలో దేశంలో 10 నగరాలు మాత్రమే రుణాలు సేకరించాయి. 2018లో రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ప్రభుత్వం కూడా అమరావతి బాండ్స్ పేర రెండు వేల కోట్లు రుణం సమీకరించింది. ఈ



రుణాలు మొత్తం కూడా రూ.3,783 కోట్లు మాత్రమే. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం ఈ పథకం ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై పట్టణ స్థానిక సంస్థలు నిధుల కోసం ఆధారపడకుండా మార్కెట్ రుణాలు, మున్సిపల్ బాండ్ల రూపంలో సేకరించుకోవాలని షరతులు విధించింది. అలా సేకరించుకుంటేనే కేంద్ర ప్రభుత్వం ప్రాజెక్ట్ వ్యయంలో 25 శాతం గ్రాంట్ ఇస్తుంది. ఈ బాండ్లను కూడా బడా కార్పొరేట్ సంస్థల నుండి సేకరించే నగర పాలక సంస్థలకు నగదు ప్రోత్సాహకాలు కూడా ప్రకటించింది. ఉదాహరణకు ఏదైనా నగర పాలక సంస్థ రూ.1000 కోట్ల విలువగల ఒకే మున్సిపల్ బాండ్‌ను కార్పొరేట్ సంస్థల నుండి సేకరిస్తే ఆ నగర పాలక సంస్థకు రూ.100 కోట్ల ప్రోత్సాహక నిధిని ఇస్తామని తెలిపింది. దేశంలోని పట్టణాలన్నింటినీ మౌలిక సదుపాయాల నిధుల కోసం రుణాల వేటకు ప్రభుత్వం బలవంతంగా నెడుతున్నది. ముఖ్యంగా కార్పొరేట్ సంస్థల నుండి బాండ్ల రుణాలు సేకరించాలంటే నగరాలు, పట్టణాలు అన్ని భారత స్టాక్ ఎక్చేంజ్ బోర్డు (సెబీ)లో నమోదు కావాలి. కంపెనీల వలే బాంబే స్టాక్ ఎక్చేంజ్‌లో లిస్ట్ కూడా కావాలి. అలాగే నగరాలు, పట్టణాలు ఎంతెంత రుణ సామర్థ్యం కలిగి ఉన్నాయో ప్రతి ఏడాది క్రిసిల్, కౌర్, ఫిచ్, స్మేరా వంటి రేటింగ్ సంస్థల నుండి క్రెడిట్ రేటింగ్ ర్యాంకులు పొందాలి. క్రెడిట్ యోగ్యత కలిగిన రేటింగ్ ర్యాంకులు పొందాలంటే పట్టణ స్థానిక సంస్థలు పౌర సేవలపై యూజర్ చార్జీలు విధింపు, స్థానిక పన్నులు పెంపు, మౌలిక సదుపాయాలు ప్రైవేటీకరణ వంటి పట్టణ సంస్కరణలు అమలు చేయాలి. ఇటువంటి పట్టణాలకు ఎక్కువ ర్యాంకులు ఇస్తాయి. అలా చేయని మున్సిపల్ సంస్థలకు క్రెడిట్‌కు అర్హతలేని దిగువ స్థాయి ర్యాంకులు ఇస్తాయి. అందువల్ల రుణాల కోసం తప్పనిసరిగా సంస్కరణలు అమలు చేయాల్సి వస్తుంది. ఈ పథకంలో మరొక షరతు మున్సిపల్ రంగంలో స్వేచ్ఛగా ప్రైవేట్ పెట్టుబడులు పెట్టేందుకు ఆటంకంగా ఉన్న చట్టాలను మార్చేయాలి. పట్టణ ప్రణాళిక, జోనింగ్ విధానంలోనూ ప్రైవేట్ పెట్టుబడికి అనుకూలంగా మార్పులు చేయాలి. పట్టణ భూ (సర్టిఫికెట్ అఫ్ టైటిల్) చట్టాన్ని తీసుకొచ్చి భూమి వివరాలను డిజిటలైజేషన్ చేయాలి. టైటిల్ నెంబర్ కోడ్ విధానాన్ని ప్రవేశపెట్టాలి. ఇప్పటికే రాజస్థాన్‌లో ఈ చట్టాన్ని తీసుకొచ్చారు. దేశంలో ఎక్కువ భాగం పట్టణ భూమి నిరర్థకంగా ఉందని, ముఖ్యంగా ప్రైవేట్ పెట్టుబడి ప్రవేశానికి మున్సిపల్ రెగ్యులేషన్స్, న్యాయ చట్టాలు తీవ్ర ఆటంకంగా ఉన్నాయని వాటిని మరింత సరళతరం చేయాలని ప్రతిపాదించింది. భవనాల నిర్మాణ ఏరియా, ఎత్తైన భవనాల నిర్మాణానికి (ఫ్లోర్ స్పేస్ ఇండెక్స్) ఉన్న ఆటంకాలను తొలగించాలి. అన్ని జోన్లలో ఎత్తైన భవనాల నిర్మాణాల అనుమతులకు అనుగుణంగా మాస్టర్ ప్లాన్‌లను అన్ని మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీలు సవరించాలి. పరిపాలనా పరమైన సంస్కరణలు సరళతరం చేయాలి. పాలనలో స్థానిక ప్రభుత్వాల పాత్ర, జోక్యం తగ్గించాలి. స్థానిక సంస్థల పరిధిలో వసూలు చేసే పన్ను, పన్నేతర ఆదాయాలు బాగా పెంచుకోవాలి. ఉదాహరణకు భారతదేశంలో అన్ని పట్టణ స్థానిక సంస్థల నుండి వసూలు అవుతున్న పన్ను, పన్నేతర ఆదాయాలు మొత్తం జిడిపి లో ఒక్క శాతం లోపే ఉంది. ఆస్తిపన్ను ద్వారా వస్తున్న ఆదాయం చూస్తే కేవలం 0.2 కన్నా తక్కువకే పరిమితమై ఉందని మోడీ ప్రభుత్వం పదే పదే వాపోతున్నది. అందువల్ల ఆస్తి పన్ను ద్వారా వచ్చే ఆదాయాన్ని కనీసం జిడిపి లో ఒక్క శాతం స్థాయికి తీసుకు రావాలని నిర్ణయించింది. కోవిడ్ మహమ్మారి కాలంలో మోడీ ప్రభుత్వం రాష్ట్రాలకు వడ్డీ లేని రుణాలు ఎరగా వేసి మున్సిపల్ సంస్థల్లో ఆస్తి విలువ ఆధారంగా ఆస్తి పన్ను మదింపు పద్ధతిని దేశ వ్యాప్తంగా అమలులోకి తెచ్చిన విషయం తెలిసిందే. ఆంధ్రప్రదేశ్‌లో ఆస్తి పన్ను మదింపులో మార్పు తీసుకు రావడంతో పాటు ప్రతి ఏడాది 15 శాతం ఆస్తి పన్ను పెరిగేలా చట్టంలో మార్పు తీసుకొచ్చారు. చెత్త సేకరణపై కూడా యూజర్ చార్జీల విధానం తీసుకొచ్చారు. ఇలా అన్ని రకాల పన్నులు భారీగా పెంచడం, పట్టణాలు ఎంతెంత రుణ సామర్థ్యం కలిగి ఉన్నాయో ప్రతి ఏడాది క్రిసిల్, కౌర్, ఫిచ్, స్మేరా వంటి రేటింగ్ సంస్థల నుండి క్రెడిట్ రేటింగ్ ర్యాంకులు పొందాలి.

క్రెడిట్ యోగ్యత కలిగిన రేటింగ్ ర్యాంకులు పొందాలంటే పట్టణ స్థానిక సంస్థలు పౌర సేవలపై యూజర్ చార్జీలు విధింపు, స్థానిక పన్నులు పెంపు, మౌలిక సదుపాయాలు ప్రైవేటీకరణ వంటి పట్టణ సంస్కరణలు అమలు చేయాలి. ఇటువంటి పట్టణాలకు ఎక్కువ ర్యాంకులు ఇస్తాయి. అలా చేయని మున్సిపల్ సంస్థలకు క్రెడిట్‌కు అర్హతలేని దిగువ స్థాయి ర్యాంకులు ఇస్తాయి. అందువల్ల రుణాల కోసం తప్పనిసరిగా సంస్కరణలు అమలు చేయాల్సి వస్తుంది. ఈ పథకంలో మరొక షరతు మున్సిపల్ రంగంలో స్వేచ్ఛగా ప్రైవేట్ పెట్టుబడులు పెట్టేందుకు ఆటంకంగా ఉన్న చట్టాలను మార్చేయాలి. పట్టణ ప్రణాళిక, జోనింగ్ విధానంలోనూ ప్రైవేట్ పెట్టుబడికి అనుకూలంగా మార్పులు చేయాలి. పట్టణ భూ (సర్టిఫికెట్ అఫ్ టైటిల్) చట్టాన్ని తీసుకొచ్చి భూమి వివరాలను డిజిటలైజేషన్ చేయాలి. టైటిల్ నెంబర్ కోడ్ విధానాన్ని ప్రవేశపెట్టాలి. ఇప్పటికే రాజస్థాన్‌లో ఈ చట్టాన్ని తీసుకొచ్చారు. దేశంలో ఎక్కువ భాగం పట్టణ భూమి నిరర్థకంగా ఉందని, ముఖ్యంగా ప్రైవేట్ పెట్టుబడి ప్రవేశానికి మున్సిపల్ రెగ్యులేషన్స్, న్యాయ చట్టాలు తీవ్ర ఆటంకంగా ఉన్నాయని వాటిని మరింత సరళతరం చేయాలని ప్రతిపాదించింది. భవనాల నిర్మాణ ఏరియా, ఎత్తైన భవనాల నిర్మాణానికి (ఫ్లోర్ స్పేస్ ఇండెక్స్) ఉన్న ఆటంకాలను తొలగించాలి. అన్ని జోన్లలో ఎత్తైన భవనాల నిర్మాణాల అనుమతులకు అనుగుణంగా మాస్టర్ ప్లాన్‌లను అన్ని మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీలు సవరించాలి. పరిపాలనా పరమైన సంస్కరణలు సరళతరం చేయాలి. పాలనలో స్థానిక ప్రభుత్వాల పాత్ర, జోక్యం తగ్గించాలి. స్థానిక సంస్థల పరిధిలో వసూలు చేసే పన్ను, పన్నేతర ఆదాయాలు బాగా పెంచుకోవాలి. ఉదాహరణకు భారతదేశంలో అన్ని పట్టణ స్థానిక సంస్థల నుండి వసూలు అవుతున్న పన్ను, పన్నేతర ఆదాయాలు మొత్తం జిడిపి లో ఒక్క శాతం లోపే ఉంది. ఆస్తిపన్ను ద్వారా వస్తున్న ఆదాయం చూస్తే కేవలం 0.2 కన్నా తక్కువకే పరిమితమై ఉందని మోడీ ప్రభుత్వం పదే పదే వాపోతున్నది. అందువల్ల ఆస్తి పన్ను ద్వారా వచ్చే ఆదాయాన్ని కనీసం జిడిపి లో ఒక్క శాతం స్థాయికి తీసుకు రావాలని నిర్ణయించింది. కోవిడ్ మహమ్మారి కాలంలో మోడీ ప్రభుత్వం రాష్ట్రాలకు వడ్డీ లేని రుణాలు ఎరగా వేసి మున్సిపల్ సంస్థల్లో ఆస్తి విలువ ఆధారంగా ఆస్తి పన్ను మదింపు పద్ధతిని దేశ వ్యాప్తంగా అమలులోకి తెచ్చిన విషయం తెలిసిందే. ఆంధ్రప్రదేశ్‌లో ఆస్తి పన్ను మదింపులో మార్పు తీసుకు రావడంతో పాటు ప్రతి ఏడాది 15 శాతం ఆస్తి పన్ను పెరిగేలా చట్టంలో మార్పు తీసుకొచ్చారు. చెత్త సేకరణపై కూడా యూజర్ చార్జీల విధానం తీసుకొచ్చారు. ఇలా అన్ని రకాల పన్నులు భారీగా పెంచడం, పౌర సేవలన్నిటిపై వాటి నిర్వహణకు అయ్యే ఖర్చును యూజర్ చార్జీల రూపంలో వసూలు చేయడం, మౌలిక సదుపాయాల కల్పనకు అయిన వ్యయాన్ని, ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ ఖర్చును పూర్తిగా ప్రజల నుండి వసూలు చేయాలి. పిపిపి లేదా రుణాలు, మున్సిపల్ బాండ్ల రూపంలో నిధులు తీసుకొచ్చి నెలకొల్పిన మౌలిక సదుపాయాలపై తిరిగి ఆ సొమ్మును చెల్లించడానికి ఆస్తి పన్ను, నీటి చార్జీల వంటి వాటి నుండి వచ్చే ఆదాయాన్ని ప్రత్యేక ఎస్క్రో అకౌంట్‌లో వేసి అందులోంచి ఆటోమేటిక్‌గా చెల్లింపు జరిగేలా చర్యలు తీసుకోవాలి. ఇపుడు ప్రధాన నగరాల చుట్టూ ఉన్న ప్రాంతాలను కలిపి ఆర్థిక రీజియన్ల నమూనాను ముందుకు తీసుకొచ్చారు. దీనిలో తెలుగుదేశం కూటమి ప్రభుత్వం చాలా వేగంగా ముందుకెళుతున్నది. ఇప్పటికే రాష్ట్రాన్ని విశాఖపట్నం, అమరావతి, తిరుపతి కేంద్రాలుగా మూడు ఆర్థిక రీజియన్లను ప్రకటించింది. దేశవ్యాప్తంగా మోడీ ప్రభుత్వం దీని అమలుకు పూనుకున్నది. వీటిని దేశ ఆర్థికాభివృద్ధికి, వికసిత భారత్‌కు శోధక శక్తులుగా ఉంటాయని ప్రకటించారు. పట్టణ ఛాలెంజ్ నిధి పథకంలో ఈ నమూనా అభివృద్ధికి కావాల్సిన నిధుల సమీకరణ గురించి ప్రస్ఫుటంగా పేర్కొన్నారు. చంద్రబాబు ప్రభుత్వం ఈ పథకం కోసం అర్రులు చాస్తోంది. రాష్ట్ర బడ్జెట్‌లో అనేక పథకాలను దీంతో ముడిపెట్టింది. ఇప్పటికే విశాఖపట్నం, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్‌లలో రోడ్లను పిపిపి కింద ప్రైవేటీకరణ చేస్తోంది. మెడికల్ కాలేజీలను కూడా పిపిపి కిందకు తీసుకొస్తోంది. నగరాలు, పట్టణాలను క్లస్టర్లుగా విభజించి సంస్కరణలు అమలు చేస్తోంది. స్థూలంగా పట్టణ ఛాలెంజ్ నిధి పథకం నగరాలు, పట్టణాలను అప్పుల ఊబిలోకి దించుతుంది. పట్టణ స్థానిక సంస్థలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే గ్రాంట్ల నుండి పూర్తిగా వైదొలగనున్నాయి. ప్రైవేట్ పెట్టుబడుల కోసం పట్టణ మౌలిక సదుపాయాల్లో, మున్సిపల్ వ్యవస్థల్లో తీవ్ర మార్పులు,అమలుచేస్తారు. పట్టణ మున్సిపల్ వ్యవస్థలకే పెను ప్రమాదం తీసుకొస్తాయి.

## కులమతాల ప్రస్తావన చేయడం ప్రమాదకరం



రాష్ట్ర అభివృద్ధి గురించి, సమస్యల పరిష్కారం గురించి చర్చించాల్సిన చట్టసభల్లో విద్వేషం రగిలించే విధంగా కులమతాల ప్రస్తావన చేయడం విచారకరం. రాష్ట్ర శాసనమండలిలో బుధవారం నాడు మంత్రి అచ్చెన్నాయుడు సభాపతిని ఉద్దేశించి, "మీరు క్రిష్టియన్.. ఆయన క్రిష్టియన్" అంటూ వ్యాఖ్యలు చేయడం తీవ్ర వివాదానికి దారి తీసింది. మత ప్రస్తావన చేసి, సభాపతి స్థానాన్ని అగౌరవపర్చటం కచ్చితంగా దుస్సంప్రదాయం. తిరుపతి లడ్డూ కల్తీ అంశంపై జరుగుతున్న చర్చ ప్రజల విశ్వాసాలను మన్నించేదిగా కాకుండా వాటిని మరింత గందరగోళపరిచేలా కొనసాగటం తీవ్ర అభ్యంతరకరం. ఎవరికి వారు రాజకీయ లబ్ధి పొందాలని ఉబలాటపడుతూ- సున్నితమైన అంశాన్ని మరింతగా సాగదీయటం; వాస్తవాలతోనూ, ఆధారాలతోనూ సంబంధం లేకుండా ఆరోపణలతో చెలరేగిపోవటం సముచితం కాదు. లడ్డూ కల్తీలో ఎవరి పాత్ర ఉన్నా దానిని బయటపెట్టి, తగు చర్యలు తీసుకోవాలి. కానీ, ఆ అంశాన్ని స్వార్థ ప్రయోజనాల కోసం పక్కదోవ పట్టించటం, మతం ముద్రలు వేసి, ఉద్రేకాలు సృష్టించటం రాష్ట్రానికి ప్రమాదకరం! రాష్ట్రంలో విద్వేషాల చిచ్చు రగిలించటానికి సంఘ పరివార శక్తులు చాలా కాలంగా కాచుక్కూచున్నాయి. రకరకాల పేర్లతో జనంలో చొరబడి, మత విద్వేషాన్ని ప్రచారం చేస్తున్నాయి. గతంలో అంతర్వేది, రామతీర్థం సంఘటనల నేపథ్యంలోనూ, శోభాయాత్రల సందర్భంలోనూ విద్వేషం చిమ్మే ప్రయత్నం చేశాయి. కలిసి మెలసి జీవించటం ఒక వరవడిగా ఉన్న రాష్ట్రంలో ఈ కుయుక్తులు ఫలించలేదు. కానీ, తన ఉన్మాద ఎజెండాను ప్రణాళిక ప్రకారం పరివార మూక కొనసాగిస్తూనే ఉంది. ముస్లిం, క్రిస్టియన్ వ్యతిరేక ప్రచారాన్ని తీవ్రతరం చేస్తోంది. తనను తాను కరడుగట్టిన సనాతనవాదిగా ప్రకటించుకున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పరివార్ అజెండాను నెత్తినేసుకొని రాష్ట్రంలో ఎన్నడూ లేని వాతావరణానికి ఆజ్యం పోశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా ఇటీవల ఈ తరహా భాషే మాట్లాడడం విస్మయం కలిగిస్తోంది. మంత్రులు కూడా ఇప్పుడు అదే బాటన నడుస్తున్నారు. ఒక వ్యక్తినో, పార్టీనో లక్ష్యంగా చేసుకొని ఇటువంటి వ్యాఖ్యలు చేయడం ద్వారా రాజకీయ లబ్ధి పొందొచ్చని వారు బలంగా భావిస్తున్నట్టుంది. వాస్తవానికి ఇటువంటి సంకుచిత, ఉన్మాద వాతావరణం బిజెపి, దాని పరివార శక్తులూ బలపడ్డానికి దోహదపడుతుంది. ఇది రాష్ట్ర భవిష్యత్తుకు తీవ్రమైన చెరుపు చేస్తుందనటం నిస్సందేహం. మతోన్మాద వ్యాఖ్యలు చేయడం, విద్వేషాన్ని పెంచటం బిజెపి పాటించే రాజకీయ కుయుక్తి. మతం మాటున ఎంతటి దుర్మార్గానికైనా అది పాల్పడగలదు. కులగణన కావాలని గతంలో కాంగ్రెస్ నేత రాహూల్ గాంధీ డిమాండు చేస్తే- 'ఏ కులమో తెలియని వాడు కులగణన అడుగుతున్నాడ'ని బిజెపి ఎంపీ అనురాగ్ ఠాగూర్ లోక్‌సభలోనే వ్యాఖ్యానించాడు. ఆ ప్రసంగాన్ని సాక్షాత్తూ ప్రధాని మోడీ సోషల్ మీడియాలో ప్రచారం చేశారు. ఎన్నికల్లో మత విద్వేషాన్ని పెంచే ప్రసంగాలను మోడీ, అమిత్ షా అనేకసార్లు హోరెత్తించారు. అసోం ముఖ్యమంత్రి హిమాంత్ బిశ్వా శర్మ ముస్లిములను లక్ష్యంగా చేసుకొని, విద్వేష వ్యాఖ్యలు చేయడం ఒక అలవాటుగా మారిపోయింది. చాలామంది బిజెపి నాయకులది, మంత్రులదీ అదే అమానుష భాష. అధికారంలో ఉన్న వాళ్లు ఇలా బాధ్యతారాహిత్యంగా దిగజారి మాట్లాడడం వల్ల- దేశంలో ఉన్మాద మూకలు విచ్చలవిడిగా చెలరేగిపోతున్నాయి. నిన్నగాక మొన్న బిజెపి పాలిత హర్యానాలో ఒక హిందూ యువకుడు 'మా కాళి ఫుడ్స్' పేరిట రోడ్డు పక్క వ్యాపారం చేసుకుంటుంటే- హిందూ రక్షక దళంగా చెప్పుకుంటున్న రౌడీమూక విరుచుకుపడింది. విద్వేష వ్యాఖ్యలు చేయడం ఒక అలవాటుగా మారిపోయింది. చాలామంది బిజెపి నాయకులది, మంత్రులదీ అదే అమానుష భాష. అధికారంలో ఉన్న వాళ్లు ఇలా బాధ్యతారాహిత్యంగా దిగజారి మాట్లాడడం వల్ల- దేశంలో ఉన్మాద మూకలు విచ్చలవిడిగా చెలరేగిపోతున్నాయి. నిన్నగాక మొన్న బిజెపి పాలిత హర్యానాలో ఒక హిందూ యువకుడు 'మా కాళి ఫుడ్స్' పేరిట రోడ్డు పక్క వ్యాపారం చేసుకుంటుంటే- హిందూ రక్షక దళంగా చెప్పుకుంటున్న రౌడీమూక విరుచుకుపడింది. కాళి పేరిట మాంసాహారం అమ్ముతావా? అంటూ ఆ షాపును ధ్వంసం చేసింది. ఇటీవల ఆంధ్రా యూనివర్సిటీలో మతద్వేషం రగిలించే ప్రయత్నం జరిగింది. సాక్షాత్తూ పాలకులే ఉన్మాద భాష మాట్లాడుతున్నప్పుడు ఇలాంటి దౌర్జన్యకారులే పుట్టుకొస్తారు. చట్టం ద్వారా అదుపు చేయబోతే, ఉన్మాద వాతావరణం బిజెపి, దాని పరివార శక్తులూ బలపడ్డానికి దోహదపడుతుంది. ఇది రాష్ట్ర భవిష్యత్తుకు తీవ్రమైన చెరుపు చేస్తుందనటం నిస్సందేహం. మతోన్మాద వ్యాఖ్యలు చేయడం, విద్వేషాన్ని పెంచటం బిజెపి పాటించే రాజకీయ కుయుక్తి. మతం మాటున ఎంతటి దుర్మార్గానికైనా అది పాల్పడగలదు. కులగణన కావాలని గతంలో కాంగ్రెస్ నేత రాహూల్ గాంధీ డిమాండు చేస్తే- కానీ, తన ఉన్మాద ఎజెండాను ప్రణాళిక ప్రకారం పరివార మూక కొనసాగిస్తూనే ఉంది. ముస్లిం, క్రిస్టియన్ వ్యతిరేక ప్రచారాన్ని తీవ్రతరం చేస్తోంది. తనను తాను కరడుగట్టిన సనాతనవాదిగా ప్రకటించుకున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ 'ఏ కులమో తెలియని వాడు కులగణన అడుగుతున్నాడ'ని బిజెపి ఎంపీ అనురాగ్ ఠాగూర్ లోక్‌సభలోనే వ్యాఖ్యానించాడు. ఆ ప్రసంగాన్ని సాక్షాత్తూ ప్రధాని మోడీ సోషల్ మీడియాలో ప్రచారం చేశారు. ఎన్నికల్లో మత విద్వేషాన్ని పెంచే ప్రసంగాలను మోడీ, మతం పేరిట అగ్గిని రాజేస్తారు. అలాంటి నీచ, నికృష్ట రాజకీయాలకు మన రాష్ట్రం వేదిక కాకూడదు. ఏ మతాన్ని ఎవరు అవలంబించినా అది వారి వ్యక్తిగతం. చట్టసభల్లో, రాజకీయాలకు మన రాష్ట్రం వేదిక కాకూడదు. ఏ మతాన్ని ఎవరు అవలంబించినా అది వారి వ్యక్తిగతం. రోజువారీ వ్యవహారాల్లో దానితో పనేముంటుంది? సహజీవనం, సౌభ్రాతృత్వం, సామరస్యం వెల్లివిరియాల్సిన చోట మత విభజన కార్డును ప్రయోగిస్తే అది మతోన్మాద శక్తుల పెరుగుదలకు దారులు వేస్తుంది. రాష్ట్రాన్ని అలాంటి ప్రమాదంలోకి నెట్టకుండా చూడాల్సిన బాధ్యత లౌకికవాద పార్టీలన్నిటిదీ!

# బిజెపితో పొత్తు -మిత్రపక్షాయ స్వాహా



బిజెపితో పొత్తు పెట్టుకున్న ప్రాంతీయ పార్టీలన్నిటినీ మింగేసి రాజకీయ స్వాహా చేయడం బాగా తెలిసిన విషయమే. ఈ పద్మవ్యూహంలో తాజా బకరా బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్. సుశాసన్ బాబుగా తనకు తనే బిరుదు తగిలించుకుని ఇరవేయ్యేళ్లుగా పదవే పరమార్థంగా పార్టీల పొత్తులు మారుస్తూ ఎత్తులు జిత్తులతో కొనసాగుతున్న నితీశ్‌ను 2025 ఎన్నికల తర్వాత ఉద్వాసన చెబుతారన్నది ఊహించిన విషయమే. ఆయనను రాజ్యసభకు పంపించి ఆయన కుమారుడైన నిశాంత్‌ను ఆఘమేఘాల మీద జెడియు లోకి తీసుకుని ఉప ముఖ్యమంత్రిగా ప్రతిష్ఠించి సరిపెడుతున్నారు. ఏమన్నా అందామంటే బిజెపికే ఎక్కువ సీట్లు వచ్చాయాయే. బహుశా 'సర్' విచిత్రాలలో అదీ ఒకటి కావచ్చునేమో. కంటితుడుపు కోసం తాత్కాలికంగా కూర్చోబెట్టి ఇప్పుడు రాజ్యసభ పేరుతో రాష్ట్ర నాయకత్వం నుంచి తప్పించడం ఆ స్క్రిప్టులో భాగమైతే ఆ ప్రతిధ్వనులు ఆంధ్ర ప్రదేశ్ వంటి చోట్ల కూడా వినిపించడం ఆసక్తికరం. ఏమంటే ప్రధాని మోడీ, హోం మంత్రి అమిత్ షాలు పితృదేవుళ్ల కన్నా పుత్రరత్నాలతోనే ఎక్కువ సంబంధాలు నెరుపుతుంటారట. ఇప్పుడు ఎ.పి మంత్రి లోకేశ్ కూడా అదే విధంగా కేంద్రంతో హాట్‌లైన్ నడుపుతున్నారట. ఏ సమయంలోనైనా పట్టాభిషేకం చేయడానికి అన్ని ఏర్పాట్లు జరిగిపోతున్నాయని కూడా సమాచారం వస్తుంటుంది. కాకపోతే ఇక్కడ ఇంకా టిడిపినే అత్యధిక బలం కలిగివుంది గనక బిజెపి ఆశ పెట్టుకోలేదు. కాకుంటే చంద్రబాబుకు రాష్ట్రపతి పదవి లేదా ఉపరాష్ట్రపతి పదవి ఇస్తారని టిడిపి వర్గాలలో కొన్ని ఆశలున్నాయి. ఇక పవన్ కల్యాణ్ మాటేమిటి అంటే ఆయన చాలా వాస్తవికవాది గనక లోకేశ్‌తోనూ సర్దుకుంటారనే కూటమి పెద్దల నమ్మకం. నారాయణకు వందేళ్ల పాట సెగ..రాజధాని అమరాతి నిర్మాణంలో అంతులేని జాప్యం సాగుతున్న కాగుతున్న సమస్యలు ఒకటైతే ఏకంగా వందేళ్లకు టెండర్ పెట్టినట్టు మొన్న వచ్చిన కథనం కలకలమే అయింది. 'అవీఇవీ'తో సహా వచ్చిన కథనాలు మంత్రి నారాయణకు కూడా చేరాయేమోగానీ ఆయన కూడా ఆందోళనలో పడిపోయారు. మొన్నీమధ్య నిర్మాణ సంస్థలను పిలిచి ఎప్పుడు ఎంత కాలం? అని ఆరాలు తీశారట. షాపూర్జీ పల్లోంజి వంటి సంస్థలు అప్పుడూ ఇప్పుడూ నిర్మాణ పనుల్లో ముఖ్య పాత్ర వహిస్తున్నాయి కదా. వారేదో జరుగుతున్నది చెప్పబోతే ఆయన అగ్గిమీద గుగ్గిలం అయ్యారు. ఎన్నాళ్లిలా సాకులు చెబుతారని చేయలేకపోతే వెళ్లిపొమ్మని ఆగ్రహించారట. అయితే ఆయన పొమ్మన్నది అసలు కార్పొరేట్ సంస్థలను కాదు, ఇక్కడ పని చూసే పర్యవేక్షక సిబ్బందిని మాత్రమే. వందేళ్ల గురించి ప్రభుత్వ న్యాయవాది చెప్పారన్న వార్తలపై ప్రభుత్వం ప్రత్యక్షంగా సమాధానమివ్వలేదుగానీ ఈ విధంగా తన స్పందన తెలిపిందని పరిశీలకుల భావన. ఇదిలా వుంటే రాజధానిలో మలి విడత భూసమీకరణ నోటీసు లేకుండా చేయడమేంటని కూడా నిరసన వస్తున్నది. అఖిలపక్ష సమావేశాలే గాక శాసనమండలిలోనూ ప్రస్తావన వచ్చింది. అక్కడ పిపిపినే భేషని మాత్రం చంద్రబాబు మరోసారి సెలవిచ్చారు ఏలినవారు ఏం చేస్తారో, ఎప్పటికి చేస్తారో, చూద్దాం. ఉరిమి ఉరిమి ఉద్యోగులపైనా? చదవేస్తే ఉన్న మతి పోయిందన్నట్టు తయారవుతోంది ప్రభుత్వాల పరిస్థితి. నియామకాలు లేవు. ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టు పద్ధతి, అరకొర జీతాలు, నెలల తరబడి ఆలస్యాలు, వాగ్దాన భంగాలు. అడిగితే నిర్బంధాలు. అంగన్వాడీ, ఆశా, మెప్మా, యానిమేటర్లు, స్కీమ్ వర్కర్లు, వలంటీర్లు ఇలా అన్నీ పోరాటాలే. తాజాగా అంగన్వాడీలపై పోలీసుల అర్ధరాత్రి దాడి చూశాం. ఇప్పుడు ఆ సమస్యలు లేకుండా ఓ కమిషన్ గొప్ప ఉపాయం కనిపెట్టింది. అసలు ఉద్యోగాలిస్తే కదా ఈ సమస్యలు. ఆ బెడద వద్దంటే అసలు ఉపాధ్యాయుల నియామకాలే వద్దట. తెలంగాణ విద్యా కమిషన్ టీచర్లకు పర్మినెంట్ ఉద్యోగం వుండవద్దని సిఫార్సు చేసింది. ప్రమోషన్ వుండకూడదని చెప్పింది. హెడ్ మాస్టర్లు, ప్రిన్సిపాళ్లు వంటి పోస్టులలో టీచర్లు ఉండకూడదని తేల్చి చెప్పింది. క్రమపద్ధతిలో జీతాల పెంపు నిలిపేయాలని కూడా గొప్ప సిఫార్సు చేసింది. వీటిపై ఉపాధ్యాయ సంఘాలు రాజకీయ పార్టీలు మండిపడ్డాయి. ఈ సిఫార్సులు ఎంతగా షాక్ చేశాయంటే ప్రభుత్వం కూడా విడగొట్టుకోవలసి వచ్చింది. అనేక కమిషన్లలో అదొకటి మాత్రమేననీ తాము మళ్ళీ చర్చలు జరుపుతామని వివరించారు మొత్తానికి చైర్మన్‌గా వున్న మాజీ ఎంపీ కేశవరావు. అయినా నమ్మేదెలా?

# ఊరి బడిని కాపాడుకుందాం : యుటిఎఫ్

పల్లె వెలుగు



బద్వేలు పేదలకు నాణ్యమైన ప్రభుత్వ విద్య అందాలంటే ఊరి బడిని కాపాడుకోవాల్సిందేనని యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయ కుమార్, పాలెం మహేష్‌బాబు పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యుటిఎఫ్ ఆధ్వర్యంలో 'ప్రభుత్వ బడిలోనే విద్యార్థులను చేర్పిద్దాం-ఊరి బడిని కాపాడుకుందాం' అనే అశంపై ప్రాంతీయ సదస్సును నిర్వహించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల సర్వతోన్ముఖాభివృద్ధికి పాటుపడుతూ, అత్యుత్తమ పౌరులుగా తీర్చిదిద్దిన ప్రభుత్వ పాఠశాలలు నేడు పాలకుల విధానాల ఫలితంగా సంక్షోభంలో కొట్టుమిట్టాడు తున్నాయన్నారు. ఎన్నికలకు ముందు ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణే లక్ష్యంగా హామీలిస్తున్న పాలకవర్గాలు గద్దెనెక్కాక హామీలను విస్మరిస్తూ ప్రభుత్వ విద్యను ప్రమాదంలోకి నెడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశ్యారు. సేవా రంగమైన ప్రభుత్వ బడుల నిర్వహణ బాధ్యతల నుంచి పాలకులు క్రమేపి తప్పుకుంటున్నారని ఆరోపించారు. జిఒ 117ను రద్దుచేసి ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షిస్తామని హామీ ఇచ్చారన్నారు. తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత జిఒ 117 స్థానంలో జిఒ 20ని అమలు చేశారే తప్ప విధానాల్లో మాత్రం మార్పు లేదన్నారు. పాలకవర్గాలు విద్యారంగ నిర్వహణ బాధ్యతల నుండి తప్పుకునేందుకు ఉద్దేశపూర్వకంగా ఉపాధ్యాయులను బోధనకు దూరం చేస్తూ నిరంతరం బోధనేతర కార్యక్రమాలలో భాగస్వాములను చేస్తున్నారన్నారు. ప్రభుత్వ బడులు మూతపడితే పేద, బడుగు, బలహీనవర్గాలు విద్యకు దూరమ వుతారని ఆవేదన వ్యక్తం చేశారు.

# నారీ.. నవశకానికి వారధి: పాలనలో పదును -ప్రగతిలో మెరుపు!'









నాడు వంటింటి కుందేలు.. నేడు అంతరిక్షంలో మేధావి. నాడు అబల.. నేడు సకల కళా వల్లభ. కాలం మారింది, కట్టుబాట్లు వీడాయి. అడుగు బయటపెడితే ఏమవుతుందో అన్న భయం నుంచి, అడుగు పెడితే విజయం వరిస్తుందనే ధైర్యం వరకు మహిళ ప్రయాణం ఒక అద్భుత కావ్యం. నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా, సమాజ గమనాన్ని మారుస్తున్న ఆ 'మహా శక్తి'కి అక్షర నీరాజనం. ప్రభుత్వ సారథ్యంలో.. పాలనలో 'పెన్' పవర్! ఒకప్పుడు నిర్ణయాలు తీసుకునే చోట పురుషుల ఆధిపత్యం ఉండేది. కానీ నేడు సీన్ మారింది. పంచాయతీ సర్పంచ్ నుండి పార్లమెంట్ సభ్యుల వరకు, కలెక్టర్ల నుండి క్యాబినెట్ మంత్రుల వరకు మహిళలు 'పాలన' అంటే ఎలా ఉంటుందో చూపిస్తున్నారు. నిర్ణయాత్మక శక్తి: ఫైళ్లపై సంతకం చేసే వేళ్లలో ఇప్పుడు ఆత్మవిశ్వాసం ఉట్టిపడుతోంది. సమస్యలను పరిష్కరించడంలో పురుషులకు తీసిపోని విధంగా, సున్నితత్వంతో కూడిన కఠిన నిర్ణయాలు తీసుకుంటూ ప్రభుత్వాన్ని సమర్థవంతంగా నడిపిస్తున్నారు. నీతి, నిజాయితీ: పరిపాలనలో అవినీతికి తావులేకుండా, పారదర్శకమైన వ్యవస్థను నిర్మించడంలో మహిళా అధికారులు సరికొత్త రికార్డులు సృష్టిస్తున్నారు. ఆర్థిక స్వావలంబన: ఇంటి బడ్జెట్ నుండి ఐటి హబ్ వరకు! నేటి మహిళ కేవలం జీతం తీసుకునే ఉద్యోగి మాత్రమే కాదు, వందల మందికి జీతాలు ఇచ్చే 'ఎంటర్‌ప్రెన్యూర్' (వ్యాపారవేత్త). ఉద్యోగ ప్రస్థానం: సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లుగా కోడింగ్ రాస్తున్నారు, డాక్టర్లుగా ప్రాణాలు పోస్తున్నారు, పైలట్లుగా ఆకాశాన్ని శాసిస్తున్నారు. వ్యవసాయం నుండి ఐటి వరకు: పొలంలో ట్రాక్టర్ నడుపుతూనే, మరోవైపు మల్టీ నేషనల్ కంపెనీలకు సిఈఓ లుగా వ్యవహరిస్తూ దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలుస్తున్నారు. మల్టీ టాస్కింగ్: అలుపెరుగని ప్రయాణం.. సగటు మహిళ రోజువారీ దినచర్యను గమనిస్తే ఆమె ఎంత గొప్ప మేనేజరో అర్థమవుతుంది. కుటుంబ బాధ్యత: తెల్లవారుజామునే లేచి పిల్లల బాధ్యతలు, ఇంటి పనులు చూసుకోవడం. వృత్తి ధర్మం: ఆఫీసులో టార్గెట్లను రీచ్ అవ్వడం, టీమ్స్ ని లీడ్ చేయడం. సామాజిక స్పృహ: సమాజంలో జరుగుతున్న అన్యాయాలపై గళం విప్పడం. ఇన్ని బాధ్యతలను మోస్తూ కూడా ఆమె ముఖంలో చిరునవ్వు చెదరదు. ఇదే ఆమె అన్వేషిత జ్వాల! "స్త్రీ గౌరవించబడే చోట దేవతలు కొలువై ఉంటారు అన్నది పాత మాట.. స్త్రీ సాధికారత సాధించిన చోట అభివృద్ధి పరుగులు తీస్తుంది అన్నది నేటి సత్యం." నేటి డిమాండ్: సమాన గౌరవం, సంపూర్ణ భద్రత మహిళలు అన్ని రంగాల్లో దూసుకుపోతున్నా, వారికి ఇంకా దక్కాల్సినవి కొన్ని ఉన్నాయి. పని ప్రదేశాల్లో సమాన వేతనం, రాత్రిపూట కూడా నిర్భయంగా తిరగగలిగే భద్రత, ఇంట్లోనూ బయటా లభించే గౌరవం ఆమె హక్కు. ఆమెను 'అబల'గా చూడటం మానేసి, 'ప్రబల' శక్తిగా గుర్తించినప్పుడే ఈ మహిళా దినోత్సవానికి నిజమైన సార్థకత లభిస్తుంది. ముగింపు ఆమె ఒక సముద్రం.. అందులో సహనం ఉంది, అలలంత వేగం ఉంది. ఆమె ఒక అగ్ని శిఖ.. అన్యాయాన్ని కాల్చేసే శక్తి ఉంది. అడ్డంకులను మైలురాళ్లుగా మార్చుకుంటూ సాగిపోతున్న ప్రతి మహిళా మూర్తికి వందనం. నీ ప్రయాణం నిరంతరాయం.. నీ విజయం అజరామరం! అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలతో...



నాగేంద్ర పల్లె వెలుగు కర్నూలు బ్యూరో
9490974408

# కర్నూలు జిల్లా వ్యాప్తంగా "మెగా కార్డన్ సెర్చ్ ఆపరేషన్ డే "





**మాదకద్రవ్యాల ను పూర్తిగా అరికట్టే దిశగా "ఆపరేషన్ వజ్రప్రహార్" లో భాగంగా విస్తృత తనిఖీలు.**

**సరైన పత్రాలు లేని 76 వాహనాలు స్వాధీనం**


**35 లిక్కర్ బాటిల్స్ సీజ్.**

**ఒక బ్రైండ్ ఓవర్ కేసు నమోదు.**

**1000 లీటర్ల నాటు సారా బెల్లం ఊట మరియు 300 లీటర్ల నాటుసారా ధ్వంసం**

పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :

కర్నూలు జిల్లాలో మాదకద్రవ్యాల నియంత్రణకు చేపట్టిన ప్రత్యేక కార్యక్రమం "ఆపరేషన్ వజ్రప్రహార్" లో భాగంగా రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా ఐపియస్ ఆదేశాల మేరకు ఈగల్ ఐజి ఆకే రవి కృష్ణ ఐపియస్ పర్యవేక్షణలో, కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆధ్వర్యంలో జిల్లాలోని అన్ని పోలీసు సబ్ డివిజన్‌లలో ఈ రోజు మెగా కార్డన్ & సెర్చ్ ఆపరేషన్ విస్తృతంగా నిర్వహించారు. మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా మరియు సంబంధిత నేరాలను అరికట్టడమే లక్ష్యంగా ఈ తనిఖీలు చేపట్టారు. అడిషనల్ ఎస్పీలు, డిఎస్పీలు, సిఐలు, ఎస్సైలు , పోలీసు సిబ్బంది మొత్తం 240 మంది పాల్గొన్నారు. విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. వాహనాలను ,అనుమానాస్పద వ్యక్తులను తనిఖీలు చేశారు. మొత్తం 870 మంది వ్యక్తులను మరియు 345 వాహనాలను తనిఖీలు చేశారు. సరైన పత్రాలు లేని 76 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. 35 లిక్కర్ బాటిల్స్ ను సీజ్ చేశారు. ఒక బ్రైండ్ ఓవర్ కేసు నమోదు చేశారు. 1000 లీటర్ల నాటు సారా బెల్లం ఊట ను , 300 లీటర్ల నాటుసారా ను ధ్వంసం చేశారు . పోలీసు అధికారులు ప్రజలకు మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే ఆరోగ్య, సామాజిక , చట్టపరమైన దుష్పరిణామాల గురించి అవగాహన కల్పించారు. గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేస్తుందని, కుటుంబ వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతుందని వివరించారు. ప్రజలు తమ పరిసర ప్రాంతాల్లో గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే ఏపీ జూూ+ూజు టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు సమాచారం అందించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. సమాచారం ఇచ్చే వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా పోలీసు అధికారులు, సిబ్బంది మరియు ప్రజలతో కలిసి మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడాలని ప్రతిజ్ఞ చేశారు. సమాజాన్ని డ్రగ్స్ రహితంగా మార్చడంలో ప్రజల సహకారం ఎంతో ముఖ్యమని ఈ సందర్భంగా పోలీసు అధికారులు పేర్కొన్నారు. మాదకద్రవ్యాల ను పూర్తిగా అరికట్టే దిశగా "ఆపరేషన్ వజ్రప్రహార్" లో భాగంగా ఇలాంటి దాడులు నిరంతరం కొనసాగుతాయని





పోలీసు అధికారులు తెలిపారు. ప్రజల సహకారంతో డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా, కర్నూలు డిఎస్పీ బాబు ప్రసాద్, పత్తికొండ డిఎస్పీ వెంకట్రామయ్య, ఎమ్మిగనూరు ఇంచార్జ్ డిఎస్పీ ఉపేంద్రబాబు , సిఐలు, ఎస్సైలు , పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల భాగంగా మహిళా పోలీసులకు ఆటల పోటీలు






**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**

అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల సందర్భంగా కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు కర్నూలు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా పర్యవేక్షణలో మహిళల్లో ఐక్యత, ఆత్మవిశ్వాసం మరియు ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించే ఉద్దేశంతో మహిళా పోలీసు అధికారులకు , సిబ్బందికి శనివారం కర్నూలు జిల్లా పోలీస్ కార్యాలయంలోని పరేడ్ మైదానంలో ఆటల పోటీలు నిర్వహించారు.టగ్ ఆఫ్ వార్ , షాట్ పుట్ త్రో బాల్, టెన్నికాయిట్ మ్యూజికల్ చెయర్స్ వంటి ఆటల పోటీలు నిర్వహించారు .నిత్యం పోలీసు విధుల్లో ఉండే పోలీసులకు ఒత్తిడిని తగ్గించేందుకు క్రీడలు చాలా దోహదపడతాయని, ఇవి మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని పోలీసు అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా, మహిళా పి ఎస్ సి ఐ రామయ్య నాయుడు, డి టి ఆర్ బి సి ఐ ఆదిలక్ష్మి, ఆర్ఐ నారాయణ, ఆర్ ఎస్ ఐ మహాలక్ష్మి, ఏ ఆర్, శక్తి టీం, హోంగార్డ్స్ మహిళా పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

**పల్లె వెలుగు**

ప్రజాశక్తి బొబ్బిలి: మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని సీనియర్ సివిల్ జడ్జి హేమస్రవంతి జానకీరామ్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎం.రోహిణిరావు, స్పార్క్ సొసైటీ అధ్యక్షురాలు టిపి భవానీ అన్నారు. స్థానిక ఎన్‌టిఒ కార్యాలయంలో శనివారం మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలన్నారు. మహిళలు ఇంటికి పరిమితం కాకుండా సాంకేతిక, రాజకీయ, విద్యా రంగాలలో అభివృద్ధి చెందుతున్నారని చెప్పారు. బాల్య వివాహాలు నివారణకు పని చేయాలని కోరారు. మహిళా శక్తి సమాజ నిర్మాణంలో కీలకపాత్ర పోసిస్తుందన్నారు. కార్యక్రమంలో ఎన్‌టిఒ పివి పద్మనాభం, మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.రామభద్రపురం: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆరికతోటలో శనివారం కిట్టీపార్టీ మహిళా మండలి సభ్యులు సమావేశమై ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. కిట్టీ పార్టీ సభ్యులంతా మూకుమ్మడిగా గీతా పారాయణం, లలితా సహస్రనామాలు పటించారు. ఆట పాటల్లో గెలుపొందిన మహిళలకు వంట సామాగ్రి పంచిపెట్టారు. కొత్తవలస: అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని వీరభద్రపురం ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు జి.వెంకటనాయుడు ఆధ్వర్యంలో మహిళా ఉపాధ్యాయులు మిడతాన శ్రావణిని సన్మానించారు. పాఠశాల ప్రాంగణంలోనే ఉన్న అంగన్వాడీసెంటర్ ఉపాధ్యాయులను సత్కరి ంచారు. మహిళలను గౌరవించే పూజించే సాంప్రదాయం మన భారతదేశంలో ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. నెల్లిమర్ల: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని కళాశాలలో బహుమతులు పంపిణి చేశారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.రేఖ చేతుల మీదుగా మొదటి బహుమతి గెలుచుకున్న యూనివర్సిటీ స్థాయి విద్యార్థినిలకు పదివేల రూపాయలు చొప్పున నగదు బహుమతి కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ పి.జయలక్ష్మి అందించారు. యూనివర్సిటీ స్థాయిలో వెయిట్ లిఫ్టింగ్‌లో మొదటి బహుమతి గెలుచుకున్న జి.శ్రావణి, హైజంప్‌లో మొదటి బహుమతి గెలుచుకున్న డి. నీలిమలకు సూర్య శిరీష నగదు అందించగా నగదు బహుమతిని అందుకున్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని ఉత్తమ క్రీడాకారుణులను అభినందించారు. చీపురుపల్లి: అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని శనివారం మండలంలోని రామలింగాపురం ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులకు ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో ఆటవిడుపు కార్యక్రమాన్ని నిర్వహించారు. నిరంతరం శ్రమ చేస్తూ కుటుంబం కోసం అహర్నిశలు కష్టపడుతున్నా తల్లులకు వాళ్ళ పిల్లలే ఆటలు పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో విజేతలకి 'వైభవ్ జ్యువలరీ విజయనగరం వారి సహకారంతో సుమారు 5 వేలు రూపాయలు విలువ చేసే బహుమతులను వైపిసి మండల నాయకులు ఇప్పిలి అనంత్ చేతులు మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రదానోపాధ్యాయిని గొర్లె పద్మావతి, ఉపాధ్యాయులు బి.బ్యూలా, ఏ.



రాధాకుమారి, ఎం అప్పారావు, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు. శృంగవరపుకోట: మండలంలోని మామిడిపల్లి వద్ద గల సెంట్ మేరీ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ప్రిన్సిపాల్ తాండ్రంగి గంగాభవాని ఆధ్వర్యంలో మహిళ దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లులకు పాఠశాల మహిళ ఉపాధ్యాయులకు ఆటలు పోటీలను నిర్వహించారు. భవానీనగర్‌లో గల శ్రీగౌరీ విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటకశాఖ బోర్డ్ డైరెక్టర్ ఇందుకూరి సుధారాణి పాల్గొనగా ఆమెను సత్కరించారు. పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళ ఉపాధ్యాయులను ప్రిన్సిపాల్ అభినందించారు.ఘనంగా జె ఎన్ టి యు లో మహిళా దినోత్సవం వేడుకలువిజయనగరంటౌన్ : జెఎన్‌టియు జివిలో ఉమెన్ ఎంపవర్‌మెంట్ అండ్ గ్రీవెన్స్ సెల్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విసి వివి సుబ్బారావు మాట్లాడుతూ స్త్రీ అన్ని రంగాలలో రాణిస్తున్నారని, భవిష్యత్తులో ఇంకా ఎన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ బి.దేవి మాధవి, రిజిస్ట్రార్ జి.జయసుమ, సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ బి.నళిని పాల్గొన్నారు. ఆదిత్య కళాశాలలో గాంధీ స్మారక నిధి ఆధ్వర్యాన ఏర్పాటుచేసిన వేడుకల్లో డిఎంహెచ్ఒ ఎస్.జీవనరాణి, జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి జ్యోతిశ్రీ మాట్లాడారు. కార్యక్రమంలో విద్యాశాఖ ఎడి అరుణజ్యోతి, డాక్టర్ జె.సుధ, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రొంగలి పోతన్న, గాంధీ స్మారక నిధి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి కర్రోతు సత్యం, మజ్జి కాంతారావు పాల్గొన్నారు. సీతం కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్‌పి బొత్స ఝాన్సీ లక్ష్మి, సత్య గ్రూప్ పాలకమండలి సభ్యులు డాక్టర్ బొత్స అనూష.. వివిధ రంగాలకు చెందిన అత్యుత్తమ కృషి చేసిన మహిళలను గుర్తించి సత్కరించారు. కార్యక్రమంలో ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ బి.దేవి మాధవి, రిజిస్ట్రార్ జి.జయసుమ, సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ బి.నళిని పాల్గొన్నారు. ఆదిత్య కళాశాలలో గాంధీ స్మారక నిధి ఆధ్వర్యాన ఏర్పాటుచేసిన వేడుకల్లో డిఎంహెచ్ఒ ఎస్.జీవనరాణి, జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి జ్యోతిశ్రీ మాట్లాడారు. కార్యక్రమంలో విద్యాశాఖ ఎడి అరుణజ్యోతి, డాక్టర్ జె.సుధ, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రొంగలి పోతన్న, గాంధీ స్మారక నిధి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి కర్రోతు సత్యం, మజ్జి కాంతారావు పాల్గొన్నారు. సీతం కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్‌పి బొత్స ఝాన్సీ లక్ష్మి, సత్య గ్రూప్ పాలకమండలి సభ్యులు డాక్టర్ బొత్స అనూష.. వివిధ రంగాలకు చెందిన అత్యుత్తమ కృషి చేసిన మహిళలను గుర్తించి సత్కరించారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ మజ్జి శశిభూషణరావు, ప్రిన్సిపల్ డి.వి.రామమూర్తి పాల్గొన్నారు.విజయనగరంకోట : నారాయణ పబ్లిక్ స్కూల్లో కరస్పాండెంట్ ఎం.నారాయణ రావు ఆధ్వర్యాన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహిళా ఉపాధ్యాయులను సత్కరించారు. పోరాటంతోనే మహిళలకు సమాన హక్కులు బొండపల్లి: పోరాటంతోనే మహిళలకు సమాన హక్కులు సాధించగలమని శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ వి.లక్ష్మి అన్నారు. మండలంలోని గొట్లాం బీసీ కాలనీలో ర్యాలీ, సదస్సు నిర్వహించారు. ఆర్ రవణమ్మ అధ్యక్షతన జరిగిన సదస్సులో లక్ష్మి మాట్లాడుతూ మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం అనేక మంది మహిళ కార్మికులు పోరాట ఫలితంగా వచ్చిందన్నారు. 1857 అమెరికా న్యూయార్క్ నగరంలో బట్టల మిల్లులో పనిచేస్తున్న మహిళా కార్మికులు మహిళలకు ఓటు హక్కు కల్పించాలని, పని గంటలు తగ్గించాలని, పని ప్రదేశాల్లో మెరుగైన సౌకర్యాలు, వేతనాలు పెంపు, వారానికి ఒకరోజు సెలవు కావాలని డిమాండ్ చేస్తూ పోరాటం చేశారని, ఈ పోరాటంలో 146 మంది మహిళా కార్మికులు చనిపోవడంతో పాటు ప్రపంచ వ్యాప్తంగా కార్మికులందరూ పోరాటం చేయడంతో వేరే గత్యంతరం లేక 1977లో మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని మహిళలు హక్కులు దినంగా జరపాలని ఐక్యరాజ్యసమితి ప్రకటించిందని గుర్తు చేశారు. దేశంలో అసంఘటిత రంగంలో పనిచేస్తున్న మహిళా కార్మికుల సంఖ్య రోజురోజుకీ పెరుగుతుందన్నారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం కనీస వేతనాలు అమలు చేయకపోవడం వల్ల పెరిగిన ధరలు కనుగుణంగా వేతనాలు పెరగకపోవడం వల్ల అప్పులతో కుటుంబాల్ని కార్మికుల నెట్టుకు వస్తున్నారని అన్నారు. గృహ హింస, పని ప్రదేశాల్లో లైంగిక వేధింపుల నిరోధక కమిటీ, ఎన్ని చట్టాలు వచ్చినా మహిళలకు రక్షణ కల్పించే పరిస్థితుల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని అని తెలిపారు. ఈ కార్యక్రమంలో విఎల్ నరసమాంబ, ఎం.రవణమ్మ, పి.కుమారి, టి.కనకమహాలక్ష్మి మహిళలు పాల్గొన్నారు.పూసపాటిరేగ: మండల కేంద్రంలో శనివారం సిఐటియు ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని మహిళల హక్కులు, సంక్షేమం సమానత్వంపై చర్చించారు. సిఐటియు జిల్లా అధ్యక్షుడు టి.వి. రమణ మాట్లాడుతూ మహిళలు సమాజంలో అన్ని రంగాల్లో ముందుకు రావాలని, ముఖ్యంగా ఆర్థికంగా బలపడాల్సిన అవసరం ఉందని అన్నారు. మహిళలకు సరైన అవకాశాలు కల్పిస్తే వారు కుటుంబం మాత్రమే కాక సమాజ అభివృద్ధిలో కూడా కీలక పాత్ర పోషిస్తారని చెప్పారు. మహిళల ఉపాధి అవకాశాలు పెంచడం, అంగన్వాడీ కార్మికులు, ఆశా వర్కర్లు, రైతు మహిళల సమస్యలను పరిష్కరించడం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు బచ్చల సూర్యనారాయణతో పాటు రైతు సంఘం ప్రతినిధులు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు స్థానిక మహిళలు పాల్గొన్నారు.

# వైద్యుల నిర్లక్ష్యం..గర్భిణి మృతి

**పల్లె వెలుగు**



-మదనపల్లె అర్బన్ నిండు గర్భిణీ కాన్పు కోసం మదనపల్లెలోని సన్ షైన్ ఆస్పత్రికి కాన్పు కోసం వచ్చింది. రూ.వేలల్లో ఫీజులు చెల్లించి ఆసుపత్రిలో చేరారు. గర్భం దాల్చిన నాటి నుండి అదే ఆస్పత్రిలో క్రమం తప్పకుండా పరీక్షలు చేయించుకుంటోంది. కాన్పు చేస్తామని ఆసుపత్రిలో చేర్చుకున్న వైద్యులు నిర్లక్ష్య వైద్యంతో నిండు గర్భిణి మృతికి కారణమయ్యారు. తల్లిబిడ్డను క్షేమంగా అప్పగిస్తారనుకున్న కుటుంబ సభ్యులకు మృతదేహాన్ని అప్పగించడంతో కన్నీరు మున్నీరుగా విల పించారు. తల్లిబిడ్డను అన్యాయంగా చంపేశారని ఆందోళన చేశారు. మృతురాలి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు.. వాల్మీకిపురం పట్టణానికి చెందిన గాయత్రి డాక్టర్ సాజిదాబేగం వద్ద క్రమం తప్పకుండా పరీక్షలు చేయించుకుంది. శనివారం నొప్పులు రావడంతో కాన్పు నిమిత్తం కుటుంబ సభ్యులు మధ్యాహ్నం 12:30 గంటలకు ఆస్పత్రికి తీసుకొచ్చారు. పరీక్షించిన డాక్టర్ సాజిదాబేగం కాన్పు చేస్తామని మొదట రూ.20 వేలు కట్టించుకున్నారు. తరువాత నిర్లక్ష్యం చేస్తూ కాన్పు చేయలేదు. మధ్యాహ్నం 2:30 గంటలకు పిలిచి కాన్పు చేయలేమని, బయటకు తీసుకెళ్లాలని డాక్టర్ సాజిదాబేగం, డాక్టర్ ఫహీంనవాజ్ చెప్పారు. ఇప్పుడు చెబితే ఎలా సార్‌ఢ ఎక్కడికెళ్లాలని ఆందోళనలో ఉండగా గంట సమయం అయిపోయింది. ఇంతలోనే గర్భిణీ మృతి చెందిందని, తీసుకెళ్లాలని చెప్పడంతో ఒక్కసారిగా కుటుంబ సభ్యులు షాక్ గురయ్యారు. ఇక్కడే నెలనెలా పరీక్షలు చేయించుకుంటున్నాం, కాన్పు కూడా చేస్తామని చెప్పి ఇప్పుడు చనిపోయిందని చెబుతారా అంటూ కన్నీటి పర్యంతమయ్యారు. వైద్యులు మాత్రం ఆమెకు టిఏబి, షుగర్, బిపి వంటి ఆరోగ్య సమస్యలున్నాయని, ఈ క్రమంలో కాన్పు కష్టమై చనిపోయిందని నింపాదిగా చెప్పడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగారు. సమాచారం అందుకున్న రెండో పట్టణ సిఐ నాగేశ్వర్ రావు ఆస్పత్రి వద్దకు చేరుకుని సంఘటన గల వివరాలను సేకరించారు. ఫిర్యాదు చేస్తే కేసు నమోదు చేస్తామన్నారు. కాన్పు కోసం వచ్చిన నా బిడ్డను పొట్టన పెట్టుకున్నారని మృతురాలి తల్లి సుధారాణి అన్నారు. తల్లిబిడ్డ మృతికి డాక్టర్ షాజిదాబేగం కారణమని, మాకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఎంత డబ్బు అయినా ఖర్చు పెడుతాం, నా బిడ్డను నాకు తెచ్చివ్వండన్నారు. ఇలాంటి వైద్యులపై కఠిన చర్యలు తీసుకుంటే మాలాంటి వారికి అన్యాయం జరగదన్నారు.


## మహిళలకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలి : సిఐటియు

**పల్లె వెలుగు**



మదనపల్లె అర్బన్ మహిళలకు సమాజంలో ప్రాధాన్యత కల్పించాలని, మున్సిపల్ మహిళా కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రెండోరోజు శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సభ్యులు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు ఐటియుసి సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ డివిజన్ కన్వీనర్ కృష్ణమూర్తి ధర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఐటియు పట్టణ కన్వీనర్ రామకృష్ణ, ఐటియుసి కృష్ణమూరి మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటున్న ప్రభుత్వం కేవలం ప్రచార ఆర్భాటాలకే పరిమితం కాకుండా మహిళలకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ముఖ్యంగా మున్సిపల్ శాఖలో పని పనిచేస్తున్న మహిళా కార్మికులు పలు సమస్యలు ఎదొర్కొంటున్నారని, వాటిని పరిష్కరించాలన్నారు. విధుల్లో చురుగ్గా పాల్గొన్న మహిళా కార్మికులకు ప్రోత్సాహ బహుమతులు అందజేసి ప్రోత్సహించాలన్నారు. మహిళలు ఎదొర్కుంటున్న సమస్యలను తెలుసుకోవడానికి ఫిర్యాదుల కమిటీలు ఏర్పాటు చేసి, అందులో మున్సిపల్ కార్మికులను సభ్యులుగా చేర్చాలని డిమాండ్ చేశారు. మహిళ కార్మికులు ఉదయం నుంచి సాయంత్రం వరకు పనులు చేస్తున్నా సరైన గుర్తింపు లేదని, అత్యవసర పరిస్థితుల్లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. మస్టర్ పాయింట్ల వద్ద మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలన్నారు. మహిళ కార్మికులను చులకన భావంతో చూస్తూ దాడులు, వేధింపులు, బెదిరింపులకు పాల్పడుతున్నారని, ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుని, మరోసారి పునరావృతం కాకుండా తగిన శిక్షలు అమలు చేయాలన్నారు. మహిళా కార్మికులకు ప్రభుత్వంపై నమ్మకం కలిగేలా భరోసా కల్పించాలన్నారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ ప్రమీలకు వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో ఎపిమున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సభ్యులు రాజు, గోపాల్, కృష్ణ, శ్రీరాములు, తులసమ్మ, మంజుల పాల్గొన్నారు.

## విద్యతోనే అభివృద్ధి -ఎఐజి సత్తిబాబు



పరీక్ష సామగ్రి అందజేస్తున్న ఎఐజి సత్తిబాబు

**ఉప్పలగుప్తం**

విద్యతోనే అభివృద్ధి సాధ్యమన్న అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ప్రతి ఒక్క విద్యార్థి పాటించి పట్టుదలతో చదివి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని ఐపిఎస్ అధికారి, ఎఐజి మోకా సత్తిబాబు సూచించారు. శనివారం భీమనపల్లి సాంఘిక సంక్షేమ హాస్టల్ లో చదువుతున్న విద్యార్థులకు ఎఐజి సత్తిబాబు విద్యకున్న విలువలను గురించి అవగాహన కల్పించారు. సర్పంచ్ పెయ్యల రాజ్ కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమం లో ఎన్.కొత్తపల్లికి చెందిన దళిత నాయకుడు దోనిపాటి అశోక్ టెన్త్ పరీక్షలకు సిద్ధమవు తున్న హాస్టల్ విద్యార్థులకు పరీక్షా సామగ్రిని సమకూర్చారు. వీటిని ఎఐజి సత్తిబాబు విద్యార్థులకు అందజేశారు విద్యను ప్రోత్సహి స్తున్న అశోక్‌ను ఎఐజి సత్తిబాబు అభినంది ంచారు.

## ఘనంగా శ్రీ భక్త కనకదాసు విగ్రహ ప్రతిష్టాపన..పాల్గొన్న గోరంట్ల మాధవ్





**హోళగుంద పల్లె వెలుగు మార్చి 07**

హొళగుంద మండలం హెబ్బటం గ్రామంలో పెద్దల ఆధ్వర్యంలో శ్రీ భక్త కనకదాస్ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం శనివారం అత్యంత భక్తిశ్రద్ధలతో మరియు ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా నిర్వహించబడింది. గ్రామంలోని పెద్దలు, భక్తులు మరియు యువత కలిసి ఈ కార్యక్రమాన్ని ఎంతో భక్తి భావంతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హిందూపురం మాజీ పార్లమెంట్ సభ్యులు గోరంట్ల మాధవ్ హాజరయ్యారు. గ్రామానికి చేరుకున్న ఆయనకు గ్రామ ప్రజలు పూలమాలలు వేసి, ఘన స్వాగతం పలికారు. అనంతరం గోరంట్ల మాధవ్ శ్రీ భక్త కనకదాస్ విగ్రహానికి పూలమాల సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొని భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తి గీతాలు, ప్రార్థనలతో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గ్రామ అభివృద్ధి మరియు సామాజిక ఐక్యతకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ప్రేరణనిస్తాయని గోరంట్ల మాధవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ జడ్పిటిసి అయ్యాలప్ప, ఎస్.కే గిరి, గ్రామస్తులు ఆనంద్ గిరి, శ్రీను, నందీష్, రంగస్వామి, శంబులింగ, మౌనేష్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమం అనంతరం గ్రామ పెద్దలు మరియు భక్తులు కలిసి గోరంట్ల మాధవ్‌ను సన్మానించి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

## టిపియూఎస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**ముఖ్య అతిథి:**

**జిల్లా విద్యాశాఖ అధికారి ఏ. సిద్దార్థ రెడ్డి**



**ములుగు జిల్లా బ్యూరో మార్చి 7 ( పల్లె వెలుగు )**

ములుగు జిల్లాలోని జడ్.పి.హెచ్.ఎస్ గర్ల్స్ పాఠశాలలో టిపియూఎస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి ఏ. సిద్దార్థ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేపటి తరం శక్తివంతమైన సమాజంగా ఎదగాలంటే మహిళల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. మహిళల సాధికారత ద్వారానే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న మహిళలందరికీ ఆయన అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి టిపియూఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు వాంకుడోటి జ్యోతి అధ్యక్షత వహించారు. ఆమె మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. చరిత్రలో శివాజీ మహారాజు వంటి మహానుభావులను, రాణి రుద్రమదేవి వంటి వీరనారులను తీర్చిదిద్దింది కూడా మహిళలేనని పేర్కొన్నారు. నేటి సమాజంలో ప్రతి మహిళ ఒక శివాజీని తయారు చేసే స్థాయికి ఎదగాలని పిలుపునిచ్చారు. స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పుష్ప మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఆవిర్భావం, మహిళా హక్కుల సాధనకు జరిగిన పోరాటాల గురించి వివరించారు. మహిళలు తమ హక్కులను తెలుసుకొని వాటిని సాధించుకోవడానికి ఎక్కడా వెనుకడుగు వేయకూడదని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో టిపియూఎస్ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి గోనె రవీందర్, కోశాధికారి రాజు రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు గొల్ల కుమార్, ఏ. సంపత్, బద్రు నాయక్, కొత్తపెల్లి పోషణ వెంకటలక్ష్మి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ములుగు జిల్లాలోని ప్రతి మండలం నుంచి వృత్తి నిబద్ధత, సమయపాలన, విద్యార్థుల భవిష్యత్తు కోసం చేస్తున్న సేవలను పరిగణనలోకి తీసుకొని ఎంపిక చేసిన ఉత్తమ మహిళ ఉపాధ్యాయులను టిపియూఎస్ ములుగు జిల్లా శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఘనంగా సన్మానించారు.

## జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సీనియర్ మహిళా నాయకురాలు పోతిరెడ్డి కృష్ణమ్మకు ఘన సన్మానం

**పోరుమామిళ్ల మార్చి 7 ( పల్లె వెలుగు )**





జాతీయ మహిళా దినోత్సవాన్ని(పురస్కరించుకుని సీనియర్ మహిళా నాయకురాలు పోతిరెడ్డి కృష్ణమ్మను కృష్ణ శారద డిగ్రీ కళాశాల విద్యార్థినులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినులు ఆమె సేవలను ప్రశంసిస్తూ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కృష్ణమ్మ మాట్లాడుతూ, 1970 సంవత్సరంలో కడపకు చెందిన కోటిరెడ్డి రామసుబ్బమ్మ శిష్యురాలిగా ఆమె మార్గదర్శకత్వంలో పనిచేయడం ప్రారంభించానని తెలిపారు. మహిళలు సమాజంలో ఆదర్శంగా నిలవాలి, రాజకీయాల్లో ముందుకు రావాలని రామసుబ్బమ్మ ఇచ్చిన ప్రేరణతో ప్రజాసేవలోకి వచ్చినట్లు పేర్కొన్నారు. ఆ తర్వాత శంకవరం కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షురాలిగా, శంకవరం గ్రామ పంచాయతీ సర్పంచిగా సేవలందించినట్లు చెప్పారు. అలాగే కడప జిల్లా మహిళా మండలి ఫెడరేషన్ అధ్యక్షురాలిగా, సెంట్రల్ సోషల్ వెల్ఫేర్ బోర్డు కడప జిల్లా సభ్యురాలిగా రెండుసార్లు పనిచేసినట్లు తెలిపారు.భారత్ సేవా సమాజ్ రాష్ట్ర అధ్యక్షురాలిగా, కడప జిల్లా హరిజన సేవా సంఘం అధ్యక్షురాలిగా, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యురాలిగా కూడా బాధ్యతలు నిర్వహించినట్లు వెల్లడించారు. అదనంగా ఆంధ్రప్రదేశ్ మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలిగా, ఆచార్య ఎన్.జి. రంగ అగ్రికల్చరల్ యూనివర్సిటీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అడ్వైజరీ కమిటీ బోర్డు సభ్యురాలిగా, జిల్లా మైత్రి సంఘం సభ్యురాలిగా కూడా సేవలందించినట్లు తెలిపారు.మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి హయాంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉమెన్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు నిర్వహించినట్లు చెప్పారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు అనేక పదవుల్లో నిస్వార్థంగా పనిచేస్తూ ప్రజలకు సేవలందించడం తనకు గర్వకారణమని కృష్ణమ్మ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థినులు మరియు స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

## ములుగు జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో అవకతవకలు

**ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు**

**ఆరోపణలపై వివరణ ఇవ్వాలని కోర్టు ఆదేశించింది**

**ములుగు జిల్లా బ్యూరో మార్చి 7 ( పల్లె వెలుగు )**



ములుగు జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు ప్రక్రియలో తీవ్రమైన అవకతవకలు జరిగాయని ఆరోపణలు చేస్తూ వెంకటాపురానికి చెందిన మహిళ తెలంగాణ హైకోర్టుకు పిటిషన్ దాఖలు చేసింది. ఈ ఆరోపణలపై ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు జారీ చేసి, వివరణ సమర్పించాలని ఆదేశించింది.అధికారులు లంచం తీసుకుని ఇళ్లు కేటాయించారుఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు కోసం సంబంధిత అధికారులు లంచం వసూలు చేస్తూ అన్యాయంగా ఇళ్లు కేటాయించారని పిటిషనర్ ఆరోపించింది. ఒక్కో ఇంటికి రూ.50 వేల నుంచి రూ.1 లక్ష వరకు లంచం వసూలు చేశారని, అర్హత కలిగిన పేదలకు ఇళ్లు దక్కకుండా డబ్బు చెల్లించగలవారికి మాత్రమే కేటాయించారని ఆరోపణలు చేశారు.సీబీఐ విచారణ కోరుతూ పిటిషన్ఈ అవకతవకలు, అవినీతి పరిశోధన కోసం సీబీఐ విచారణ జరిపించాలని పిటిషనర్ హైకోర్టును కోరింది. ప్రభుత్వ రీతులు, అధికారుల చర్యలు పేదల హక్కులను భంగపరిచాయని, దీనిపై త్వరిత చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేసింది.ఈ విషయంలో ప్రభుత్వం తమ స్పందనను సమర్పించే వరకు కోర్టు మరిన్ని ఆదేశాలు జారీ చేసే అవకాశం ఉంది. పేదలకు ఇళ్ల కేటాయింపు పథకాల్లో పారదర్శకత, న్యాయం కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.

## మహిళా శక్తికి పట్టాభిషేకం మహిళా దినోత్సవ వేడుకలు









**సర్పంచ్ కాకులమర్రి శ్రీలత లక్ష్మణ్ బాబు ముఖ్య అతిథిగా హాజరు**

**ములుగు జిల్లాబ్యూరో మార్చి 7 ( పల్లె వెలుగు )**

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని, ఏటూరునాగారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థినుల సాదర ఆహ్వానం మేరకు మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ శ్రీమతి కాకులమర్రి శ్రీలత లక్ష్మణ్ బాబు ముఖ్య అతిథిగా హాజరై వేడుకలకు ప్రత్యేక వన్య చేకూర్చారు. సర్పంచ్ మాట్లాడుతూ, మహిళలు సంకల్పిస్తే సాధించలేనిది ఏదీ లేదని చాటిచెప్పారు. "ఆడపిల్లలు ఆత్మవిశ్వాసాన్ని ఆభరణంగా ధరించి, ఉన్నత చదువులతో సమాజంలో తమకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును సాధించుకోవాలి" అని ఆకాంక్షించారు. విద్యార్థినులు స్వయంగా ఆహ్వానించి, ఇంత గౌరవాన్ని అందించడం తనకు ఎంతో సంతోషంగా ఉందని పేర్కొన్నారు. మహిళా దినోత్సవ స్మృతిని శాశ్వతంగా ఉంచడానికి, సర్పంచ్ కళాశాల ప్రధాన ద్వారం ఎదుట మొక్కలు నాటారు. ప్రతి విద్యార్థిని పర్యావరణ పరిరక్షణను ఒక బాధ్యతగా స్వీకరించి, ప్రకృతిని ప్రేమిస్తూ ప్రగతి పథంలో సాగాలని పిలుపునిచ్చారు. కళాశాల ప్రిన్సిపాల్ మరియు అధ్యాపక బృందం సర్పంచ్ని ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది మరియు వందలాది మంది విద్యార్థినులు పాల్గొని అంతర్జాతీయ మహిళా దినోత్సవ శు భాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఎండి ఖాజా పాషా, తాడూరి రఘు, కర్ర రవీందర్, కుమ్మరి చంద్రబాబు, జాడి బోజారావు, కొండాయి చిన్ని, దేపాక శ్రీరాములు, వావిలాల రామ్ నర్సయ్య, కటుకూరి రాఖీ, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం విజయవంతం

**ములుగు జిల్లా బ్యూరో మార్చి 7 ( పల్లె వెలుగు )**





ములుగు జిల్లా నూగూర్ వెంకటాపురం మండల కేంద్రంలో శనివారం చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో రోడ్లు, భవనాల శాఖ అతిథి గృహం ఆవరణలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వెంకటాపురం పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ముత్యం రమేష్ మరియు ఎస్.ఐ కే తిరుపతిరావు లాంఛనం చేసి ప్రారంభించారు. ఈ శిబిరంలో ఏదిర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఆశీష్, చేయూత సేవా సంస్థ ముఖ్య అడ్వైజర్ న్యాయవాది చిడెం రవికుమార్, ఏదిర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆరోగ్య విస్తరణ అధికారి కుప్పిలి కోటిరెడ్డి, పలువురు యువకులు, చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు, మరియు స్థానికులు పాల్గొన్నారు. పలువురు రక్తదాతలు శిబిరంలో భాగంగా రక్తదానం చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమం ద్వారా ప్రాంతీయంగా రక్తదానంపై అవగాహన పెంచడం, సమాజ సేవకు యువతను ప్రోత్సహించడం లక్ష్యంగాచే యూత స్వచ్ఛంద సేవా సంస్థ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No 9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com